అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

గురువారం 23-01-2020

సంపుటి : 6 | సంచిక : 25 | Published from Hyderabad, Rangareddy, Mahaboobnagar, Khammam, Karimnagar, Warangal | www.navatelangana.com | 10 + 16 పేజీలు | వెల : 6.50

గెలుపెవరిది?

ముగిసిన పురపోరు..

అక్కడక్కడ చెదురు ముదురు ఘటనలతో పురపోరు పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం ఐదు గంటలవరకు 71.41 శాతం పోలింగ్ నమోదైంది. అత్యధికంగా పోచంపల్లి మున్సిపాలిటీలో (95.13 శాతం) నమోదు కాగా.. నిజాంపేట కార్పొరేషన్‌లో (39.65 శాతం)అత్యల్పంగా ఓటింగ్ జరిగింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా పుర ఎన్నికల్లో...అయా పార్టీల నేతలు ప్రలోభాలతో ఓటర్లను ప్రభావితం చేశారు. పోలింగ్ కేంద్రాల సమీపంలోనే డబ్బులు,ముక్కుపుడకలు పంపిణీ చేశారు. బలమున్న వార్డుల్లో దొంగఓట్లు వేయించుకోవటానికి అభ్యర్థులు పోటీపడ్డారు. ఉద్రిక్తత నెలకొన్న కేంద్రాల వద్ద పోలీసులు స్వల్పంగా లాఠీచార్జీ చేశారు. బోధన్‌లో అధికారపార్టీ అభ్యర్థిని కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి ముక్కు కొరికాడు. పోలింగ్ సజావుగా జరగటంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. తాము నిద్రాహారాలు మాని ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తరలించామని అభ్యర్థులు అంటున్నారు. మరి ఈ గెలుపుఓటములు తెలియాలంటే 25 వరకు (శనివారం) ఓపిక పట్టాల్సిందే.

71.41 శాతం పోలింగ్..

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్టు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా 71.41 శాతం పోలింగ్ నమోదైనట్టు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారికంగా ప్రకటించింది. 120 పురపాలక సంస్థల్లో 74.73, 9 నగరపాలక సంస్థలలో 58.86 శాతం నమోదైనట్టు ఎన్‌ఈసీ తెలిపింది. మొత్తం 35,50,483 ఓట్లు పోలయ్యాయి. అత్యధికంగా పోచంపల్లి మున్సిపాలిటీలో 95.13 శాతం, అత్యల్పంగా నిజాంపేట కార్పొరేషన్‌లో 39.65 శాతం పోలింగ్ నమోదైంది. 49 మున్సిపాల్టీల్లో 80 శాతం, ఆపైన ...5లో

ఓటర్లను మళ్లిస్తున్నారని పరస్పరం దాడులు

- చెదరగొట్టిన పోలీసులు.. పలుచోట్ల లాఠీచార్జి
- కేంద్రాల వద్ద డబ్బు, ముక్కు పుడకలు పంపిణీ

నవతెలంగాణ-మెఫిసిల్ యంత్రాంగం

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పలుజిల్లాల్లో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఓటర్లను ప్రలోభ పెడుతున్నారనీ, డబ్బు పంపిణీ చేస్తున్నారనీ పలు పార్టీల నాయకులు పరస్పరం దాడులకు దిగారు. పోలీసులు ఎక్కడికక్కడ చెదరగొట్టారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో లాఠీచార్జి చేశారు. బోధన్‌లో టీఆర్ఎస్ అభ్యర్థి ముక్కు, చేతివేళ్లను కాంగ్రెస్ అభ్యర్థి కొరకడంతో తీవ్రంగా గాయమైంది. మిర్యాలగూడలో దొంగ ఓటర్లతో ఓట్లు వేయించేందుకు అధికార పార్టీ నేతలు యత్నించగా సీపీఐ(ఎం), కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారు. ఎస్సై వారిని విచక్షణారహితంగా కొట్టారు. కామారెడ్డిలో ఓ అభ్యర్థి తరపున ముక్కు పుడకలు పంపిణీ చేయగా పోలీసులు పట్టుకున్నారు.

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మున్సిపాలిటీ పలు వార్డుల్లో టీఆర్ఎస్ నాయకులు దొంగ ఓట్లు వేయించేందుకు ప్రయత్నించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పిడుగురాళ్లకు చెందిన 200 మందిని రెండు బస్సుల్లో తీసుకొచ్చినట్టు తెలిసింది. ఇందిరమ్మకాలనీ బూత్‌లోకి రావడాన్ని గ్రహించిన ...5లో

టీఆర్ఎస్ అభ్యర్థి ముక్కు,చేతివేళ్లను కొరికిన కాంగ్రెస్ అభ్యర్థి

కోతలే.. పెంచుడు లేదు

ఆ పద్ధతుల్లోనే ప్రతిపాదనలు పంపండి

- అన్ని శాఖలకు ప్రభుత్వ ఆదేశాలు
- బడ్జెట్‌పై ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శితో సీఎస్ భేటి
- అన్ని డిపార్టుమెంట్లతో వరుసగా సమావేశాలు

(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'ఆర్థిక మాంద్యం నేపథ్యంలో దుబారాను తగ్గించుకోండి.. పొదుపును పాటించండి' అంటూ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ఆదేశించిన నేపథ్యంలో అందుకనుగుణంగానే వివిధ శాఖలు తమబడ్జెట్ ప్రతిపాదనలను రూపొందించుకుంటున్నాయి. గతంలో అతి అంచనాలు వేసుకుని.. వాటిని చేరుకోలేకపోయిన సర్కారు ఈసారి అందుకు భిన్నంగా వాస్తవాల ప్రాతిపదికన పద్దును రూపొందించేందుకు సమాయత్తమవుతున్నది. ఈ క్రమంలో శాఖలకు నిధులు గతంలో కంటే తగ్గుతాయి తప్ప పెరగబోవంటూ ప్రభుత్వం సంకేతాలనిచ్చింది. అందువల్ల ఆయా డిపార్టుమెంట్లు గత బడ్జెట్‌లో కేటాయింపులకంటే తక్కువగానే ప్రతిపాదనలను సమర్పించాలంటూ ఆదేశించింది. ఆ పద్ధతుల్లోనే ప్రభుత్వ శాఖలు తమ అంచనాలను రూపొందిస్తున్నాయి.

మరోవైపు ఫిబ్రవరిలో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెడతారనే వార్తల నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావుతో బుధవారం బీఆర్‌కే భవన్‌లో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. వివిధ శాఖల నుంచి ప్రతిపాదనలను తొందరగా రప్పించాలంటూ ఆదేశించారు. ఇదే సమయంలో గత బడ్జెట్‌లో ఆదాయానికి సంబంధించి వేసుకున్న అంచనాలు, వాస్తవ పరిస్థితుల గురించి రామకృష్ణారావు సీఎస్‌కు వివరించారు. ఇతర ...5లో

ప్రమాదంలో ప్రజాస్వామ్యం

'డెమోక్రసీ ఇండెక్స్'లో భారత్‌కు 51వ స్థానం

- 10 స్థానాలు దిగజారి అప్రజాస్వామిక దేశాల జాబితాలోకి
- పౌర స్వేచ్ఛ దెబ్బతినటం, సీఏఏ, ఎన్నార్సీలు కారణం

న్యూఢిల్లీ : గతంలో లేనంతగా భారత్‌లో ప్రజాస్వామ్య విలువలు పతనమయ్యాయని తాజాగా ఓ నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. క్రితం ఏడాదితో పోల్చితే 2019లో భారత్ ర్యాంక్ పది స్థానాలు దిగజారిందనీ, 'ప్రజాస్వామ్య సూచిక'లో 51వ స్థానంలో నిలబడిందనీ 'డెమోక్రసీ ఇండెక్స్' నివేదిక పేర్కొన్నది. ప్రజాస్వామ్య దేశాల్లో 9.87 మార్కులతో నార్వే తొలి స్థానంలో నిలించింది. 2006 నుంచి 'ఎకనామిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్' వారు ప్రతిఏటా 165 దేశాలకు సంబంధించి ఈనివేదికను విడుదలచేస్తున్నారు. తాజాగా 2019ఏడాదికి సంబంధించి నివేదిక విడుదలైంది. భారత్‌కు 2017లో 42వ ర్యాంకు, 2018లో 41వ ర్యాంకు రాగా, ఈసారి 51వ ర్యాంకుకు పడిపోయింది. 2018లో భారత్ స్కోర్ 7.23కాగా, ఈసారి అది 6.90కి దిగజారింది. 2006తర్వాత భారత్ ర్యాంకు ఈస్థాయిలో పడిపోవటం ఇంతకుముందు ఎన్నడూ జరగలేదు. ఈనివేదికలోని మరికొన్ని విషయాలు ఇలా ఉన్నాయి.. దేశవ్యాప్తంగా పౌరహక్కులకు భంగం కలగటం, దాంతో ...5లో

క్యాపిటలిజంతోనే ప్రజలకు కష్టాలు

మేలు కంటే ఎక్కువగా కీడు

- ధనికులు మరింత సంపన్నులవుతున్నారు..
- కార్పొరేట్ల ప్రయోజనాలకే పాలకుల పాట్లు
- పేదల బతుకులు మాత్రం మారడం లేదు

వివరాలు 6లో..

నేటి నుంచి సీపీఐ(ఎం) అఖిల భారత మహాసభలు

ఆతిథ్యానికి ముస్తాబైన చెన్నై నగరం

వివరాలు 2లో..

ఆ 3 నెలల్లోనే అధికం

లోక్‌సభ ఎన్నికలప్పుడే 65 శాతం ఎలక్టోరల్ బాండ్ల అమ్మకం : ఏడీఆర్

న్యూఢిల్లీ : ఎలక్టోరల్ బాండ్ల పారదర్శకతపై దేశవ్యాప్తంగా ఓవైపు చర్చ జరుగుతుండగా.. మరోవైపు గతేడాది ముగిసిన లోక్‌సభ ఎన్నికల కాలంలోనే ఇవి ఎక్కువగా అమ్ముడుపోయాయని ఓ నివేదికలో తేలింది. ఈ పథకాన్ని ప్రవేశపెట్టినప్పటి నుంచి గతేడాది అక్టోబర్ వరకు రూ.6వేల కోట్లకు పైగా విలువ చేసే బాండ్లు అమ్ముడు పోగా.. 2019 మార్చి, ఏప్రిల్, మేలోనే సుమారు రూ. 4,400 కోట్లు అమ్ముడయ్యాయి. భారత ఎన్నికల వ్యవస్థ తీరుతెన్నులపై విస్తృతస్థాయిలో విశ్లేషణ చేసే అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్ (ఏడీఆర్) ఈ నివేదికను విడుదల చేసింది. ఇందులో పేర్కొన్న అంశాల ప్రకారం.. ఈ పథకం ప్రవేశపెట్టినప్పటి నుంచి గతేడాది అక్టోబర్ వరకు రూ. 6,128.72 కోట్ల విలువ చేసే 12,313 బాండ్లు ...5లో

సెలెక్ట్ కమిటీకి ఏపీ వికేంద్రీకరణ బిల్లు

ఇక మూడు నెలల పాటు పెండింగ్‌లోనే..!

- టీడీపీ హర్షం.. వైసీపీ నిరసన

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పరిపాలన వికేంద్రీకరణ, సీఆర్‌డీఏ ఉపసంహరణ బిల్లులను సెలెక్ట్ కమిటీకి పంపారు. ఈ మేరకు శాసనమండలి చైర్మెన్ షరీఫ్ సభలో ప్రకటన చేశారు. ఈ బిల్లుపై రూల్ 71 ప్రకారం చర్చకు అనుమతించాల్సిందేనని మంగళవారం తన పంతం నెగ్గించుకున్న టీడీపీ.. దీనిని మరింత లోతుగా చర్చించేందుకు సెలెక్ట్ కమిటీకి పంపాలని పట్టుబట్టింది. దీనిపై ఓటింగ్ జరపాలని టీడీపీ సభ్యుడు యనమల రామకృష్ణుడు డిమాండ్ చేశారు. అయితే దీనిని సెలెక్ట్ కమిటీకి పంపే అవసరం లేదని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు. ఈ సమయంలోనే ఓటింగ్‌పై టీడీపీ పట్టుబట్టడంతో పలువురు మంత్రులు, టీడీపీ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు. దీంతో సభలో ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో స్పీకర్ సభను 15 నిమిషాల పాటు వాయిదా వేశారు. వాయిదా తర్వాత సభ తిరిగి ప్రారంభమైంది. సభలో మెజారిటీ దృష్ట్యా ఈ బిల్లును ...5లో

కేంద్రానికి 4 వారాల గడువు

సీఏఏపై స్టేకు 'సుప్రీం' నిరాకరణ

- పిటిషన్లపై విచారణకు రాజ్యాంగ ధర్మాసనం

వివరాలు 2లో..

పోస్టులు 8వేలు.. అభ్యర్థులు 12లక్షలు

మహారాష్ట్ర కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్‌లో..

ముంబయి: దేశంలో తీవ్రమైన నిరుద్యోగ సమస్య ఉన్నదనీ, ఇప్పటికే అనేక నివేదికలు వెల్లడించగా, అది ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకునేందుకు మహారాష్ట్ర చిన్నపాటి నిదర్శనంగా నిలిచింది. వివరాల్లోకెళ్తే.. రాష్ట్రంలో ఎనిమిది వేల కానిస్టేబుల్ పోస్టులకు ఏకంగా 12లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అయితే, దరఖాస్తులు భారీ స్థాయిలో రావడంతో ఇంతమందికీ ఒకేసారి పరీక్ష ఎలా నిర్వహించాలో తెలియక అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఈ పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించాల్సి ఉండగా, అందుకు ...5లో

పౌర మంత్రి ఇలాకాలోనే పైసలందలె..

20వేల మంది రైతుల ఖాతాల్లో జమకాని ధాన్యం డబ్బులు

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రూ.280కోట్లు పెండింగ్

- పంట కొనుగోలు కేంద్రాలన్నీ దాదాపు పూర్తి
- యాసంగి పెట్టుబడికి అన్నదాతలకు తీవ్ర ఇబ్బందులు

నవతెలంగాణ-కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఖరీఫ్‌లో అమ్మిన ధాన్యం డబ్బుల కోసం ఎదురుచూస్తున్న రైతులు దాదాపు 20వేల మంది ఉన్నారు. వారందరికీ ప్రభుత్వం ఏకంగా రూ.280 కోట్లు ధాన్యం డబ్బులు చెల్లించాల్సి ఉంది. అసలే అరకొరగా వచ్చిన ధాన్యం అమ్మితే, ఆ డబ్బులు చేతికిరాక యాసంగి ...5లో

'వడ్లు అమ్మి నెల అయితాంది. రెండురోజుల్ల పైసలు బ్యాంకుల ఏస్తన్నరు. నెల అయితాన్నా పత్తా లేవు. ఎనిమిదెకరాల్లో వరి ఏస్తే 175 బస్తాల వడ్లే పండినయ్. గద్దపాక సహకార సంఘంల అమ్మిన. కాంటకేసిన వడ్లు మిల్లుకు కూడా పోయినయ్. కానీ ఒక్కపైసా ఇవ్వలే. యాసంగి పంటకు చేతుల పైసల్లేకపాయె' ఇదీ కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన పిన్‌రెడ్డి సావిత్రమ్మ ఆవేదన.

సంక్షోభం సుడిలో!

ప్రయివేటును నమ్ముకుంటే.. మూడినట్టే : విశ్లేషకులు

- ప్రజాధనానికి తూట్లు
- ప్రభుత్వరంగ సంస్థల పునరుద్ధరణతో ప్రయోజనం

వివరాలు 5లో

epaper.navatelangana.com

నేటి నుంచి సీఐటీయూ అఖిల భారత మహాసభలు

- ఆతిథ్యానికి ముస్తాబైన చెన్నై నగరం

చెన్నై : సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) అఖిల భారత 16వ మహాసభలకు ఆతిథ్యం ఇచ్చేందుకు చెన్నై నగరం ముస్తాబయ్యింది. ఈ మహాసభలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈనెల 27 వరకూ జరుగనున్నాయి. సీఐటీయూ అఖిల భారత మహాసభలకు చెన్నై నగరం ఆతిథ్యం ఇవ్వటం ఇది మూడోసారి. సీఐటీయూ అఖిల భారత నాలుగో మహాసభలు 1979 ఏప్రిల్‌లో మద్రాస్ నగరంలో జరిగాయి. ఇప్పుడు 16వ అఖిల భారత మహాసభలకు ఆతిథ్యం ఇచ్చే అవకాశాన్ని సీఐటీయూ తమిళనాడు రాష్ట్రం మరోసారి దక్కించుకుంది. ఈ ఏడాది సీఐటీయూ స్వర్ణోత్సవ సంవత్సరంతో పాటు, తొలి కేంద్ర కార్మిక సంఘం ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏర్పడిన శత వార్షికోత్సవ సంవత్సరం కూడా కావటంతో ఈ 16వ మహాసభలు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంటున్నాయి. దాదాపు అన్నిరంగాలూ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతున్న ప్రస్తుత సమయంలో పాలక వర్గాలు చేస్తున్న దాడులను సమర్థవంతంగా ఎదుర్కొంటూ ప్రజా పోరాటాలతో దేశనలుమూలలా విస్తరించింది సీఐటీయూ. గత ఏడాది జులై 4న ఆహ్వాన సంఘం ఏర్పాటుతో ఈ మహాసభల సన్నాహాలు ప్రారంభమయ్యాయి. దాదాపు వెయ్యి మంది సభ్యులతో విస్తృత స్థాయిలో ఈ కమిటీ ఏర్పడింది. పార్లమెంట్ సభ్యులు టికె రంగరాజన్, ఎ సౌందరరాజన్, జి సుకుమారన్, మాలతి చిట్టిబాబులు ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులుగా, అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా, కోశాధికారిగా ఎన్నికయ్యారు. మహాసభల సన్నాహక చర్యల నిమిత్తం సీఐటీయూ, ఇతర అనుబంధ సంఘాలకు చెందిన సీనియర్ నేతలతో 18 ఉపసంఘాలు ఏర్పడ్డాయి. మహాసభల కోసం నిధుల సమీకరణ జరిగింది. ఈ మహోద్యమంలో సీఐటీయూ సభ్యులతోపాటు వివిధ రంగాలకు చెందిన ఉద్యోగులు, అనుబంధ సంఘాల సభ్యులు క్రియాశీలకంగా పాల్గొన్నారు. చెన్నై నగరం నడిబొడ్డున వున్న వైఎంసీఏ గ్రౌండ్స్‌లో ప్రతినిధుల సమావేశం జరుగనున్నది. సీఐటీయూ ఈ భూమిని లీజుకు తీసుకుని సమావేశాల కోసం తాత్కాలిక వేదికలను నిర్మించింది. సీఐటీయూ జెండాను అఖిల భారత అధ్యక్షురాలు కె హేమలత ఆవిష్కరిస్తారు. ప్రారంభసభకు కేంద్ర కార్మికసంఘాల నేతలు, వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, ఐఎల్‌వో నుంచి ప్రతినిధులు పాల్గొని సోహార సందేశం ఇస్తారు. ప్రజాసంఘాల అఖిలభారత నాయకులు పాల్గొంటారు. ఈ వేదికలకు సీనియర్ కార్మిక నేతల పేర్లతో 'సుకోమల్ సేన్ ప్రాంగణం, మహ్మద్ అమీన్ నగర్' అన్న పేర్లు పెట్టారు. ఈనెల 27వ తేదీ చెన్నై నగరం దక్షిణ ప్రాంతంలోవున్న నందనంలోని మైదానంలో భారీ బహిరంగ సభ, కార్మికుల ప్రదర్శన జరుగుతుంది. బహిరంగ సభా వేదికకు దేశ తొలి కార్మిక సంఘం మద్రాస్ లేబర్ యూనియన్ స్థాపనలో కీలకపాత్ర పోషించిన కార్మిక నేత ఎం సింగారవేలర్ పేరు పెట్టారు.

విశాల కార్మికోద్యమం నిర్మించడమే లక్ష్యం : సాయిబాబు

విశాల ప్రాతిపదికన దేశంలో కార్మికోద్యమాన్ని నిర్మించడమే ఈ మహాసభల లక్ష్యమని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం సాయిబాబు నవతెలంగాణతో చెప్పారు. కార్మికుల సమస్యలే కాకుండా దేశ ప్రజల ఐక్యత, రాజ్యాంగానికి వచ్చిన సవాళ్లను చర్చించి తగిన నిర్ణయాలు తీసుకుంటామని అన్నారు. ఈ మహాసభల్లో నాలుగు కమిషన్ పత్రాలపై ప్రత్యేకంగా చర్చిస్తామన్నారు. దేశంలో కార్మిక చట్టాల చారిత్రక పరిణామం, ఎన్డీయే ప్రభుత్వంలో చట్టాల్లో మార్పులు, నిరుద్యోగం తీవ్రత, కార్మిక శక్తి దిగజారడం, సామాజిక పీడన, అణచివేత, కార్మికుల పాత్ర, కార్మికవర్గం ముందున్న ప్రత్యామ్నాయం, సవాళ్లను అధిగమించడంపై చర్చిస్తామని వివరించారు. కార్మికవర్గం లోకి తీసుకెళ్లి బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మిస్తామని చెప్పారు.

కేంద్రానికి నాలుగు వారాల గడువు

సీఏఏపై స్టేకు 'సుప్రీం' నిరాకరణ

- పిటిషన్లపై విచారణకు రాజ్యాంగ ధర్మాసనం

న్యూఢిల్లీ : వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)పై తమ స్పందనను నాలుగు వారాల్లో తెలియజేయాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే ఈ చట్టంపై స్టే ఇవ్వబోమని తెలిపింది. సీఏఏను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై బుధవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎస్.ఎ.బోబ్డే నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ చట్టం రాజ్యాంగ చెల్లుబాటును సవాల్ చేస్తూ సర్వోన్నత న్యాయస్థానంలో 143 పిటిషన్లు దాఖలవగా, దీని అమలును నిలిపివేయాలని కోరుతూ పలువురు కోర్టును ఆశ్రయించారు. అలాగే ఈ చట్టానికి మద్దతుగా కొన్ని పిటిషన్లు దాఖలయ్యాయి. అన్నింటిపై కోర్టు బుధవారం విచారణ చేపట్టింది. అయితే విచారణలో సందర్భంగా ధర్మాసనం స్పందిస్తూ.. కేంద్రం తీసుకొచ్చిన చట్టంపై స్టే ఇవ్వబోమని ే సీఏఏపై ఇప్పటివరకూ దాఖలైన పిటిషన్లపై కేంద్రం స్పందన తెలియజేసేదాకా రాష్ట్రాల హైకోర్టులు, మధ్యంతర కోర్టులు ఎలాంటి విచారణనూ చేపట్టరాదని ఆదేశించింది. సీఏఏపై కొత్తగా దాఖలైన పిటిషన్లపై విచారించేందుకు రాజ్యాంగ ధర్మాసనాన్ని ఏర్పాటు చేస్తామని కోర్టు తెలిపింది. కాగా ఈ చట్టంపై అసోం, త్రిపురలు వేసిన పిటిషన్లను వేరుగా విచారిస్తామని వెల్లడించింది. ప్రభుత్వం తరపున వాదనలు వినిపించిన అటార్నీ జనరల్ కె.కె.వేణుగోపాల్.. సీఏఏపై దాఖలైన మొత్తం పిటిషన్లలో 60 మాత్రమే కేంద్రానికి అందాయనీ, మిగతావాటిపై స్పందన తెలియజేసేందుకు తమకు మరింత సమయం కావాలని కోరడంతో కోర్టు అంగీకరించింది. కాగా, ఇదే విషయమై అత్యున్నత న్యాయస్థానం ఇప్పటికే గతేడాది డిసెంబర్ 18న కేంద్రానికి ఒకసారి నోటీసులు జారీ చేసిన విషయం విదితమే.

సీఏఏపై పిటిషన్ దాఖలు చేసిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జైరాం రమేశ్, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్, టీఎంసీ ఎంపీ మహువా మొయిత్ర, హైదరాబాద్ ఎంపీ అసదుద్దిన్ ఓవైసి, ఆల్ అస్సాం స్టూడెంట్స్ యూనియన్‌తో పాటు పలు ఎన్జీవోలూ ఉన్నాయి. ఇదిలాఉండగా.. సీఏఏపై సుప్రీం విచారణ నేపథ్యంలో ఈశాన్య రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాలు, కాలేజీలు, పాఠశాలల బంద్‌కు ఆసూ పిలుపునిచ్చింది.

పౌర చట్టానికి వ్యతిరేకంగా ఏఎంయూ విద్యార్థుల ర్యాలీ

పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)కు వ్యతిరేకంగా అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ(ఏఎంయూ) నిరసనలతో హోరెత్తిపోయింది. సీఏఏ, ఎన్నార్సీ, ఎన్పీఆర్‌లకు వ్యతిరేకంగా వందలాది మంది విద్యార్థులు ఈ నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. "సీఏఏ సే ఆజాదీ" అంటూ నినాదాలతో హోరెత్తించారు. వివాదాస్పద చట్టాన్ని వెనక్కి తీసుకునేవరకూ తమ పోరాటాన్ని ఆపబోమని, తరగతులను బాయ్‌కాట్ చేస్తామని విద్యార్థులు చెప్పారు. పురానీ చుంగీ నుంచి ర్యాలీని విద్యార్థులు ప్రారంభించారు. 'నో సీఏఏ.. ఎన్నార్సీ.. ఎన్పీఆర్', 'పీసీ, క్రమంలో ఆయన అరెస్టు కాగా, బుధవారం జైలు నుంచి విడుదలయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ఉత్తరప్రదేశ్‌లో ప్రస్తుత పరిస్థితి ఎమర్జెన్సీ సమయంలో కంటే ఘోరంగా ఉన్నదని అన్నారు. తనకు గుండె సంబంధిత వ్యాధులు ఉన్నాయనీ, జైల్లో తనకు సరైన చికిత్స అందించలేదనీ, ఇతర నిరసనకారులతోనూ అధికారులు దురుసుగా ప్రవర్తించారని అన్నారు. పోలీసులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ.. తనను, తన కుటుంబాన్ని బెదిరింపులకు గురిచేస్తూ, అక్రమంగా కేసులు బనాయించారని ఆరోపించారు.

కోల్‌కతాలో విద్యార్థుల ర్యాలీ

రిజిస్ట్రార్, ప్రొక్టార్‌లు రాజీనామా చేయాలి' అంటూ బ్యానర్‌ను ప్రదర్శించారు. అనంతరం యూనివర్సిటీ బాబే సర్ సయీద్ గేట్ వద్ద విద్యార్థులు గుమిగూడారు. క్యాంపస్ పరిధిలోని స్కూల్ విద్యార్థులు కూడా ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఢిల్లీలోని షాహీన్‌బాగ్ నిరసనకారులకు, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ(జేఎన్‌యూ) విద్యార్థులకు మద్దతు పలుకుతూ వారు నినాదాలు చేశారు. క్యాంపస్‌లో సీఏఏ వ్యతిరేక ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై పోలీసులు హింసాత్మక చర్యలకు పూనుకోవడంతో గతనెల 16 నుంచి వర్సిటీ మూతపడిన విషయం తెలిసిందే. అయితే ఈనెల 13 వర్సిటీ తిరిగి తెరుచుకున్నప్పటి నుంచి కూడా సీఏఏకు వ్యతిరేకంగా విద్యార్థులు మళ్లీ పోరాటాలు, ఆందోళనలను కొనసాగించారు.

అనుపమ్ ఖేర్ ఒక జోకర్ : ప్రముఖ నటుడు నసీరుద్దీన్ షా

బీజేపీ మద్దతుదారుడు, బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్‌పై ప్రముఖ నటుడు నసీరుద్దీన్ షా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అనుపమ్‌ఖేర్ ఒక జోకర్ అనీ, ఆయనను సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదని తాను అనుకుంటున్నట్టు షా చెప్పారు. సీఏఏతో పాటు పలు అంశాల్లో బీజేపీకి అనుపమ్ ఖేర్ మద్దతుగా నిలుస్తున్న విషయం తెలిసిందే. దేశంలో ఇంత పెద్ద అంశం విస్తృతంగా చర్చ జరుగుతున్నప్పటికీ బాలీవుడ్ పెద్దలు వారి అభిప్రాయాలను వెల్లడించకుండా సైలెంట్‌గా ఉండటాన్ని ఆయన ప్రశ్నించారు. షాహీన్‌బాగ్ నిరసనకారులకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తున్నవారిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

అసోంలో విద్యాసంస్థలు బంద్

సీఏఏపై దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు విచారిస్తున్న తరుణంలో ఈశాన్య రాష్ట్రాల విద్యార్థి సంఘాల బంద్ పిలుపు మేరకు అసోంలో వర్సిటీలు, ఇతర విద్యాసంస్థలు తెరుచుకోలేదు. ఇతర ఈశాన్య రాష్ట్రాల్లోనూ విద్యాసంస్థలు మూతపడ్డాయి. అసోంలోని ఆయా వర్సిటీలు, కాలేజీల విద్యార్థులు తరగతులను బహిష్కరించారు. నిరసన ప్రదర్శనలు, ర్యాలీలు, దీక్షలు చేపట్టారు. బంద్ నుంచి పరీక్షలను మినహాయించడంతో పలు వర్సిటీలు, దాని పరిధుల్లోని విద్యాసంస్థల్లో ఎగ్జామ్స్ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగాయి. " మేము సీఏఏను ఆమోదించబోము. ఈ చట్టాన్ని కేంద్రం రద్దు చేసేదాకా మా పోరాటాన్ని కొనసాగిస్తాం" అని దిబ్రూగఢ్ యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ రాహుల్ ఛెత్రి తెలిపారు. సీఏఏ ప్రతులను తగలబెట్టారు. కాగా, ఈనెల 26న ఈశాన్య రాష్ట్రాలకు చెందిన 21 యూనివర్సిటీలు పౌరసత్వ చట్టానికి వ్యతిరేకంగా 'తిరంగా యాత్ర'ను చేపట్టనున్నట్టు ఛెత్రి తెలిపారు. గువహతిలోని కాటన్ యూనివర్సిటీలో విద్యార్థులు నిరసన ప్రదర్శనలు చేశారు. దిగ్బోయ్ ఉమెన్స్ కాలేజీ విద్యార్థులు ఎన్‌హెచ్-37ను దిగ్బంధించారు.

సీజేఐకి అసోం ప్రముఖుల లేఖ

సీఏఏను ఆమోదించినప్పటి నుంచి అసోం భగ్గుమంటున్న నేపథ్యంలో దీనిపై ఓసారి ఆలోచించాలని అసోంలోని పలువురు ప్రముఖులు సుప్రీంకోర్టు సీజేఐ ఎస్.ఎ.బోబ్డేను కోరారు. ఈ మేరకు అసోం ప్రజల ఆందోళనలను, దేశ వ్యాప్తంగా జరుగుతున్న నిరసనలను పరిగణనలోకి తీసుకోవాలని ఆయనకు లేఖ రాశారు. 'పత్రికలలో వచ్చినట్టు కొన్ని మితిమీరిన ఘటనలు జరిగి ఉండొచ్చు. అవి ప్రజల ఆందోళనలను, అశాంతిని ప్రతిబింబించేవే తప్ప ప్రభుత్వం చెబుతున్నట్టు ఉద్దేశపూర్వక హింస కాదు. ఇప్పటికే అసోం వలసవాదులకు అడ్డాగా మారింది. ఈ పరిస్థితుల్లో కొత్తవారికి పౌరసత్వం ఇస్తే అది రాష్ట్ర ప్రజలు, వనరులపై తీవ్ర ఒత్తిడిని పెంచుతుంది. ఇప డున్నవారితో పాటు రాబోయే తరాలు సైతం దీనిపై ఆందోళన చెందుతున్నాయి. ఈ సమయంలో ప్రజలు సుప్రీంకోర్టు వైపునకు చూస్తున్నారు' అని లేఖలో పేర్కొన్నారు. లేఖ రాసినవారిలో సాహిత్య అకాడమీ అవార్డు విజేతలు హిరెన్ గొహెన్, హెమెన్ బొర్గొహెన్, నగెన్ సైకియ, శాస్త్రవేత్త దినేశ్ చంద్ర గోస్వామి, దర్శకుడు బి.జాహ్ను, గువహతి యూనివర్సిటీ మాజీ వీసీ గజేంద్రనాథ్‌లు ఉన్నారు.

ఎన్నార్సీ కోసం వచ్చారా? వెళ్లిపోండి..

బెంగుళూరు : సీఏఏ, ఎన్నార్సీలపై ప్రజల్లో వ్యతిరేకత ఏస్థాయిలో ఉందో తెలియజేస్తున్న ఉదంతమిది. కర్నాటకలో రెవెన్యూశాఖ అధికారులు వివిధ సంక్షేమ పథకాల పనితీరును తెలుసుకునేందుకు సర్వే చేయగా, వచ్చినవారు ఎన్నార్సీ, సీఏఏ కోసమే వివరాలు సేకరిస్తున్నారని ప్రజలు ఆందోళనచెందారు. సర్వేలో అడిగిన వివరాలు ఇవ్వడానికి నిరాకరించారు. ఇలాంటి పరిస్థితుల్లో సర్వేలు జరపలేమని రెవెన్యూ ఉద్యోగులు చేతులెత్తేశారని తాజాగా ఆంగ్ల దినపత్రిక వార్తా కథనం పేర్కొన్నది. దీనికి సంబంధించి మరికొన్ని వివరాలు ఇలా ఉన్నాయి..రెండు రోజుల క్రితం కర్నాటకలో రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు జిల్లాల వారీగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సంక్షేమ కార్యక్రమాల అమలుతీరుపై చర్చించారు. ఇంటింటికీ తిరిగి జరపాల్సిన సర్వే గురించి ప్రధానంగా చర్చించగా, రెవెన్యూ ఉద్యోగులు అడిగిన వివరాలు ప్రజలు ఇవ్వటం లేదన్న సంగతి వారి దృష్టికి వచ్చింది. పల్స్ పోలియోకు సంబంధించి ఆశా వర్కర్లు ఉత్తర కర్నాటకలో ఇంటింటి సర్వే జరపగా, స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఇది కేవలం ప్రజారోగ్యానికి సంబంధించిన సర్వే అని స్థానిక వైద్య అధికారులు మీడియా ప్రకటనలు చేయాల్సి వచ్చింది. సర్వేకు ప్రజలు సహకరించాలనీ, వారిచ్చే సమాచారంతో ఎలాంటి హానీ ఉండదని హామీ ఇవ్వాల్సి వచ్చింది.

PUBLIC NOTICE

This is to you inform to the public our sundry creditors/banks) are closing our partnership firm (Charan Web Technologies). Any claims in this regards kindly contact to the following number 9985199522 with in 30 working days this is for your information.

PARTNERS

1. Ambati Sai Charan Reddy
2. Nallamilli Sesha Bhuvana

యూపీ పోలీసులే 'అతిపెద్ద మతతత్వ ముఠా' : ప్రశాంత్ భూషణ్

యూపీ పోలీసులు కేవలం 'అతిపెద్ద వ్యవస్థీకృత నేరస్థుల ముఠా' మాత్రమే కాదని, 'అతిపెద్ద వ్యవస్థీకృత మతతత్వ నేరస్థులు' కూడా అని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్‌లో న్యాయమూర్తి ఎఎన్ ముల్లా వ్యాఖ్యలను ఉటంకిస్తూ సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ఆరోపించారు. యూపీ సీఎం ప్రతీకారపూరితంగా వ్యవహరిస్తున్నారనీ, ఆయనపై పలు కేసులున్నా యనీ, అయితే బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఆయనపై కేసులు తొలగిపోయాయని అన్నారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందడంతోనే యూపీలో నిరసన కారులపై పోలీసులు కాల్పులు జరిపారనీ, ఫలితం గా 23 మంది మరణించారని ఆరో పించారు. యూపీ పోలీసులు పోలీస్ మాండెట్‌ను పాటించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

SURANA SOLAR LIMITED
(FORMERLY KNOW AS SURANA VENTURES LIMITED)
(CIN: L45200TG2006PLC051566)
Regd Office: 5th Floor, Surya Towers, S.P Road, Secunderabad-03

ప్రకటన

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47తో చదవగల రెగ్యులేషన్ 29ను అనుసరించి ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, 31 డిసెంబర్, 2019తో ముగిసిన మూడవ త్రైమాసికం కొరకు కంపెనీ యొక్క ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలను పరిగణించుటకుగాను సంబంధించి రిజిస్టర్డు ఆఫీస్: 5వ అంతస్తు, సూర్య టవర్స్, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్-500 003 వద్ద 8 ఫిబ్రవరి, 2020 శనివారం రోజున కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును.

బోర్డు ఉత్తర్వు మేరకు
For SURANA SOLAR LIMITED
సం/-
సుష్మ గాదే
కంపెనీ సెక్రటరీ

తేది: 22-01-2020
ప్రదేశం: సికింద్రాబాద్

BHAGYANAGAR INDIA LIMITED
(CIN: L27201TG1985PLC012449)
Regd Office: 5th Floor, Surya Towers, S.P Road, Secunderabad - 500 003

ప్రకటన

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47తో చదవగల రెగ్యులేషన్ 29ను అనుసరించి ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, 31 డిసెంబర్, 2019తో ముగిసిన మూడవ త్రైమాసికం కొరకు కంపెనీ యొక్క ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలను పరిగణించుటకుగాను సంబంధించి రిజిస్టర్డు ఆఫీస్: 5వ అంతస్తు, సూర్య టవర్స్, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్-500 003 వద్ద 8 ఫిబ్రవరి, 2020 శనివారం రోజున కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును.

బోర్డు ఉత్తర్వు మేరకు
For BHAGYANAGAR INDIA LIMITED
సం/-
దేవేంద్ర సురానా
మేనేజింగ్ డైరెక్టర్

తేది: 22-01-2020
ప్రదేశం: సికింద్రాబాద్

SyndicateBank
జూబ్లిహిల్స్ బ్రాంచ్, హైదరాబాద్
ఫోన్: 040-23541624 / 23551009

వాహన వేలం ప్రకటన

క్ర.సం.1: రుణగ్రహీత పేరు : అవినాష్ బొమ్మ, నివాసము ఇ.నెం. 8-6-20, పద్మశాలిపురం, మైలారిదేవుపల్లి, రాజేంద్రనగర్ - 500077. ఖాతా నెం. 30567910000344, వాహన నెం. TS07UA5108 వాహన తయారీ క్లాస్ మరియు మోడల్: Maruti Swift Dzire 2015, మంజూరు చేసిన రుణము (రూ): 6,00,000/- ప్రస్తుత బ్యాలెన్స్ (రూ): 5,65,631/- రిజర్వ్ ధర : రూ. 2,00,000/-

క్ర.సం.2: రుణగ్రహీత పేరు : మల్లికార్జున్ దుడి, నివాసము 8-6-90, పద్మశాలిపురం, రాజేంద్రనగర్ - 500077. ఖాతా నెం. 30567910000355, వాహన నెం. TS07UA5119 వాహన తయారీ క్లాస్ మరియు మోడల్: Maruti Swift Dzire 2015, మంజూరు చేసిన రుణము (రూ): 6,00,000/- ప్రస్తుత బ్యాలెన్స్ (రూ): 5,73,139/- రిజర్వ్ ధర : రూ. 2,00,000/-

క్ర.సం.3: రుణగ్రహీత పేరు : అల్వాల్ రెడ్డి బామ్‌రెడ్డి, నివాసము: 8-6-73, మధుబన్ కాలనీ, పద్మశాలిపురం, రాజేంద్రనగర్ - 500054. ఖాతా నెం. 30567910000363, వాహన నెం. TS07UA5398 వాహన తయారీ క్లాస్ మరియు మోడల్: Maruti Swift Dzire 2015, మంజూరు చేసిన రుణము (రూ): 5,70,000/- ప్రస్తుత బ్యాలెన్స్ (రూ): 5,40,981/- రిజర్వ్ ధర : రూ. 2,00,000/-

తదుపరుగుణంగా మీరు కొనుగోలు చేసిన వాహనాల వివరాలు పై చెక్కాలులో తెలుపబడినవి మరియు పై సదరు క్రెడిట్ సదుపాయం యొక్క తిరిగి చెల్లింపు కొరకు సెక్యూరిటీగా బ్యాంకు చేసిన వాటిని తాకట్టుపెట్టినారు. కాని మీరు మంజూరు అంగీకార నిబంధనల ప్రకారం క్రెడిట్ సదుపాయాన్ని తిరిగి చెల్లింపులలో విఫలమయ్యారు. అందువలన సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 7 రోజులలోగా వ్యయాలు మరియు ఖర్చులు, వడ్డీతో పాటు తిరిగి చెల్లించవలసిందిగా నోటీసు జారీచేయడమైనది. సదరు నోటీసులో తెలియజేయునది ఏమనగా పై తెలిపిన విధంగా మొత్తాన్ని చెల్లించులలో విఫలమైనట్లయితే రుణ బకాయి రాబట్టుకొనుటకు వాహనాన్ని జప్తుచేసుకొని, విక్రయించెదరు. సదరు రోజుల గడువు దాటిన తరువాత కూడా బకాయి మొత్తాన్ని చెల్లించులలో విఫలమైనట్లయితే మీచే అమలుచేయబడిన లోన్/ సెక్యూరిటీ డాక్యుమెంట్లు మరియు తాకట్టు ఒప్పందములోని క్లాజులను వినియోగించడం ద్వారా పైన తెలిపిన షెడ్యూలులో తెలిపిన వాహనాలను మీకు నోటీసు ఇచ్చిన తరువాత స్వాధీనం చేసుకొనెదరు. అమ్మకం కొరకు నిర్ణయించిన తేదీలోగా పైన తెలిపిన మొత్తాన్ని మీరు చెల్లించవలసిందిగా తెలియజేయడమైనది. విఫలమైనచో పై షెడ్యూలులో మరింత స్పష్టంగా తెలిపిన వాహనాలను నిర్దేశించిన విధముగా నియమ నిబంధనలపై అమ్మకంచెయ్యెదరు.

అమ్మకం యొక్క ప్రదేశము : జూబ్లిహిల్స్ ఆవరణము
అమ్మకం తేదీ సమయం : 31-01-2020 ఉ॥ 11.30 గంటల నుండి మ॥ 3.00 గంటల వరకు.
రుణ / వాహనానికి సంబంధించి బ్యాంకుకు అయిన / చెల్లించిన అన్ని ఖర్చులు మరియు చట్టబద్ధ / పన్ను బకాయిలు అమ్మకంరాబడుల నుండి ప్రథమంగా చెల్లించబడతాయి మరియు మిగిలిన అమ్మకం రాబడులు పైన తెలిపిన విధంగా మీ బాధ్యత నిమిత్తం కేటాయించబడును.

ప్రదేశము : హైదరాబాద్
తేది : 23-01-2019
సం/- అధీకృత అధికారి
సిండికేట్ బ్యాంక్

వి ఎన్ టి ఇండస్ట్రీస్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: ఆజామాబాద్, హైదరాబాద్ - 500 020.
Phone: 91-40-27688000; Fax:91-40-27615336;
CIN: L29150TG1930PLC000576, Email:investors@vstind.com, website: www.vsthyd.com

31 డిసెంబర్ 2019 తో ముగిసిన మూడు నెలలు మరియు తొమ్మిది నెలల కాలానికి ఆడిట్ కాని ఆర్థిక ఫలితాలు యొక్క సారాంశము

(₹ లక్షలలో)

క్ర. సం.	వివరములు	ముగిసిన ప్రస్తుత 3 నెలలు 31-12-2019 (ఆడిట్ చేయబడి)	ముగిసిన ప్రస్తుత కాలం కొరకు పరిశీలన సంఖ్యలు 31-12-2019 (ఆడిట్ చేయబడి)	ముగిసిన ఈ కాలపు 3 నెలలు 31-12-2018 (ఆడిట్ చేయబడి)
1ఎ	కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం	36846	102073	31572
1బి	ఇతర ఆదాయం	1106	3508	928
	మొత్తం ఆదాయం	37952	105581	32500
2	కాలానికి నికర లాభం (పన్ను, మినహాయింపదగిన మరియు అసాధారణ వాటంలకు ముందు)	10916	32612	8629
3	కాలానికి నికర లాభం పన్నుకు ముందు (మినహాయింపదగిన మరియు అసాధారణ వాటంలకు తరువాత)	10916	32612	8629
4	కాలానికి నికర లాభం పన్నుకు తరువాత (మినహాయింపదగిన మరియు అసాధారణ వాటంలకు తరువాత)	8148	23348	5544
5	కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (కాలానికి లాభం (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిగి ఉంది)	8180	23301	5730
6	ఈక్విటీ వాటా మూలధనం	1544	1544	1544
7	రిజర్వులు (రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా)			
8	ప్రతి వాటా ఆర్జనలు (ఇపిఎస్) (ఒక్కొక్కటీ ₹ 10/-) (వార్షికం కానిది) ఎ) బేసిక్ మరియు డైల్యూటెడ్ ఇపిఎస్ అసాధారణ వాటంలకు ముందు బి) బేసిక్ మరియు డైల్యూటెడ్ ఇపిఎస్ అసాధారణ వాటంల తరువాత	52.77 52.77	151.20 151.20	35.90 35.90

సూచన :

1. పైన తెలిపిన ఫలితాలు సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్‌ఎక్స్‌ఛేంజ్‌లతో సమర్పించిన 31 డిసెంబర్, 2019తో ముగిసిన త్రైమాసిక మరియు తొమ్మిది నెలల కాలం కొరకు ఆడిట్ కాని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనా యొక్క సారాంశం. 31 డిసెంబర్, 2019తో ముగిసిన త్రైమాసిక మరియు తొమ్మిది నెలల కాలం కొరకు ఆడిట్ కాని ఆర్థిక ఫలితాల యొక్కపూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్‌లు (www.bseindia.com, www.nseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్ (www.vsthyd.com) లలో అందుబాటులో ఉన్నవి.
2. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ అవసరాలు) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్స్ 33 ప్రకారం పైన పేర్కొన్న ఫలితాలు సంస్థాగత ఆడిటర్లచే పరిమిత సమీక్ష చేపట్టబడినవి, వారు దానిపై ఎటువంటి ఆక్షేపణలు లేని నివేదికను జారీ చేసినారు.

స్థలం : హైదరాబాద్
తేది : 22 జనవరి, 2020

వి ఎన్ టి ఇండస్ట్రీస్ లిమిటెడ్ కొరకు
సం/-
దేవరాజ్ లహిరి
మేనేజింగ్ డైరెక్టర్
DIN : 03588071

SBFC | SMALL BUSINESS FINCREDIT

SMALL BUSINESS FINCREDIT INDIA PVT. LTD.
(ERSTWHILE MAPE FINSERVE PVT LTD)
రిజిస్టర్డు ఆఫీస్: 762, బిల్డింగ్ నం.7, 6వ అంతస్తు, సోలిటైర్ కార్పొరేట్ పార్క్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093 | Telephone: +912267875300 | Fax: +91 2267875334 | www.SBFC.com | Corporate Identity Number: U67190MH2008PTC178270

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల వేలం తేది: 27.01.2020వ ఉ. 10-30 గం.లకు స్మాల్ బిజినెస్ ఫిన్‌క్రెడిట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

రేపు కరీంనగర్‌లో ఎన్నికలు

బరిలో 357మంది అభ్యర్థులు

నవతెలంగాణ- కరీంనగర్ టౌన్

రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలు బుధవారం ముగియగా.. కరీంనగర్ కార్పొరేషన్‌లో మాత్రం రేపు జరగనున్నాయి. కోర్టు స్టేతో ఆలస్యంగా నోటిఫికేషన్ విడుదలకాగా, ఈ నెల 24న ఇక్కడ ఎన్నికలు నిర్వహించనున్నారు. బుధవారంతో ప్రచారం ముగిసింది. మొత్తం 60 డివిజన్లలో 20, 37 డివిజన్లలో టీఆర్ఎస్ అభ్యర్థులు ఏకగ్రీవం అయ్యారు. మిగతాచోట్ల 357 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. వారిలో స్వతంత్రులు 151మంది, బీజేపీ-51, సీపీఐ-2, సీపీఐ(ఎం)-2, కాంగ్రెస్-48, ఎంఐఎం-10, టీఆర్ఎస్ నుంచి 57 మంది ఉన్నారు. ఇండిపెండెంట్స్‌లో అత్యధికులు టీఆర్ఎస్, బీజేపీ రెబెల్స్ ఉన్నారు. వారం రోజులుగా ప్రధాన పార్టీల ముఖ్య నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు. ముఖ్యంగా మంత్రి గంగుల కమలాకర్ అంతా తానై టీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకోసం డివిజన్లలో తిరిగారు. కాంగ్రెస్ నుంచి టీపీసీసీ

వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం ప్రభాకర్, బీజేపీ నుంచి స్థానిక ఎంపీ బండి సంజయ్ ప్రచారంలో పాల్గొన్నారు. ప్రధానంగా టీఆర్ఎస్, బీజేపీ మధ్యే పోరు ఉండే అవకాశం ఉంది. ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. 337 కేంద్రాలు ఏర్పాటు చేసి, కేంద్రానికి ఐదుగురు చొప్పున సిబ్బందిని నియమించారు.

మత్స్యకారులకు సంక్షేమ పథకాలు అందజేయాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

2020 సంవత్సరంలో రెండో విడుతగా మత్స్యకారులకు సంక్షేమ పథకాలు అందజేయాలని తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ డిమాండ్ చేశారు. ఎస్వీకేలో బుధవారం సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షురాలు కొప్పు పద్మ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ ఎస్సీడీసీ ద్వారా రెండో విడతగా దరఖాస్తు చేసుకున్న మత్స్యకారులకు సంక్షేమ పథకాలతోపాటు టీవీఎస్ ద్విచక్ర వాహనాలు, ఫోర్ విలర్లు, మొబైల్‌ఫిష్ మార్కెట్లు, ఐస్ బార్లు, సొసైటీలకు వంద శాతం సబ్సిడీతో రుణాలు ఇవ్వాలన్నారు. 50 ఏండ్లు దాటిన మత్స్యకారులందరికీ నెలకు రూ.3వేల వృద్ధాప్య పింఛన్ ఇవ్వాలనీ, ప్రతి మండల, జిల్లా కేంద్రాల్లో హోల్‌సేల్, రిటైల్ మార్కెట్లు నిర్మించాలనీ, మత్స్య సంపదకు మార్కెట్ వసతి, గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. మత్స్యకారులకు మెరుగైన జీవనోపాధి, ఉపాధి భద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శులు అర్వపల్లి శ్రీరాము, కర్రెల్లి లలిత, రాష్ట్ర కమిటీ సభ్యులు కన్నల తులసి, పూస నాగమణి, మనోజ్‌కొంగ్, జోగుల శ్రీను, చిలుకూరి సత్యవతి, గుడిపల్లి కనకతార, వృత్తి సంఘాల రాష్ట్ర కన్వీనర్ ఎంవీ.రమణ, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య, ఆయా వృత్తిదారుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

90 శాతం మున్సిపాల్టీలు మావే..

- పల్లా రాజేశ్వరరెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో జరిగిన పురపాలక సంఘాలు, నగర పాలక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ ఘన విజయం సాధిస్తుందని రైతు సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా రాజేశ్వరరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. 90 శాతం మున్సిపాల్టీలను టీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పల్లా మీడియాతో మాట్లాడుతూ... గతంలో మాదిరిగానే ఈ ఎన్నికల్లో కూడా ప్రతిపక్షాలు ప్రజల నాడి పట్టుకోవటంలో విఫలమయ్యాయని అన్నారు. ఆయా పార్టీలు సరైన అభ్యర్థులను కూడా ఎంచుకోలేక పోయాయని చెప్పారు. కరీంనగర్ కార్పొరేషన్‌లోనూ గులాబీ జెండాయే ఎగురుతుందని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

వీధికుక్కల స్వైరవిహారం

- అధికారుల నిర్లక్ష్యంపై హెచ్చార్సీకి బాలల హక్కుల సంఘం ఫిర్యాదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నగరంలో వీధికుక్కలు స్వైరవిహారం చేస్తున్నా అధికారులు నిర్లక్ష్యాన్ని వీడడం లేదని బాలల హక్కుల సంఘం గౌరవాధ్యక్షులు అచ్యుతరావు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. అమీర్‌పేటలోని శ్యాంకరణ్ రోడ్డులో ఇప్పటికే ఇరవై మందిని కుక్కలు కరిచాయనీ, దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని పేర్కొన్నారు. చాలా మంది చిన్నారులు పిచ్చి కుక్కల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వెటర్నరీ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే కుక్కల బెడద తీవ్రమవుతున్నదనీ, పలు మార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై తీవ్ర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులకు నష్టపరిహారం చెల్లించాలనీ, యుద్ధ ప్రాతిపదికన వీధి కుక్కల నివారణకు, అమీర్‌పేట ఘటనపై తక్షణ చర్యలు తీసుకునేలా కార్పొరేషన్‌ను ఆదేశించాలని కోరారు.

పోలింగ్ ప్రశాంతం: అదనపు డీజీ జితేందర్

నవ తెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో బుధవారం 120 మున్సిపాలిటీలు, 9 కార్పొరేషన్‌లకు జరిగిన పోలింగ్ చెదురు మదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా జరిగిందని రాష్ట్ర శాంతి భద్రతల విభాగం అదనపు డీజీ జితేందర్ తెలిపారు. ఎన్నికల బందోబస్తులో 51 వేల మందికి పైగా పోలీసులు పాల్గొన్నారని ఆయన తెలిపారు. పోలింగ్ సందర్భంగా కొన్ని జిల్లాల్లో చెదురు మదురు సంఘటనలు చోటు చేసుకున్నాయని ఆయన తెలిపారు. కొన్ని ప్రాంతాలలో వివిధ పార్టీల కార్యకర్తలు, నాయకుల మధ్య గొడవలు చోటు చేసుకోగా పోలీసులు వెంటనే జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకు వచ్చారని జితేందర్ తెలిపారు.

డబ్బు, మద్యం పంచిన అభ్యర్థులపై చర్యలు తీసుకోవాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల్లో డబ్బు, మద్యం విచ్చలవిడిగా పారిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. అధికార పార్టీ ఎలాగైనా గెలవాలని ప్రజలను ప్రలోభాలకు గురిచేసిందని బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. డబ్బు, మద్యం పంచిన అభ్యర్థులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒక్కో ఓటరుకు రూ.వెయ్యి నుంచి రూ.5 వేల వరకు నగదు ఇచ్చినట్టు ప్రచారం జరుగుతున్నదని తెలిపారు. ఇంటింటికీ తిరిగితే ఓటర్లు వాస్తవం చెప్తారని వివరించారు. ఎన్నికల సంఘానికి ఇంతకంటే ఆధారాలు ఏం కావాలని ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికలు వార్డుల విభజనలో, ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయని పేర్కొన్నారు. రిజర్వేషన్లలో సమస్యలు న్నాయని తెలిపారు.

VIRINCHI LIMITED
CIN: L72200TG1990PLC011104
Regd Office: 8-2-672/ 5 & 6, 4th Floor, Ilyas Mohammed Khan Estate Road No.1, Banjara Hills, Hyderabad-500 034, Telangana. Tel: 040-4819 9999, Email: investors@virinchi.com web: www.virinchi.com

ప్రకటన

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47 (1) రెగ్యులేషన్స్‌తో చదువబడు రెగ్యులేషన్ 29ను అనుసరించి ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, 31 డిసెంబర్, 2019తో ముగిసిన మూడవ త్రైమాసికం కొరకు కంపెనీ యొక్క ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలను పరిగణించుటకుగాను సంబంధించి రిజిస్టర్డ్ ఆఫీస్: 6వ అంతస్తు, సూర్య టవర్స్, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్-500 003 వద్ద 8 ఫిబ్రవరి, 2020 శనివారం రోజున కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును.

సదరు నోటీసు యొక్క కాపీ కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.virinchi.com పై మరియు కంపెనీ యొక్క వాణిజ్య జాబితా చేయబడు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్: www.bseindia.com పై కూడా అందుబాటులో ఉంటుంది.

For Virinchi Limited
సం/- కె. రవీంద్రనాథ్ తాగోర్
కంపెనీ సెక్రటరీ
M.No.A18894

తేదీ: 22-01-2020 ప్రదేశం: హైదరాబాద్

SURANA TELECOM AND POWER LIMITED
(CIN: L23209TG1989PLC010336)
Regd Office: 5th Floor, Surya Towers, S.P Road, Secunderabad - 500 003

ప్రకటన

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47తో చదువగల రెగ్యులేషన్ 29ను అనుసరించి ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, 31 డిసెంబర్, 2019తో ముగిసిన మూడవ త్రైమాసిక కొరకు కంపెనీ యొక్క ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలను పరిగణించుటకుగాను సంబంధించి రిజిస్టర్డ్ ఆఫీస్: 6వ అంతస్తు, సూర్య టవర్స్, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్-500 003 వద్ద 8 ఫిబ్రవరి, 2020 శనివారం రోజున కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును.

బోర్డు ఉత్తర్వు మేరకు
For SURANA TELECOM AND POWER LIMITED
సం/-
శ్రీనివాస్ దూడం,
కంపెనీ సెక్రటరీ

తేదీ: 22-01-2020 ప్రదేశం: సికింద్రాబాద్

BHAGYANAGAR PROPERTIES LIMITED
(CIN: L70102TG2006PLC050010)
Regd Office: 5th Floor, Surya Towers, S.P Road, Secunderabad - 500 003

ప్రకటన

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47తో చదువగల రెగ్యులేషన్ 29ను అనుసరించి ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, 31 డిసెంబర్, 2019తో ముగిసిన మూడవ త్రైమాసిక కొరకు కంపెనీ యొక్క ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలను పరిగణించుటకుగాను సంబంధించి రిజిస్టర్డ్ ఆఫీస్: 6వ అంతస్తు, సూర్య టవర్స్, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్-500 003 వద్ద 8 ఫిబ్రవరి, 2020 శనివారం రోజున కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును.

బోర్డు ఉత్తర్వు మేరకు
For BHAGYANAGAR PROPERTIES LIMITED
సం/-
ఠాకూర్ విక్రమ్ సింగ్
కంపెనీ సెక్రటరీ

తేదీ: 22-01-2020 ప్రదేశం: సికింద్రాబాద్

ZEN TECHNOLOGIES LIMITED
CIN: L72200TG1993PLC015939
B-42, Industrial Estate, Sanathnagar, Hyderabad, Telangana-500018

ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, 31 డిసెంబర్, 2019తో ముగిసిన మూడవ త్రైమాసికం మరియు తొమ్మిది నెలల వ్యవధి కొరకు ఆడిటేయని ఆర్థిక ఫలితాలు (స్టాండలోన్ & కన్సాలిడేటెడ్)ను పరిగణించుటకు మరియు ఆమోదించుటకుగాను, 01 ఫిబ్రవరి, 2020 శనివారం రోజున కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడుతుంది. 01 జనవరి, 2020 నుండి కంపెనీ యొక్క ఈక్విటీ షేర్లలో ట్రేడింగ్ పీరియడ్ మూసివేయబడిన మరియు 03 ఫిబ్రవరి, 2020 వరకు మూసివుంటుంది మరియు 04 ఫిబ్రవరి, 2020న తెరవబడుతుంది.
ఈ సమాచారం కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.zentechnologies.com లో మరియు స్టాక్ ఎక్ఛేంజిల వెబ్‌సైట్: www.bseindia.com మరియు www.nseindia.com లో కూడా అందుబాటులో ఉంటుంది.

for Zen Technologies Limited
సం/- హర్ష్‌రాజ్ సింగ్ రాజ్‌పుత్
కంపెనీ సెక్రటరీ & కంప్లైన్స్ ఆఫీసర్

తేదీ: 22-01-2020 ప్రదేశం: హైదరాబాద్

గంగోత్ ఇన్వెస్ట్‌మెంట్స్ & రియాలిటీ ప్రైవేట్ లిమిటెడ్
6-56/2/40, బాంబే సేఫయల్ హైవే, హైదరాబాద్-500037, తెలంగాణ, ఫోన్ నం.040-23775351

బహిరంగ ప్రకటన

విషయం: రిజిస్టేషన్ సర్టిఫికేట్ నం.ఎస్-09.00458 కలిగియున్న, గంగోత్ ఇన్వెస్ట్‌మెంట్స్ & రియాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ (సీఐఎన్: యు74900టిజి2014పిటిసి093495) ఒక నాన్-బ్యాంకింగ్ హైదర్షుమల్ కంపెనీ (నాన్-డిపాజిట్ టేకింగ్) రైజర్ధర్‌ను నియమిస్తుంది.
ఇందుమూలంగా సర్వసాధారణ మరియు సంబంధిత వారందరికీ సమాచారం నిమిత్తం ప్రకటన ఇవ్వడమేమనగా, గంగోత్ ఇన్వెస్ట్‌మెంట్ & రియాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క రైజర్ధర్తగా శ్రీమతి శీతల్ తిజొరావాలా తండ్రి శ్రీ రమేష్ కుమార్ ధరఖ్రసాద్ పార్థర్, మరియు శ్రీమతి శీతల్ తిజొరావాలా తండ్రి శ్రీ సురేందర్ అగర్వాల్‌ను నియమించ ప్రతిపాదించబడుచున్నది. ఇది తదుపరి ప్రకటన ఇవ్వడమేమనగా, పై చెప్పిన రైజర్ధర్ర నియామకం కొరకు అభిప్రాయం/కారణం ఏమనగా, కంపెనీ యొక్క అస్తి విలువ రూ.50 కోట్లకు మించి ఉంది మరియు రిజర్వ్ ట్రాన్స్ ఆఫ్ ఇండియాచే సిఒఆర్ జారీ కొరకు నియమ& నిబంధనలతో అనుసరించి, బోర్డు ముగ్గురు లేదా ఎక్కువ రైజర్ధర్లను కలిగియుండవలెను. సదరు తేదీ నాటికి మేము ఇద్దరు బోర్డు ఆఫ్ రైజర్ధర్లను మాత్రమే కలిగియున్నాము, అందుకుగాను మరో ఇద్దరు రైజర్ధర్లను నియమించుటకు ప్రతిపాదిస్తున్నాము.
రైజర్ధర్ర ప్రతిపాదిత నియామకంకు సంబంధించి ఎవరైనా ఏమైన అభ్యంతరంను కలిగియున్న విషయంలో, అతను/ఆమె ఈ ప్రకటన ప్రచురిత 30 రోజులలోగా క్రింది సంతకందారుకు అభ్యంతరంను రాఖలుచేయవచ్చును, విఫలం చెందిన ఏదైనే, కంపెనీ శ్రీమతి శీతాలి తిజొరావాలా మరియు శ్రీమతి శీతల్ తిజొరావాలా లను రైజర్ధర్లుగా నియమిస్తుంది.
రైజర్
గంగోత్ ఇన్వెస్ట్‌మెంట్స్ & రియాలిటీ ప్రైవేట్ లిమిటెడ్

BANK OF BARODA
(A Govt. of India Undertaking)
అత్తాపూర్ శాఖ: 3-4-174/7/2, పిల్లుపిలా కాంప్లెక్స్, పి.వి.ఎన్.రావు ఎక్స్‌ప్రెస్ రోడ్, అత్తాపూర్, హైదరాబాద్-500 042. (Phone: 040-24012246, 24012247.

స్వాధీనతా ప్రకటన
(స్థిరాస్తి కొరకు)

(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1)తో చదువబడే అనుబంధం 4 ప్రకారం)
పైజైశే, క్రింది సంతకందారు బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని **తేదీ: 02 నవంబర్ 2019** నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, **రుణగ్రహీత శ్రీ చిమ్మిరి శివన్నారాయణ** ను సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు **02 నవంబర్ 2019** నాటికి **రూ.18,92,593/-** (రూపాయలు పద్దెనిమిది లక్షల తొంభై రెండు వేల ఐదు వందల తొంభై మూడు మాత్రమే) + **25.08.2019** నుండి చెల్లించాల్సిన వడ్డీని తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది.
రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వసాధారణంకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **21 జనవరి 2020**న స్వాధీనంచేసుకున్నారు.
ప్రత్యేకించి రుణగ్రహీత/హామీదారులు/తాకట్టుదారులు మరియు సర్వసాధారణంకు ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తిలతో ఏవేని లావాదేవీలు జరుపుల అనుపది, **రూ.18,92,593/-** + **25.08.2019** నుండి చెల్లించాల్సిన వడ్డీని మరియు ఖర్చుల మరియు వ్యయాలను చెల్లించుటకులోబడి ఉంటుంది.
సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీత శ్రద్ధవహించవలసిందిగా కోరడమైనది. **గమనిక:** గతంలో తేదీ: **09.01.2020** నాటి స్వాధీనతా ప్రకటనను ఉపసంహరించుకొనుట జరుగతుంది మరియు దాని బదులుగా ప్రస్తుత ప్రకటన జారీచేయబడుచున్నది.

స్థిరాస్తి వివరణ

రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ మండలం& మున్సిపాలిటీ, అత్తాపూర్ గ్రామం వద్దగల సర్వే నం.376లోని ప్లాట్ నం.129 పై ఇ.నం.3-5-118/1 యొక్క కలిగియున్న ఆస్తి యొక్క మొత్తం భాగం.

సరిహద్దులు:	కేస్ ప్రకారం	వాస్తవంగా
ఉత్తరం:	ప్లాట్ నం.117	ఖాళీ ప్లాటు
దక్షిణం:	20'-0" వెడల్పు రోడ్డు	రోడ్డు
తూర్పు:	ప్లాట్ నం.128	ప్లాట్ నం.128
పడమర:	ప్లాట్ నం.130	ప్లాట్ నం.130.

తేదీ: 21.01.2020, ప్రదేశం: హైదరాబాద్ సం/- టిఫ్ మేనేజర్/ అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

ఆంధ్రప్రదేశ్ మహేశ్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
(మల్టీ-స్టేట్ షెడ్యూల్డ్ బ్యాంక్)
ESTD. 1978
హెడ్ ఆఫీస్: డోర్ నెం.8-2-680/1 & 2, రోడ్ నెం.12, బంజారా హిల్స్, హైదరాబాద్-500034. ఫోన్ : 23437103, 105, 106 & 114, 23431824 & 1825
WWW. apmaheshbank.com Email : info@apmaheshbank.com

స్వాధీనతా ప్రకటన
(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1))

పైజైశే,
క్రింది సంతకందారు ఆంధ్రప్రదేశ్ మహేశ్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3లో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరించిన తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తం 01.03.2019 నుండి 2.00% పెనల్ వడ్డీతోపాటూ 15.50% తదుపరి వడ్డీతో 16.03.2019 నాటికి రూ.34,53,019-00 (రూపాయలు ముప్పై నాలుగు లక్షల యాభై మూడువేల పందొమ్మిదివ మాత్రమే)లను తిరిగి చెల్లించవలసిందిగా మెసర్స్ శ్రీ అన్నపూర్ణ కాటేజ్ ఇండస్ట్రీస్ ప్రతినిధిగాని దీని యజమాని శ్రీ కోదూరు రమేష్ బాబు వారిని కోరుతూ 22.03.2019 తేదినాటి డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.
రుణగ్రహీత మొత్తంను తిరిగి చెల్లించటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వ సాధారణంకు నోటీసు ఇవ్వడమేమంటే సదరు రూల్ యొక్క రూల్ 8తో చదువగల సదరు చట్టం యొక్క విభాగము 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని **22 జనవరి, 2020**న స్వాధీనంలోకి తీసుకున్నారు.
ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు లావాదేవీలు జరపలవలసిన వారు ఆంధ్రప్రదేశ్ మహేశ్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, రామంతాపూర్ బ్రాంచ్ వారికి పేర్కొన్న మొత్తం 01.01.2020 నుండి తదుపరి వడ్డీతో 21.01.2020 నాటికి రూ.33,06,575-00 (రూపాయలు ముప్పై మూడు లక్షల ఆరు వేల ఐదు వందల డెబ్బై ఐదు మాత్రమే)లను చెల్లించుటకు లోబడి ఉంటుంది.

స్థిరాస్తి యొక్క వివరణ

1) ఫ్లాంట్ & మెషినరీ యొక్క హైపోథికేషన్.
2) శ్రీ కోదూరు రమేష్ బాబు తండ్రి కోదూరు బాలరాజ్‌కు చెందిన ఎస్అర్ఓ, ఉప్పల్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ మండలం, కాప్రా సర్కిల్, జిహెచ్ఎంసి పరిధి, ఐ.డి.ఏ నాచారం వద్దగల 1612 చ.గ.ల షెడ్ యొక్క నిర్మితమైన ఏరియా మరియు 208చ.గ.ల ఆఫీస్ రూమ్‌తో 210చ.గ.ల విస్తీర్ణపు సర్వే నెం.66/1లోని ప్లాట్ నెం.4/2, ఇండస్ట్రీయల్ ఫ్లాట్‌ల షెడ్ నెం.4/2/బి యొక్క ఈస్టిబుటబుల్ తాకట్టు మరియు సరిహద్దులు:
ఉత్తరం: యజమాని యొక్క ఆస్తి **దక్షిణం:** శ్రీ బాల బ్రహ్మయ్య ఖాళీ స్థలం& షెడ్
తూర్పు: యజమాని యొక్క ఆస్తి **పడమర:** 40 వెడల్పు రోడ్డు

సం/-
అధీకృత అధికారి
ఆంధ్రప్రదేశ్ మహేశ్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
మల్టీ-స్టేట్ షెడ్యూల్డ్ బ్యాంక్

తేదీ: 22-01-2020 ప్రదేశం: హైదరాబాద్

ఐపిఆర్ఎస్ సభ్యుల కొరకు బహిరంగ ప్రకటన

ది ఇండియన్ పెర్ఫార్మింగ్ రైట్ సొసైటీ లిమిటెడ్ ("ఐపిఆర్ఎస్") దాని సభ్యులు (అనగా.,రచయితలు, మ్యూజిక్ కంపోజర్స్ మరియు మ్యూజిక్ పబ్లిషర్స్) అత్యవసర (తద్దవహించుట కొరకు ఇందుమూలంగా ఈ బహిరంగ ప్రకటనను జారీచేస్తుంది.
ఐపిఆర్ఎస్ ఒక కాపీరైట్ సొసైటీగా దాని పనులన్నింటికి సంబంధించి ప్రస్తుత చట్టం మరియు రెగ్యులేషన్స్‌తో అనుసరించి అవసరమైనది. **త్రైమాసిక ప్రాతివదికన, ఐపిఆర్ఎస్ డిస్ట్రిబ్యూట్స్ రాయల్టీస్ వివిధ కారణాల రీత్యా కొంతమంది సభ్యులకు సేకరించుటకు డిస్ట్రిబ్యూటెడ్ రాయల్టీస్‌కు చట్టపరమైన కారణాలు మరియు/ లేదా ఐపిఆర్ఎస్ రూల్స్/ రెగ్యులేషన్స్‌కు అవకాశం లేకుండా పోయింది.**
(ఎ) పోస్టల్ చిరునామాసేవ ఎవరిని సంప్రదించాల్సిన వివరాలు ఇచ్చిన సభ్యులు గతంలోని ఐపిఆర్ఎస్ కమ్యూనికేషన్స్ దృష్ట్యా స్పందన లేకుండా పోయింది అవి ఐపిఆర్ఎస్‌కు వెనుదిరిగినది;
(బి) క్లెయింలు చేయబడని అట్టి మరణించిన చట్టబద్ద వారసులు లేదా ఐపిఆర్ఎస్‌కు దరఖాస్తుచేయని వారు వర్తించబడు వారసులు/ప్రొబేట్ చట్టంతో అనుసరించి సభ్యులుగా రిజార్టుపైకి తీసుకోమని దరఖాస్తు చేసుకోలేదు;
(సి) పాన్ కార్డు నంబర్లు, న్యూ స్టాండర్డ్ అసైన్‌మెంట్ డీడ్స్ మొ।।వాటి నిర్వహణ యొక్క నాన్-ప్రొవిసన్‌కు సంబంధించిన కారణాలతోసహా డాక్యుమెంటేషన్ ఫార్మాలిటీస్‌ను పూర్తిచేయని సభ్యులు;
ఐపిఆర్ఎస్ అట్టి దిగువ సభ్యులను గుర్తించి మరియు అట్టి సభ్యులను ఐపిఆర్ఎస్‌తో వెంటనే సంప్రదించవలసిందిగా అభ్యర్థిస్తుంది అప్పుడు కావలసిన ఫార్మాలిటీస్ పూర్తిచేసి మరియు ఏ విధమైన తదుపరి జాప్యం లేకుండా వారి రాయల్టీస్‌ను అక్సెస్ చేయబడవచ్చును. ఈ వివరాలు ఐపిఆర్ఎస్ వెబ్‌సైట్: www.iprs.org పై ఉంచబడినది.
ఐపిఆర్ఎస్ దాని సభ్యులకు ఈ విధంగా కూడా హెచ్చరించదమేమనగా, చెల్లింపులు/సేకరణలో లోపాలు మరియు ఐపిఆర్ఎస్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ పాటించుటలో ఏవేని నిరంతర వైఫల్యాలు కలిగియున్న అట్టి సభ్యులకు వాటి కారణంగా అట్టి రాయల్టీస్ స్వీకరించని సభ్యుల కొరకు ఐపిఆర్ఎస్ బాధ్యత తీసుకోదు లేదా చెల్లించదు.
సభ్యులు ఏదేని పని దినమున (సోమవారం నుండి శుక్రవారం వరకు) సాధారణ వ్యాపార గంటల వ్యవధిలో దిగువ ఐపిఆర్ఎస్ అధికారిని సంప్రదించవచ్చును:
శ్రీ శశి భూషన్
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్- దక్షిణం
పర్ఫార్మెన్స్ లైసెన్సింగ్ అపార్ట్‌మెంట్, డి-1, ఫ్లాక్-బి
2వ అంతస్తు, 109, జిఎన్ రోడ్, టి నగర్, చెన్నై-600017
వివరాలకు సంప్రదించండి: 044-2834 1056; sasi.bushan@iprsltd.com
వ్యాపార గంటలు-ఉ.10.00గం.ల నుండి సా.06.00గం.లు
ది ఇండియన్ పెర్ఫార్మింగ్ రైట్ సొసైటీ లిమిటెడ్ తరపున
సం/-
సిఈఒ
208, గోద్రెజ్ చాంబర్, న్యూ అంధేరి లింక్ రోడ్,
అంధేరి-వెస్ట్, ముంబాయి-400053

గమనిక: ఇందు దిగువ జాబితాలోని సభ్యుడు 30 జూన్ 2019 (కటాఫ్ తేది) వరకు స్థాయి (గుర్తించినట్లుగా)కి సంబ

సంపాదకీయం

ఓటుకు నోటు

మున్సిపల్ ఎన్నికలు రాజకీయ వ్యభిచారాన్ని తలపించాయి. సాధారణ ఎన్నికలను మరిపించాయి. రాజ్యాంగం కల్పించిన హక్కును ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకునే అవకాశం లేకుండా పోయింది. దీనికి రాష్ట్రంలోని అధికార టీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీ ప్రధాన కారణం. 120 మున్సిపాల్టీలు, 9 కార్పొరేషన్లకు బుధవారం ఎన్నికలు జరిగాయి. అవకతవకలు, అక్రమాలకు ఆలవాలంగా ఇవి ప్రతిబింబించాయి. డబ్బు, మద్యం ఏరులైయింది. గత వారం రోజులుగా దాదాపు రూ.280కోట్ల మేర మద్యం అమ్ముడుపోయినట్టు ఎక్సైజ్ శాఖ అధికారులు చెప్పారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడంలో గులాబీ పార్టీతోపాటు కాంగ్రెస్, బీజేపీ పోటీపడ్డాయి. గతంలో ఓటుకు నోటు అనేవాళ్లు. ఇప్పుడు ఓటుకు మద్యం, బంగారు నాణెం, బైక్, రూ.లక్ష అనేవి ప్రచారంలోకి వచ్చాయి. ఇంత జరుగుతున్నా రాష్ట్ర ఎన్నికల కమిషన్ చెవులు, కండ్లూ మూసుకుంది. పైకి డాంబికాలు చెబుతూ అధికారపార్టీకి వంతపాడిందనే విమర్శలను మూటకట్టుకున్నది. పోలీస్‌శాఖా పరిస్థితీ అదే.

పోలింగ్‌కు మూడు రోజులు ముందు నుంచే కానుల పంపకాలకు తెరలేపింది. బంగారు నాణేల దగ్గర నుంచి ద్విచక్ర వాహనాల వరకూ పంపిణీ చేసిందన్న ఆరోపణలున్నాయి. ఒకే ఇంట్లో ఐదారు ఓట్లు ఉంటే రూ. రెండు లక్షల వరకు ఎరగా వేసిందని సమాచారం.

మున్సిపల్ ఎన్నికలు రాజకీయ జూదానికి తెరలేపాయి. ఇందుకు ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మెన్లు తమ పార్టీ గెలుపుకోసం నానాగడ్డీ కరిచారు. దగ్గరుండిమరీ ఎన్నికల మార్గదర్శకాలకు తూట్లు పొడిచారు. డబ్బు, మద్యాన్ని ప్రవహింపజేశారు. రియల్‌ఎస్టేట్ వ్యాపారుల ప్రభావం విపరీతంగానే కనిపించింది. ఈ ఎన్నికలు ఎన్నో వింతలు, విశేషాలకు నెలవుగా మారాయి. డబ్బు, మద్యం పక్కనబెడితే కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టాయి. అభ్యర్థుల స్థాయినిబట్టి కానుల వర్షం కురిపించారు. కార్పొరేషన్లూ కాస్త పెద్ద మున్సిపాల్టీల్లో కోట్లాది రూపాయలు ఆయా పార్టీలకు చెందిన అభ్యర్థులు ఖర్చుపెట్టారు. అధికార పార్టీ నేతలు ప్రజల పేదరికాన్ని ఆసరా చేసుకుని రాజ్యాంగ హక్కులను కాలరాశారు. ఓటేసే స్వేచ్ఛను హరించారు. ఓటర్లతో ఆటాడుకున్నారు. నల్లగొండ జిల్లా చండూరులో టీఆర్ఎస్, కాంగ్రెస్ ఏకంగా ఓటర్ల క్యాంపులు పెట్టాయి. తాగినోళ్లకు తాగినంత అన్నట్టుగా మద్యం పోశాయి. ఓటర్ల బలహీనతలను తమ బలంగా మార్చుకుని అడ్డగోలు వ్యవహారాలు నడిపాయి. ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కాయి. ఫిర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో ఎన్నికలకు ముందు నుంచే డబ్బు కుమ్మరించారు. బడంగ్‌పేటలో ఓటుకు రూ.50 వేలు ఇచ్చినట్టు సమాచారం. ఇలా అనేక చోట్ల ఓటర్లను ప్రలోభపెట్టే వక్రమార్గాలను టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అనుసరించాయి.

గులాబీ పార్టీ ఇష్టారీతిన అధికార దుర్వినియోగానికి పాల్పడింది. ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల నుంచి పోలింగ్ దాకా అక్రమాలకు తమకు అనుకూలంగా ఎన్నికల ప్రక్రియను మలిచింది. పోలింగ్‌కు మూడు రోజులు ముందు నుంచే కానుల పంపకాలకు తెరలేపింది. బంగారు నాణేల దగ్గర నుంచీ ద్విచక్ర వాహనాల వరకూ పంపిణీ చేసిందన్న ఆరోపణలున్నాయి. ఒకే ఇంట్లో ఐదారు ఓట్లు ఉంటే రూ. రెండు లక్షల వరకు ఎరగా వేసిందని సమాచారం. ఇలా ఎన్నికల నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘించింది. అయితే అదేస్థాయిలో రాష్ట్ర ఎన్నికల సంఘం, పోలీస్ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించాయి. అన్ని రకాలుగా గులాబీ పార్టీ అడుగులకు మడుగులొత్తాయి. ప్రజాస్వామ్యం మాత్రం మంట కలిసింది. విలువల వలువలూడ్చారు. రాజ్యాంగ వ్యవస్థల ఉసురు తీశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబితాలు తప్పులతడకగా రూపొందించిన సంగతి వామపక్షాలు చెప్పినా, కమిషన్ చెవికెక్కలేదు. పోలింగ్ రోజు ఆ సంగతి బయటపడింది. మీర్‌పేట కార్పొరేషన్ పరిధిలోని ఒక ఐదు అంతస్తుల భవనాన్ని మూడు వార్డుల కింద విభజించారు. ఈ ఒక్క సాక్ష్యం చాలు అవకతవకలు ఏస్థాయిలో ఉన్నాయో అర్థంచేసుకోవడానికి. బ్యాలెట్ పేపర్ల ముద్రణపై కూడా అనుమానాలు వెల్లువెత్తాయి. బండ్లగూడ జాగీర్‌లోని 22వ వార్డు, పోలింగ్ కేంద్రం 17లో ఒక మహిళా ఓటరుకు ఇచ్చిన బ్యాలెట్ పేపర్‌లోని టీఆర్ఎస్ గుర్తుపై ఓటేసినట్టుగా ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని హాలియా మున్సిపాల్టీలో టెండర్ ఓటు అడిగితే, సాధారణ ఓటు వేయించారు. రీపోలింగ్ చేయాల్సి వస్తుందన్న కారణంతో ఇలా చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. ఇదిలావుండగా ఎన్నికలు జరిగిన గద్వాల, జగిత్యాల, నిజామాబాద్, ఆదిలాబాద్, మహబూబాబాద్, ఖమ్మంతోపాటు హైదరాబాద్ నగర శివారుల్లోని ఆయా కార్పొరేషన్లల్లో అల్లర్లు జరిగాయి. వీటిని అరికట్టడంలో పోలీసులు విఫలమయ్యారు. ఎన్నికల్లో ఓట్లు వేయించు కోవడానికి ఎన్నో అక్రమాలకు పాల్పడ్డ కాంగ్రెస్, టీఆర్ఎస్, బీజేపీ, చివరకు శాంతిభద్రతల సమస్య సృష్టించడానికే వెనుకాడలేదు. జగిత్యాలలో టీఆర్ఎస్ కాంగ్రెస్ మధ్య, గద్వాలలో కాంగ్రెస్, ఎంఐఎం, ఖమ్మంలో స్వతంత్ర అభ్యర్థిపై టీఆర్ఎస్ నేతల దాష్టీకం, వర్ధన్నపేటలో కాంగ్రెస్, టీఆర్ఎస్, పెద్దఅంబర్‌పేట కాంగ్రెస్, టీఆర్ఎస్ మధ్య, కోదాడ, బోడుప్పల్‌లో కాంగ్రెస్, టీఆర్ఎస్, మీర్‌పేటలో టీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య గొడవలు జరిగాయి. మీర్‌పేట, పరకాల, తాండూరు, మంచిర్యాలలో టీఆర్ఎస్, బీజేపీ మధ్య ఉద్రిక్తత ఏర్పడింది. మీర్‌పేట, బోడుప్పల్, వేములవాడ, సత్తుపల్లి, దుండిగల్, హుజూర్‌నగర్‌లో టీఆర్ఎస్ అభ్యర్థులు, ఆ పార్టీ నేతలు పోలింగ్ కేంద్రాల వద్ద డబ్బులు పంచినా పోలీసులు పట్టించుకోలేదు. కేసులు నమోదు చేయలేదనే విమర్శలూ వెల్లువెత్తాయి.

రాష్ట్ర బడ్జెట్ ఎలా ఉండాలి?



సారంపల్లి మల్లారెడ్డి

వచ్చే ఫిబ్రవరిలో రాష్ట్ర బడ్జెట్ రాబోతున్నది. 2019-20లో మొదట ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ 1,82,016 కోట్లు కాగా మాంద్యం పేరుతో ఫైనల్ బడ్జెట్‌లో 1,46,492 కోట్లకు తగ్గించారు. అనగా 35,524 కోట్లు తగ్గించింది. ఈ తగ్గింపు ప్రధానంగా దళిత, గిరిజన, బీసీ, మహిళ, మైనార్టీ, విద్యా రంగాలలో జరిగింది. వారికి కేటాయించిన బడ్జెట్‌లో ఓట్ ఆన్ అకౌంట్ నుంచి 11,380 కోట్లు తగ్గించారు. చివరికి గ్రామ పంచాయతీలకు కూడా 10,716 కోట్ల నుంచి 8,384 కోట్లకు తగ్గించారు. ఏటా బడ్జెట్లు పెద్ద ఎత్తున ప్రవేశపెట్టడమే తప్ప వాస్తవ వ్యయం చూస్తే 25శాతం వరకు తగ్గింపు కొనసాగుతున్నది.

సంవత్సరం	బడ్జెట్	వాస్తవం	తరుగు (రూ.కోట్లలో)
2014-15	1,02,172	62,786	39,386
2015-16	1,27,583	93,417	34,166
2016-17	1,72,269	1,40,606	31,663
2017-18	1,79,571	1,49,127	30,444
2018-19	1,74,454	1,40,200	34,254
మొత్తం	7,56,049	5,86,136	1,69,913

(ఆధారం : ఎకౌంటెంట్ జనరల్ ఆఫ్ ఇండియా)

ప్రతి సంవత్సరం 22శాతం అప్పులు తెస్తున్నప్పటికీ బడ్జెట్‌లో కేటాయించిన మొత్తాలు ఖర్చు చేయడం లేదు. భారీ కేటాయింపులు చూపి, మిగులు రాష్ట్రం అని చెప్పి ప్రజలను భ్రమల్లో ఉంచే విధంగా బడ్జెట్ రూపొందించడం ఆనవాయితీగా మారింది. ఏ రాష్ట్రంలో లేనివిధంగా 2014-15లో ఉన్న 70వేల కోట్ల అప్పు 2019-20 నాటికి 230కోట్లకు చేరుకున్నట్టు బడ్జెట్ నివేదికలు తెలుపుతున్నాయి. ఇవికాక కార్పొరేషన్ అప్పులు 500 నుంచి 2000కోట్ల వరకు బడ్జెట్ అప్పుల్లో జమచేయలేదు. ప్రత్యేక కన్సార్షియం ఏర్పాటు చేసి డబుల్ బెడ్రూం, మిషన్ భగీరథ, సాగునీటి ప్రాజెక్టులకు తెచ్చిన అప్పులు (సుమారు 70వేల కోట్లు) కూడా బడ్జెట్ అప్పుల్లో చూపలేదు. ప్రాజెక్టుల నిర్మాణానికి, మిషన్ భగీరథ కోసం హడ్కో, నాబార్డ్, ఆంధ్రాబ్యాంక్, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఇండియన్ నేషనల్ బ్యాంకు లాంటి సంస్థలు వేల కోట్లు అప్పులిచ్చాయి. ప్రస్తుతం ఈ బడ్జెట్‌లో 39.42లక్షలమంది వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, చేనేత, గీత, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలకు ప్రతి నెల 840కోట్లు పెన్షన్లు చెల్లిస్తున్నారు. ఏడాదికి 10,116 కోట్లు చెల్లింపులు సాగుతున్నాయి. ఈ సంక్షేమ పథకాలను చూపి ఉత్పత్తి రంగాన్ని దెబ్బతీసే విధంగా బడ్జెట్ రూపొందిస్తున్నారు.

గ్రామీణ ప్రాంతాలలో విద్య, వైద్య సౌకర్యం కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. సాక్షరతా మిషన్ కింద వయోజనులకు విద్య నేర్పించడానికి నిధులు కేటాయించాలి. గ్రామాలలో అంగన్‌వాడీ, ఆశా, సెకండ్ ఏఎన్ఎమ్‌లకు అదనపు వేతనాలు ఇచ్చి అక్షరాస్యత పెంపునకు కృషి చేయాలి. ఇప్పటికీ బాలకార్మికులు లక్షల సంఖ్యలో కొనసాగుతూనే ఉన్నారు. ఒక్క హైదరాబాద్ పట్టణంలోనే 20వేల మంది ఉన్నట్టు అంచనా. వారందరినీ నిర్బంధ ఉచిత విద్యా పథకంలోకి తేవడానికి ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి.

వ్యవసాయ రంగంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 110నుంచి 128లక్షల టన్నుల లక్ష్యం కాగా, 90-93లక్షల టన్నులు మాత్రమే వాస్తవ దిగుబడి వస్తున్నది. 2015-16లో 48.50లక్షల టన్నులు మాత్రమే దిగుబడి వచ్చింది. పప్పు ధాన్యాల లక్ష్యం 5.25లక్షల టన్నులు. కానీ 2.5లక్షల టన్నులకు మించలేదు. నూనెగింజల ఉత్పత్తి 15లక్షల నుంచి 6లక్షల టన్నులకు తగ్గింది. సాగు విస్తీర్ణం 162లక్షలు కాగా 111-139 లక్షల ఎకరాలు మాత్రమే సాగవుతున్నది. ఏటా కరువు వల్ల సగటున 250మండలాల్లో పంటలు దెబ్బతింటున్నాయి. రైతుబంధు పథకం కొంతమేరకు లాభించినా వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకంలో రైతులు 8,500కోట్లు మార్కెట్లలో నష్టపోతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు అమలు కావడం లేదు. ఇప్పటికీ 9లక్షల మందికి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వలేదు. వారికి మొదటినుంచీ రైతుబంధు వర్తించటం లేదు. సాదా బైనామాల రిజిస్ట్రీ కోసం 12లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 2,50,000మందికి మాత్రమే అమలు చేశారు. మిగిలినవి పెండింగ్‌లో పెట్టి రెండేండ్లయింది. పోడుభూముల సాగు పరిరక్షిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి గిరిజనులపై అక్రమ కేసులు బనాయించి, దాడులు చేయిస్తూ 60-70 ఏండ్ల నుంచి సాగుచేసుకుంటున్నవారిని వారి భూముల నుంచి తరిమేస్తున్నారు. సాగుభూమిని సక్రమంగా వినియోగించక పోవడంతో వ్యవసాయ ఉత్పత్తులు గతంకన్నా బాగా తగ్గాయి. కల్తీలపై దాడిచేసి అందుకు బాధ్యులైన వారిపై పీడీ యాక్ట్ కింద కేసులు పెట్టాలని చెప్పిన ప్రభుత్వం, వేల టన్నులు కల్తీ విత్తనాలు పట్టుబడినప్పటికీ ఒక్క కంపెనీపై కూడా కేసు పెట్టలేదు. వంటనూనెలు, కారం, పసుపు, మాంసం తదితర నిత్యావసర వస్తువులు కూడా పెద్ద ఎత్తున కల్తీ చేసి అమ్ముతున్నారు. మినరల్ వాటర్ పేరుతో రాష్ట్రంలో 4,500 కోట్ల వ్యాపారం సాగుతున్నది. ఇందులో కూడా కల్తీ బాగా ఉంటోంది. మిషన్ భగీరథ కింద ఇంటింటికీ నీరు అని చెప్పిన ప్రభుత్వం ఇప్పటికీ వేల కుటుంబాలకు తాగునీటి సౌకర్యం కల్పించలేదు. వైద్య సౌకర్యం విషయానికొస్తే గిరిజన ప్రాంతాలలో నేటికీ మలేరియాతో చాలా మంది చనిపోతున్నారు.

బీపీఎల్ కుటుంబాల ఆదాయం పెంచారు. గ్రామాలలో రూ.60వేల నుంచి రూ.1.5లక్షల వరకు, పట్టణాల్లో రూ.75 వేల నుంచి రూ.2 లక్షల వరకు పెంపుదల చేస్తూ వారికి తెల్ల కార్డు ఇచ్చి సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ఇంతవరకు ఈ పథకం అమలుచేయలేదు. నిరుపేదల సంఖ్య పెరుగుతున్నది. గ్రామీణ ప్రాంతాల నుంచి ఏటా వేలమంది హైదరాబాద్ వంటి పట్టణాలకు వలసవెళ్తున్నారు. గ్రామాలు ఖాళీ అవుతున్నాయి. జిల్లా కేంద్రాలలో కూడా కనీస వైద్య సౌకర్యాలు లభించడంలేదు. మొబైల్ వ్యాన్లు పెట్టి 'అందరికీ ఆరోగ్యం' పథకం పట్టణాలకే పరిమితమైంది.

ఒప్పంద కార్మికులను పర్మినెంట్ చేస్తామని పదేపదే చెప్పారు. 57వేల మంది ఒప్పంద కార్మికులు, 11,524మంది వర్క్ ఛార్జ్‌డ్, 51,339మంది గ్రాంట్ ఇన్ ఎయిడ్ కార్మికులు పర్మినెంట్ ఉద్యోగాల కోసం పడిగాపులు కాస్తున్నారు. వీరికి కనీస వేతనాలు కూడా అమలు కావడం లేదు. దళితుల సబ్‌ప్లాన్ పరిశీలిస్తే, ప్రభుత్వ విధానంలో దళితుల సంక్షేమం ఎంత అధ్వాన్నంగా ఉందో అర్థమవుతోంది. 2014 నుంచి 2019 వరకు దళితులకు 56,979కోట్లు కేటాయించగా నిజంగా ఖర్చుపెట్టింది 33,361కోట్లు మాత్రమే. గిరిజనులకు 33,623కోట్లు కేటాయించగా 14,202కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. బడ్జెట్‌లో ప్రతి శాఖ నుంచి 15శాతం దళితులకు, 6శాతం గిరిజనులకు కేటాయించిన నిధుల్ని వ్యయం చేయడానికి ప్రతి జిల్లాకు ఒక నోడల్ ఆఫీసర్‌ను పెట్టి అతని ద్వారా ఈ రెండు రంగాల అభివృద్ధికి ఖర్చు చేయాలి. కానీ ఇంతవరకూ నోడల్ ఆఫీసర్‌ను నియమించలేదు. 2019-20లో దళితులకు 12,400కోట్లు, గిరిజనులకు 7,185కోట్లు కేటాయింపు చూపారు. వీరికి విద్య, వైద్యం, ఇండ్లు, తాగునీరు కల్పించడం వంటి వాటికి ప్రాధాన్యతలు ఇవ్వడం ద్వారా మాత్రమే అభివృద్ధి కాగలరు.

కేజీ నుంచి పీజీ విద్య చెప్పినప్పటికీ రాష్ట్రంలో 66.54శాతం అక్షరాస్యత మించడంలేదు. మొత్తం 3.50కోట్ల ప్రజలలో, 1.44కోట్ల మందికి అక్షర జ్ఞానం లేదు. విద్య గురించి విస్తృత ప్రచారం చేస్తున్న ప్రభుత్వం విద్యారంగానికి కేటాయించిన నిధులలో 2019-20లో 2,320 కోట్లు

తగ్గించింది. 2014 నుంచి ఈ తగ్గింపు కొనసాగుతున్నది. రాష్ట్రంలో ఇండ్లు లేని కుటుంబమే లేకుండా చేస్తానని చెప్పిన ప్రభుత్వం 2.80లక్షల డబుల్ బెడ్రూం ఇండ్లను మంజూరు చేసి ఆరేండ్లలో 1.23లక్షల ఇండ్లు మాత్రమే పూర్తిచేశారు. 55వేల ఇండ్లు నిర్మాణం ఇంకా సాగుతూనే ఉంది. మిగిలినవి ప్రారంభించనే లేదు. దళితులకు 3ఎకరాల భూపంపిణీ కింద 2019-20 నాటికి 585కోట్లు ఖర్చు చేసి 5,376మందికి 13,404 ఎకరాలు పంపిణీ చేసింది. రాష్ట్రంలో 3కోట్ల మంది భూమిలేని దళితులుండగా 5వేల మందికి మాత్రమే భూపంపిణీ జరిగింది. ఇప్పటికీ చట్టవిరుద్ధంగా భూములు ఆక్రమించినవారు, భూములు కలిగిఉన్నవారి వద్దనుంచి 5లక్షల ఎకరాల వరకు పేదలకు పంపిణీ చేయవచ్చు. కానీ ప్రభుత్వం అందుకు సిద్ధంగా లేదు. మన ఊరు-మన ప్రణాళిక కింద పంచాయతీలలో 20 వేల కోట్లు, మండలాలలో 12 వేల కోట్లు, జిల్లాలో 32 వేల కోట్లతో పనులను చేపట్టి పూర్తిచేస్తామన్న పథకం ప్రారంభదశలోనే నిలిచిపోయింది. గ్రామాల అభివృద్ధి జరగకుండా రాష్ట్రం అభివృద్ధి కాదన్న వాస్తవాన్ని ప్రభుత్వం గుర్తించాలి. ప్రజలను మరింత దివాళా తీయించడానికి, ప్రభుత్వానికి ఆదాయం రాబట్టుకోవడానికి మద్యం అమ్మకాలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నారు. ఆర్థికంగాను, శారీరకంగాను ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. వార్షిక ఆదాయం 500కోట్ల నుంచి నేడు 30వేల కోట్లకు పెంచుకోవడం జరిగింది. రిజిస్ట్రేషన్ ఛార్జీలు కూడా విపరీతంగా పెంచేశారు. పై విధానాల వల్ల ఆశించిన బంగారు తెలంగాణ సాధ్యం కాదని ప్రభుత్వం గుర్తించాలి. కనీసం రానున్న బడ్జెట్‌ను రాష్ట్రాభివృద్ధికి తోడ్పడే విధంగా రూపొందించాలి. ప్రతి మండల కేంద్రంలో కనీసం 50పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేసి వైద్య సౌకర్యం కల్పించాలి. గ్రామీణ ప్రాంతాలలో, ముఖ్యంగా మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి వారిని చైతన్యపంతులను చేయడంతోపాటు ఉచిత వైద్యం చెయ్యాలి. కల్లీలను నిషేధించడానికి ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. కల్లీల వల్ల ప్రజల ఆరోగ్యంతో పాటు వ్యవసాయ ఉత్పత్తులు కూడా దెబ్బతింటున్నాయి. రాష్ట్రంలో సాగుకు యోగ్యమైన 163లక్షల ఎకరాల భూమిని సాగుచేసే విధంగా వ్యవసాయ శాఖ ప్రణాళికను రూపొందించాలి. సాగుభూమిని సాగేతర భూమిగా మార్చుకుండా చట్టం రూపొందించాలి. అలాగే నాణ్యమైన వ్యవసాయ ఉపకరణాలు రైతులకు అందుబాటులో ఉంచాలి. భూసార పరీక్షలు జరిపి ఎరువులు వాడే విధానాన్ని ప్రోత్సహించాలి. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ప్రతి జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటు చెయ్యాలి. పత్తి, చెరుకు, పసుపు పరిశోధనా కేంద్రాలను స్థాపించి ఆ పరిశోధనల ద్వారా రైతులకు విజ్ఞానాన్ని అందించి ఉత్పాదకత పెంచాలి. వ్యవసాయంలో గ్రీన్‌హౌస్ పద్ధతి ప్రవేశపెట్టాలి. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు పూర్తి పరిహారం చెల్లించాలి. విద్యా, వైద్య రంగాలకు ప్రస్తుత కేటాయింపులపై రెట్టింపు శాతం పెంచాలి. ఒప్పంద కార్మికులను పర్మినెంటుగా ఆమోదించి కనీస వేతనం నెలకు రూ.21 వేలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి. రైతులు మార్కెట్ దోపిడీకి గురికాకుండా సివిల్ సప్లైస్, మార్కెటింగ్ సంస్థలను రంగంలోకి తెచ్చి మార్కెట్ జోక్యం పథకం ద్వారా సరుకులు కొనుగోలు చేయాలి. అక్రమ భూములు కలిగిఉన్నవారి నుంచి ఆ భూములను తీసుకుని దళితులకు పంపిణీ చేయాలి. ఇల్లు లేని వారి గణాంకాలు సేకరించి ఒక ఏడాదిలో ఇండ్ల నిర్మాణం పూర్తి చెయ్యాలి. తాగునీటి వసతి అందరికీ కల్పించాలి. అందుకనుగుణంగా సంక్షేమ పథకాలకు కేటాయింపులు చేస్తూనే ఉత్పత్తి రంగానికి ప్రాధాన్యత ఇచ్చి బడ్జెట్ కేటాయింపులు చేయాలి. ప్రస్తుతం ఇరిగేషన్ పేరుతో జరుగుతున్న వక్రీకరణలను సరిచేసుకుని ఇప్పటికే 70శాతం పూర్తయిన ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేసి వాటి ద్వారా ఉత్పత్తిని పెంచే ఏర్పాటు చేయాలి. పంట కాల్వలు తీయకుండా ప్రాజెక్టు పనులు పూర్తి కావు. నీటిని సద్వినియోగం చేసే విధంగా ఇరిగేషన్ శాఖను పునఃనిర్మించాలి. మేజర్ ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్‌ల మధ్య సత్సంబంధాలను కొనసాగించి ప్రాజెక్టుల నీటి ద్వారా చెరువులు నింపాలి. ప్రతి మండల కేంద్రంలో పురుషులకు, మహిళలకు కనీసం జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి. శాఖలకు వచ్చే గ్రాంట్లను అభివృద్ధికి మాత్రమే వినియో గించాలి. ఆ విధంగా బడ్జెట్ రూపకల్పన ద్వారా మాత్రమే రాష్ట్రం ఉత్పత్తి రంగంలో అభివృద్ధి అవుతుంది.

సెల్: 9490098666

మెయిల్ @ నవతెలంగాణ

సంక్షేమం ముఖ్యం..



ఎం. దామోదర్

మనదేశానికి రాజ్యాంగమే మూలస్తంభం. స్వాతంత్ర్య లక్ష్యాలు, ఫలాలు, రాజ్యాంగ ఆశయాలు, సంక్షేమ రాజ్య ఆకాంక్షలు నెరవేరి సుస్థిరాభివృద్ధి సాధించాలంటే రాజ్యాంగబద్ధ పాలన సాగాల్సి ఉంది. సంపద సమంగా పంచబడినప్పుడే ఆర్థిక అసమానతలు తొలగిపోయి, శ్రేయోరాజ్యంగా వర్ధిల్లుతుంది. ఏడుదశాబ్దాల గణతంత్ర రాజ్యంలో పేదరికం, ఆకలి, అనారోగ్యాల పీడ విరగడైందా! సమస్యలు లేని సమ్మిళిత అభివృద్ధి సాధ్యమైందా! అన్న ప్రశ్నలకు సమాధానం లేదు. ముమ్మాటికి కాలేదనే ప్రభుత్వం ఏర్పరిచిన నిటి అయోగ్ సమాధానం చెపుతుంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి మొత్తం జనాభా కంటే అధికంగా నేటి భారతదేశంలో బీదలున్నారన్న గణాంకాలను చూస్తూంటే విస్మయానికి గురిచేస్తోంది. ఏడు దశాబ్దాలుగా పరిమితమైన అధికార గణాల, కుటుంబ, బంధుప్రీతీ, రాజకీయ వ్యవస్థలో అవినీతి, అవలక్షణాల, పాపం దేశాభివృద్ధికి పెనుశాపంగా మారిందనడంలో సందేహమే వద్దు. ఇండియా ధనిక దేశమే గానీ, భారతీయులే నిరుపేదలు అన్న నానుడి దశాబ్దాలుగా వాడుకలో ఉంది. రాజ్యాంగ అమలులో విఘాతం జరుగుతున్న వేళ ఇంకా ఇలాగే కొనసాగినా ఆశ్చర్యపడాల్సిన పనిలేదు. ఆర్థిక అసమానతలు ప్రగతికి గుదిబండగా ఉన్నాయనే అనేక విశ్లేషణలే ఇందుకు తార్కాణం. పెరిగిన జాతి సంపదలో 73శాతం దేశంలోని ఒక్క శాతంగా ఉన్న కుబేరుల చెంతకే చేరింది. ఇది నగ్న సత్యం. మరోపక్క అగ్రరాజ్యాలను శక్తిమంతం, సుసంపన్నులను చేయడంలో భారతీయ శాస్త్రవేత్తలు, ఇంజనీర్ల పాత్ర గణనీయంగా ఉంది. అలాంటి అనుకూల వాతావరణం కల్పిస్తే భారతీయ మేధావులు వారి మేధో వికాసంతో అద్భుతాలు సృష్టించగలరు. మనదేశ ప్రవాస శాస్త్రవేత్తలను తిరిగి మనదేశానికి రప్పించాలి. వారికి సౌకర్యాలు కల్పించి దేశ అభివృద్ధికి బాటలు వేయాలి. ఎంత చదువుకు అంత నిరుద్యోగిత వెక్కిరిస్తోంది. వారి చిక్కులు పరిష్కరించటానికి యువతకు శతకోటి మార్గాలు చూపి బాగుచేయాలి. యువజనం నడుంకడితే భారతావని తలరాత మార్చగలరనే సత్యాన్ని మరువరాదు. అర్ధరాత్రి మగువ ఒంటరిగా నడవగల్గితే అదే స్వాతంత్ర్యం అన్నారు మహాత్మా గాంధి. కాని నేడు మగువ కాదు కదా! మాన్యులే బాట నడవరు. పూట గడవదు. పట్టపగలే భద్రత లేకుండా ఇలా ఉంది మన సమాజం. ఆ మధ్య "నిర్భయ" నుంచి మొన్న దిశ వరకు ఆడవాళ్లపై ఆకృత్యాలు చేస్తూ మృగాళ్లలా వ్యవహరిస్తున్న తీరు భారతజాతికి తలవంపు తెచ్చి పెడుతున్నది. నిర్భయ చట్టం ఆ తర్వాత పోక్సోలాంటి ఎన్ని కఠిన చట్టాలు వచ్చినా ఆడవారికి భద్రత కల్పించలేక పోతున్నారు.

"రాజ్యాంగ బద్ధంగా పాలన జరపాల్సిన పాలకులు వారి స్వార్థ ప్రయోజనాల కోసం రాజ్యాంగ మౌలిక విలువలకు విఘాతం కల్గిస్తూ పాలనను సాగిస్తున్నారు. ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థ, సీబీఐ నాలుగో స్తంభమైన ప్రజల పక్షాన నిలవాల్సిన పత్రికలు ఇలాంటి వాటికి రాజ్యాంగ నిర్మాత డా॥ అంబేద్కర్ స్వయం ప్రతిపత్తిని, విశిష్టాధికారాలను కల్పించారు. చాపకింద నీరులా వీటిలోనికి పాలకపక్షాలు, అధికారాన్ని అడ్డుపెట్టుకొని జోక్యం చేసుకుంటూ "రాజ్యాంగాని"కి దాని మౌలిక విలువలకు విఘాతం కల్గిస్తున్నారు. ప్రజల హక్కులను హరిస్తున్నారు. ఇందుకు ఈ మధ్య జరిగిన అనేక సంఘటనలే నిదర్శనం. న్యాయమూర్తులే పత్రికలకెక్కడం, పత్రికా స్వేచ్ఛ, కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లడం, పాలకవర్గాలే పత్రికలు, మీడియా చానళ్లను పెట్టడం వారికి అనుకూలంగా బాకాలూదడం చూస్తూనే ఉన్నాం. ఎన్నికల సంఘానికి ఉన్న నామమాత్రపు అధికారాలతో కట్టడిచేయలేక ఉత్సవ విగ్రహంగా మారిందా! నేడు జరుగుతున్న ఎన్నికల్లో "ధన ప్రవాహం" చూస్తుంటే విస్మయం కలుగుతోంది. ఎన్నికల హామీలపై చట్టం తేవాల్సి ఉంది. ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు గడిచిన ఐదేండ్లగా దేశంలో లక్షల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నట్టు తేలింది. ఇదంతా నల్లధనమే,

భారత రాజ్యాంగానికి ఏడు దశాబ్దాల ఉత్సవాలు జరుపుకుంటున్న వేళ ఓ విశ్లేషణ.. మనదేశానికి రాజ్యాంగమే మూలస్తంభం. ప్రజా శ్రేయస్సుకు అదే రక్షణ కవచం లాంటిది. ఆకాంక్షలు నెరవేరి మనదేశంలో పౌరసమాజం సుఖంగా జీవిస్తున్నారా అంటే లేదు.. అని ఒప్పుకోకతప్పదు. రోజురోజుకూ క్షీణిస్తున్న నైతిక విలువలు పెరుగుతున్న సంకుచిత తత్వం, ప్రాంతీయ, భాషా మతోన్మాదులు, అవకాశవాద, నేరపూరిత రాజకీయాలు, ఆర్థిక సామాజిక అసమానతలు చూస్తుంటే ఇది గాంధీజీ కలలుగన్న దేశమేనా! అంబేద్కర్ ఆశయాలు కలగానే మిగిలాయి అంటే? పాలన బాధ్యతల నిర్వహణలో పక్షాలన్నీ విఫలమవడమే ప్రధాన కారణం. తమ వైఫల్యాలకు పాలక వర్గాలు రాజ్యాంగం వైపు వేలెత్తి చూపిస్తున్నాయి. సమగ్రత, సమానత, ప్రగతికితోడు రాజ్యాంగ విలువలను కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ప్రస్తుతం దేశంలో పౌరసత్వ సవరణ చట్టం వివాదాస్

ఇంటర్ ఒకేషనల్ విద్యార్థులకు అప్రెంటిస్‌షిప్

- కమిషనర్ సయ్యద్ ఉమర్ జలీల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్మీడియెట్ ఒకేషనల్ విద్యార్థులకు అప్రెంటిస్‌షిప్ సౌకర్యం కల్పిస్తున్నామని ఇంటర్ బోర్డు కార్యదర్శి సయ్యద్ ఉమర్ జలీల్ చెప్పారు. ఇంటర్ విద్యాశాఖ, రీజినల్ డైరెక్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (ఆర్‌డిఎస్‌డీఈ)సంయుక్త సమావేశం బుధవారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా జలీల్ మాట్లాడుతూ ఇంటర్ ఒకేషనల్ పాసైన విద్యార్థులకు స్టైపండ్ నెలకు రూ.7 వేలు, 25 శాతం లేదా రూ.1,500 ఏది తక్కువైతే అది ఆ సంస్థ చెల్లిస్తుందన్నారు. విద్యార్థులకు అప్రెంటిస్‌షిప్ సౌకర్యం కల్పించేందుకు ఆస్పత్రుల యాజమాన్యాలు, ఆర్‌డిఎస్‌డీఈ అంగీకరించారని చెప్పారు. ఆస్పత్రులు, నర్సింగ్‌హోంలలో ఒకేషనల్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ఏడాదిపాటు అప్రెంటిస్‌షిప్ సౌకర్యం కల్పించాలని యాజమాన్యాలను కోరారు.

అమరావతే ఏపీకి శాశ్వత రాజధాని

- మూడు రాజధానులకి కేంద్ర ప్రభుత్వ సమ్మతి లేదు
- కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్‌తో పవన్‌కళ్యాణ్ భేటీ

నవ తెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధాని అమరావతినే అని, రాష్ట్ర రాజధాని ఎక్కడికి మారదని జనసేన అధినేత, ప్రముఖ సినీ నటుడు పవన్ కల్యాణ్ అన్నారు. ఐదు కోట్ల ప్రజలు, రైతులకు తాము ఈ విషయాన్ని ఉద్ఘాటిస్తున్నానన్నారు. ఏపీలో ప్రభుత్వాలు మారినా పనితీరు మారడం లేదని అభిప్రాయపడ్డారు. బుధవారం ఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్, బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధినేత కన్నా లక్ష్మీనారాయణ, ఎంపీ జీవీఎల్ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. సమావేశం అనంతరం పవన్ మీడియాతో మాట్లాడారు. ఏపీకి సంబంధించిన కీలక అంశాలతో పాటూ... రాజధాని మార్పుపై సుదీర్ఘంగా మంత్రి సీతారామన్‌తో చర్చించినట్టు వివరించారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం ముందునుంచి పూర్తి సహకారాన్ని అందిస్తోందని పవన్ చెప్పారు. వైజాగ్‌లో రిపబ్లిక్ డే పరేడ్ కోసం వేసిన టెంట్లను మార్చేందుకే ఇబ్బందులు పడ్డారని, రాజధాని మార్పు అంత సులభం కాదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, సహకారం విషయంలో రాష్ట్ర ప్రభుత్వ తీరు సరిగా లేదని కన్నా లక్ష్మీ నారాయణ ఆరోపించారు. రాజధాని అభివృద్ధికి వరల్డ్ బ్యాంక్ నిధులు ఇస్తానని చెప్పినా...కక్ష సాధింపు చర్యలతో రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఆరోపించారు. ఈ భేటీలో బీజేపీ నేతలు సునీల్ దేవ్ ధర్, పురందేశ్వరి, జనసేన నేత నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు.

తొలి సమన్వయ భేటీ ఢిల్లీలోనే..

బీజేపీ, జనసేన పార్టీల తొలి సమన్వయ భేటీ బుధవారం ఢిల్లీలోని రాజ్యసభ సభ్యులు జీవీఎల్ ఇంటిలో జరిగింది. ఈ సమావేశంలో పవన్ కల్యాణ్, కన్నా లక్ష్మీనారాయణ, ఇరు పార్టీల ముఖ్య నేతలు పాల్గొన్నారు. బీజేపీలో జనసేన విలీనం అనే అంశం చర్చకు రాలేదని నేతలు వివరించారు. సమస్యలపై రెండు పార్టీలు కలిసి పోరాడాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. గురువారం బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపినడ్డాతో సమన్వయ కమిటీ బృందం భేటీ కానుంది.

గెలుపెవరిది..?

(మొదటిపేజీ తరువాయి)

సీపీఐ(ఎం), కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకోగా వాడపల్లి ఎస్సై వారిపై దాడికి దిగారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్ చేరుకుని ధర్నా చేపట్టారు. 30వ వార్డు బంగారుగడ్డలో ఒకే ఇంటి నెంబర్‌పై 25 మంది ఓట్లు నమోదుకావడంతో ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి ఓటువేయిస్తున్నారని వాగ్వాదం జరిగింది. నల్లగొండ 33వ వార్డులో పురుషుని బదులు మహిళా స్లిప్ తీసుకొని ఓటు వేసేందుకు వచ్చిన కాంగ్రెస్ నేతను పలువురు అడ్డుకుని పంపించేశారు. హాలియాలోని 12వ వార్డులో ఒకరికి బదులు మరొకరు ఓటు వేశారు. తమకు వ్యతిరేకంగా ఎలా పోటీ చేస్తావంటూ టీఆర్ఎస్‌కు చెందిన కొందరు కార్యకర్తలు మిర్యాలగూడ 9వ వార్డు నుంచి పోటీచేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి లావూరి సరోజన భర్తపై దాడిచేశారు.

నిజామాబాద్‌లోని మాలపల్లి పోలింగ్ కేంద్రం వద్ద అనుమానస్పదంగా కనిపించిన పది మంది ముస్లిం మహిళలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నకిలీ ఓట్లు వేసేందుకు డిచ్‌పల్లి నుంచి వచ్చినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. బోధన్ మున్సిపాలిటీలోని 32వ వార్డులో పలువురు దొంగ ఓట్లు వేస్తున్నారని, ఆధార్‌కార్డు పరిశీలించాలని టీఆర్ఎస్ అభ్యర్థి ఇమ్రాన్ షరీఫ్ పేర్కొనడంపై కాంగ్రెస్ అభ్యర్థి ఇలియాస్ అలీ దాడి చేశాడు. ముక్కు, చేతి వేళ్ల కొరకడంతో తీవ్రంగా రక్తం కారింది. ఆర్మూర్‌లో 4, 21 పోలింగ్ కేంద్రాల వద్ద ఉద్రిక్తత నెలకొంది. నిబంధనలకు విరుద్ధంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఆయా పార్టీల నాయకులు గూమిగూడటంతో పోలీసులు లాఠీచార్జితో చెదరగొట్టారు. 30వ వార్డులో దొంగ ఓట్లు వేస్తున్నారని స్వతంత్ర అభ్యర్థి పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. బాన్సువాడలో 3వార్డులో స్పీకర్ పోచారం శ్రీనివాసర్‌రెడ్డి కుమారుడు భాస్కర్‌రెడ్డి పోలింగ్ సరళిని పర్యవేక్షించేందుకు ఎన్నికల కేంద్రానికి రావడం కొంత ఉద్రిక్తత సృష్టించింది.

జగిత్యాల, రాయికల్ ప్రాంతాల్లో టీఆర్ఎస్, కాంగ్రెస్, నాయకులకు మధ్య ఘర్షణ జరిగింది. పెద్దపల్లి జిల్లా 19వ వార్డులో లాఠీచార్జి చేశారు. మెదక్ జిల్లా నర్సాపూర్‌లో టీఆర్ఎస్, ఇండిపెండెంట్ అభ్యర్థుల వర్గీయుల మధ్య ఘర్షణ జరిగింది. సంగారెడ్డిలోని 23వ వార్డులో టీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు వెంకటేశ్వర్లుపై కాంగ్రెస్ నాయకుడు దాడి చేశాడని ఇరు పార్టీల నాయకులు తోసుకోవడంతో స్వల్ప గాయాలయాయి. జోగులాంబ గద్వాల మున్సిపల్‌లో ఎంఐఎం, కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ జరిగింది. నాగర్‌కర్నూల్ మున్సిపల్ ఆరో వార్డులో టీఆర్ఎస్ నాయకులు, రెబెల్స్ మధ్య స్వల్ప ఘర్షణ జరిగింది.

యథేచ్ఛగా డబ్బు పంపిణీ

ఖమ్మం జిల్లా సత్తుపల్లి 14వ వార్డులో టీఆర్ఎస్ అభ్యర్థి గుండ్ర రాఘవేంద్ర తరపున ఆ పార్టీ కార్యకర్త వెనిగల్ల గోపీ డబ్బులు పంపిణీ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు 9వ వార్డులో టీఆర్ఎస్ నాయకుడు ఓటర్లకు డబ్బు

పంపిణీ చేస్తున్నట్టు ఎన్‌డీ నాయకుడు ఆవునూరి మధు గుర్తించాడు. పోలీసులు పట్టించుకోవడం లేదని ఆందోళనకు దిగడంతో లాఠీచార్జి చేసి చెదరగొట్టారు. ఆలేరులోని 4వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి తరపున ఓ ఆటో డ్రైవర్ డబ్బులు పంపిణీ చేస్తుండగా స్థానికులు పట్టుకున్నారు. చిట్యాలలోని 7వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గంటెపాక స్వామి సతీమణి డబ్బులు పంపిణీ చేస్తుండగా 9వేలు పట్టుకున్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని విద్యానగర్‌లో ఓ పార్టీకి చెందిన కార్యకర్తలు ఓటర్లకు కరచాలనం చేస్తున్నట్టు చేసి చేతులో రూ.500 నోట్లు పెట్టారు. 11వార్డు రాంనగర్‌లో ఓటరుకు బీజేపీ అభ్యర్థి సంజయ్ తమ పార్టీకి ఓటేయాలని చెబుతుండగా టీఆర్ఎస్ కార్యకర్త అన్వర్ అతనిపై కర్రతో దాడి చేయడంతో కొంత ఉద్రిక్తత చోటు చేసుకుంది.

జల్‌పల్లిలో నకిలీ ఐడీ కార్డులతో..

దుండిగల్ మున్సిపాలిటీలో టీఆర్ఎస్ నాయకులు ఓటర్లకు డబ్బులు పంచుతుండగా వారి నుంచి రూ.50వేలు లాక్కొని పోలీసులకు అప్పగించారు. మీర్‌పేట్ 37 వార్డులో బీజేపీ, టీఆర్ఎస్ మధ్య స్వల్ప ఘర్షణ నెలకొన్నది. 32వార్డులో బీజేపీ నాయకులు దొంగ ఓట్లు వేయించేందుకు ప్రయత్నం చేయగా గమనించి నలుగురిని పోలీసులకు అప్పగించారు. 29 వార్డులో బీజేపీ నాయకులు ముగ్గురు కాలేజీ విద్యార్థులతో ఓట్లు వేయించేందుకు ప్రయత్నం చేశారు. బోడుప్పల్ కార్పొరేషన్ 6వ డివిజన్ పరిధిలో శ్రీనివాస్‌రెడ్డి డబ్బులు పంచుతున్నాడని అనుమానించిన టీఆర్ఎస్ అభ్యర్థి జడిగే రమేష్ యాదవ్ దాడికి పాల్పడాడు. జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుంటవార్డులోని 79 పోలింగ్ కేంద్రాల్లో నకిలీ ఐడీ కార్డులు సృష్టించి ఓట్లు వేయడానికి వచ్చిన 11మందిని ఎన్నికల అధికారులు పట్టుకున్నారు. బండంగ్‌పేట్ 14వ డివిజన్‌లో డబ్బులు పంచుతున్నారని టీఆర్ఎస్, రెబెల్ అభ్యర్థి మధ్య గొడవ జరిగింది.

పోలీసులపై నిజామాబాద్ ఎంపీ చిందులు

నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో పలుచోట్ల టీఆర్ఎస్‌కు, కాంగ్రెస్, బీజేపీకి మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. కార్పొరేషన్‌లోని 41వ డివిజన్‌లో టీఆర్ఎస్ అభ్యర్థి, నేతలు డబ్బులు పంచుతున్నారంటూ బీజేపీ కార్యకర్తలు ధర్నాకు దిగారు. పోలీసులు లాఠీచార్జి చేసి కార్యకర్తలను చెదరగొట్టారు. 'టీఆర్ఎస్ ఏజెంట్లను పోలీసులుగా నియమించారు. చేతకాని డిపార్ట్‌మెంట్ అయ్యింది. మా అభ్యర్థిని ఎలా అరెస్టు చేస్తారు? మర్డర్ చేసిండా' అంటూ ఎంపీ అరవింద్ వారితో ఘర్షణకు దిగారు. లాఠీచార్జి చేసిన మూడో టౌన్ ఎస్‌ఐని ఎంపీ దూషించారు. 'ఆ ఎస్సై చిల్లరగాడు. సిగ్గులేని డిపార్ట్‌మెంట్ తయారయ్యింది. మహిళలను కొట్టేందుకు సిగ్గుండాలి. వాడ్ని(ఎస్సై) చావకొడతాం' అన్నారు. పోలీసులు యూనిఫామ్‌లు తీసి టీఆర్ఎస్ కండువాలు కప్పుకోవాలన్నారు.

ఓటు వినియోగించుకున్న 34,95,322 మంది

మున్సిపల్ ఎన్నికల్లో 34,95,322 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. బుధవారం రాత్రి రాష్ట్ర ఎన్నికల సంఘం పోలింగ్ వివరాలను ప్రకటించింది. మొత్తం 3052 వార్డులకు గాను 2971లలో పోలింగ్ జరిగిన సంగతి తెలిసిందే. మొత్తం ఓటర్లు 49,75,093 ఉన్నారు. వీరిలో పురుషులు 24,90,316 మంది ఉండగా 17,13,291 మంది, మహిళలు 24,84,454 మందికిగాను 17,37,714 మంది ఓటు వినియోగించుకున్నారు. ఇతరులు 323 మంది ఉండగా 27 మంది ఓటు వేశారు.

71.41 శాతం పోలింగ్

(మొదటిపేజీ తరువాయి)

ఓటింగ్ నమోదు కాగా, ఔటర్ రింగ్‌రోడ్ పరిధిలో ఉన్న మూడింటిలో 50 శాతం కంటేతక్కువ నమోదైంది. ఇక తొమ్మిది కార్పొరేషన్‌లలో అత్యధికంగా రామగుండంలో 67.66 శాతం పోలింగ్ నమోదు కాగా బోడుప్పల్‌లో 64.67 శాతం, ఫీర్జాదిగూడలో 64.31 శాతం, బడంగ్‌పేట్ 63.87 శాతం, నిజామాబాద్‌లో 61.12 శాతం, బండ్లగూడ జాగీర్‌లో 56.06 శాతం, మీర్‌పేటలో 51.78 శాతం, జవహర్‌నగర్‌లో 50.02 శాతం, నిజాంపేటలో 39.65 శాతం నమోదైంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఓటింగ్‌కు భిన్నంగా మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొనేందుకు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. తమ ప్రాంతాలలో మంత్రులు, ఎంఎల్ఎలు సైతం పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిహెఎంసి పరిధిలోని డబీర్‌పుర డివిజన్ ఉపఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు రిటర్నింగ్ అధికారి కె.అనిల్ కుమార్ తెలిపారు. మొత్తం 27.31 శాతం పోలింగ్ నమోదు అయినట్లు తెలిపారు. మొత్తం 50,155 మంది ఓటర్లలో కేవలం 13,699 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

1.పోచంపల్లి - 95.13	66.ఆత్మకూరు - 77.89
2.చందూరు -91.33	67.బాన్సువాడ -77.07
3.యాదరిగిగుట్ట -90.69	68.కొడంగల్ - 77.04
4.చౌటుప్పల్ - 90.61	69.నాగర్ కర్నూల్ - 76.89
5.ఆలభట్ల - 90.27	70.కొత్తగూడెం - 76.47
6.చిట్యాల - 89.75	71.ధర్మపురి - 76.36
7.మోత్కూరు - 89.66	72.పెద్దపల్లి - 76.22
8.రామాయంపేట - 88.97	73.రాయికల్ - 76.02
9.తిరుమలగిరి - 88.77	74.చెన్నూరు - 75.80
10.వర్ధన్నపేట - 88.63	75.ఖానాపూర్ - 75.79
11.హాలియా - 88.14	76.కొస్గి -75.78
12.ఐజా - 87.06	77.మహబూబ్ నగర్ - 75.68
13.ఆలేర్ - 86.69	78.నార్సింగి - 75.61
14.వైరా - 86.46	79.పెద్దఅంబర్ పేట్ - 75.34
15.హుజూర్ నగర్ - 86.39	80.నారాయణపేట్ - 74.93
16.భూత్పూర్ - 86.12	81.మక్తల్ - 74.24
17.ఆమన్ గల్ - 85.76	82.గద్వాల - 74.10
18.ఆందోల్ -జోగిపేట - 84.26	83.వికారాబాద్ - 74.00
19.నర్సంపేట్ - 84.25	84.శంకర్ పల్లి - 73.78
20.వడ్డేపల్లి -84.24	85.పరిగి - 73.63
21.హుస్నాబాద్ - 84.16	86.కైతాన్ పల్లి - 73.02
22.భువనగిరి - 84.03	87.వనపర్తి - 72.96
23.సుల్తానాబాద్ -83.29	88.ఇల్లందు -72.91
24.డోర్నకల్ - 83.20	89.నారాయణ్ ఖేడ్ - 72.78
25.దేవరకొండ - 83.10	90.తొర్రూరు - 72.55
26.తెల్లాపూర్ - 83.10	91.తాండూరు - 72.49
27.మరిపెడ - 82.88	92.ఆర్మూర్ - 72.40
28.తూప్రాన్ - 82.80	93.బోధన్ - 72.32
29.దుబ్బాక -82.57	94.కోరుట్ల -72.30
30.మధిర -82.53	95.సంగారెడ్డి - 72.13
31.తుక్కుగూడ - 82.53	96.జగిత్యాల - 72.02
32.కోదాడ - 82.52	97.తూంకుంట - 71.82
33.పెబ్బేర్ - 82.51	98.భీంగల్ - 71.80
34.సూర్యాపేట - 82.50	99.గుండ్లపోచంపల్లి - 70.79
35.హుజూరాబాద్ - 82.49	100.పోచారం - 70.59
36.పరకాల - 81.90	101.ఘట్‌కేసర్ - 70.19
37.చొప్పదండి - 81.82	102.ఆదిలాబాద్ - 69.95
38.సిరిసిల్ల - 81.78	103.మెట్ పల్లి - 69.53
39.చేర్యాల - 81.53	104.కాగజ్ నగర్ - 68.95
40.తుర్కయంజాల్ - 81.43	105.దుండిగల్ - 68.81
41.కొల్లాపూర్ - 81.37	106.మేడ్చల్ - 67.90
42.సత్తుపల్లి - 81.10	107.రామగుండం - 67.66
43.కల్వకుర్తి -81.01	108.కామారెడ్డి - 67.53
44.వేములవాడ - 80.69	109.మంచిర్యాల - 67.14
45.అమరచింత - 80.69	110.బొల్లారం - 66.86
46.గజ్వేల్ - 80.49	111.కొంపల్లి - 66.03
47.ఎల్లారెడ్డి - 80.35	112.అమీన్ పూర్ - 65.30
48.మెదక్ - 80.26	113.నిర్మల్ - 65.28
49.అలంపూర్ - 80.02	114.భైంసా - 64.70
50.మంథని - 79.82	115.బోడుప్పల్ - 64.67
51.కొత్తపల్లి -79.74	116.పీర్జాదీగూడ - 64.31
52.జనగామ - 79.36	117.బడంగ్ పేట్ - 63.87
53.మిర్యాలగూడ - 79.31	118.నందికొండ - 63.74
54.శంషాబాద్ - 79.13	119.భూపాలపల్లి - 63.37
55.నేరెడుచర్ల - 79.01	120.నాస్పూర్ - 62.05
56.నర్సాపూర్ -78.94	121.నాగారం - 61.31
57.జమ్మికుంట - 78.89	122.నిజామాబాద్ - 61.12
58.ఇబ్రహీంపట్నం - 78.84	123.దమ్మాయిగూడ -61.04
59.షాద్ నగర్ - 78.45	124.బండ్లగూడ జాగీర్ - 56.06
60.సదాశివపేట - 78.27	125.మీర్ పేట్ - 51.78
61.మహబూబాబాద్ - 78.01	126.జవహర్ నగర్ - 50.02
62.బెల్లంపల్లి - 78.00	127.జల్ పల్లి - 46.91
63.కొత్తకోట - 77.96	128.మణికొండ -41.03
64.లక్సెట్టిపేట - 77.95	129.నిజాంపేట - 39.65
65.నల్గొండ - 77.90	

సంక్షోభం సుడిలో..!

ప్రయివేటును నమ్ముకుంటే.. మూడినట్టే. విశ్లేషకులు

- ప్రజాధనానికి తూట్లు
- ప్రభుత్వరంగ సంస్థల పునరుద్ధరణతో ప్రయోజనం

కొండూరి వీరయ్య

2008-12 మధ్య కాలంలో ద్రవ్య పెట్టుబడి సంక్షోభం ప్రపంచ పెట్టుబడిదారీ దేశాలను కుదిపేసింది. ఈ సంక్షోభ ప్రభావాలు నేటికీ వివిధ దేశాల్లో వివిధ రూపాల్లో వ్యక్తమవుతున్నాయి. అయినా అంత పెద్ద సంక్షోభం బారి నుంచి భారత ఆర్థిక వ్యవస్థ మిగిలిన దేశాల స్థాయిలో నష్ట పోలేదు. వర్తమాన దేశాల ఆర్థిక వ్యవస్థల్లో మెరుగ్గా నిలిచింది. దీనికి ప్రధాన కారణం ప్రభుత్వసంస్థలు నిర్వహించిన పాత్ర. దేశ ఆర్థికాభివృద్ధి రేటును ఎనిమిది శాతం వరకు తీసుకెళ్లటంలో ప్రభుత్వ రంగ సంస్థలే కీలక పాత్ర పోషించాయి. తాజాగా దేశం ఎదుర్కొంటున్న సంక్షోభం నుంచి బయటపడేందుకు కూడా ప్రభుత్వ రంగ సంస్థ పునరుద్ధరణ, బలోతం చేయటం ముఖ్యమైన ఆయుధంగా ఉపయోగించుకునే అవకాశం ప్రభుత్వం చేతిలో ఉంది. కానీ మోడీ ప్రభుత్వం దీనికి పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తోంది. ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మటానికి పూనుకుంది.

దేశంలో మోడీ పాలన కాలంలో ప్రభుత్వ రంగ సంస్థలు పెట్టే ప్రతి రూపాయి పెట్టుబడి మీద కేవలం 14 పైసలు మాత్రమే లాభం సంపాదించగలుగుతున్నాయి. దీన్నే అర్థశాస్త్రంలో రేట్ ఆఫ్ రిటర్న్ ఆన్ కేపిటల్ ఎంప్లాయిడ్ అంటారు. లాభార్జన రేటుగా మనం సాధారణ అర్థంలో చెప్పుకోవచ్చు. ఏ రంగంలోనైనా పెట్టుబడులు పెట్టాలా వద్దా అని నిర్ధారించుకునేందుకు ఇది ఓ ముఖ్యమైన ప్రమాణంగా ఉంటుంది. రేట్ ఆఫ్ రిటర్న్ ఎక్కువ వచ్చే రంగాల్లోనే ఎక్కువ పెట్టుబడులు పెడుతూ ఉంటాయి. కన్సల్టెన్సీ సంస్థలు కేపీఎంజీ, మెకిన్సీ, యర్నస్ట్ అండ్ యంగ్, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుబంధ విభాగం వంటి సంస్థలన్నీ చేసే పరిశోధనలు ఇవే.

కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నివేదిక ప్రకారం 2009లో ప్రభుత్వరంగ సంస్థల్లో ఈ లాభార్జనరేటు రూపాయికి 26 పైసలుగా ఉంటే 2018 నాటికి 14 పైసలకు పడిపోయింది. అంటే 2009లో ప్రభుత్వరంగ పరిశ్రమలు పెట్టే ప్రతి రూపాయి పెట్టుబడి మీద 26 పైసలు లాభం సాధిస్తే 2018లో 14 పైసల లాభంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఆర్థికవిధానాలకు 56 అంగుణాల ఛాతీ కలిగిన మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాల పర్యవసానం ఇది. 2009తో పోలిస్తే 2018లో ప్రభుత్వరంగ సంస్థలు ఏడుశాతం ఎక్కువగా పెట్టుబడులు పెట్టాయి. 2009లో 25 మొత్తం కేంద్ర ప్రభుత్వరంగ పరిశ్రమల మూలనిధుల్లో 25 శాతం నష్టాలు వస్తే 2018 నాటికి ఈ నష్టాలు 28 శాతానికి పెరిగాయి.

ప్రభుత్వం నేర్చుకోదగిన పాఠం ఒకటుంది. నేడు దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించే దిశగా తీసుకోవాల్సిన మొదటి చర్య ప్రభుత్వరంగ పరిశ్రమల్లో పెట్టుబడులు పెట్టం. దీనికి బదులుగా కేంద్ర ప్రభుత్వం గత నాలుగేళ్లల్లో బ్యాంకింగ్ రంగంలో పెట్టుబడులు పెడుతోంది. దీన్నే బ్యాంకుల రీకాపిటలైజేషన్ అంటున్నారు. ప్రభుత్వరంగ పరిశ్రమల్లో పెట్టుబడులు పెడితే ఉద్యోగులకు జీతాలు పెరుగుతాయి. ఆర్థిక వ్యవస్థలో కదలిక వస్తుంది. అనుబంధ పరిశ్రమలు అంతో ఇంతో పుంజుకునే అవకాశం ఉంది. ఈ అనుబంధ పరిశ్రమలు ప్రధానంగా మధ్య, చిన్న తరహా పరిశ్రమలే. దీనికి బదులు కేంద్రం ప్రజాధనాన్ని బ్యాంకుల్లో పోగుచేస్తోంది. అది కూడా పారుబకాయిలు ద్వారా వచ్చిన నష్టాన్ని పూడ్చుకోవటానికి ఈ నిధులను వినియోగిస్తుంది. దీనివలన ప్రధానంగా లబ్ధిపొందుతుంది బ్యాంకు రుణాలు ఎగ్గొట్టటానికి సిద్ధమైన బడా కార్పొరేట్లే. ఆర్థిక వ్యవస్థకు కావల్సిన ఇంధనం మోడీ విధానాల వలన ప్రైవేటు కార్పొరేట్ల మూలధనంగా మారుతోంది.

అంతేకాక ఈ దశలో ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటీకరించటం అంటే 14 లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ప్రయివేటు కంపెనీలకు అప్పగించటానికి ప్రభుత్వం సిద్ధం కావటమే. ఈ దశలో నష్టాలు నివారించటానికి కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థల్లో పెట్టుబడులు పెట్టి, పారుబకాయిలు వసూలు చేయటానికి ప్రాధాన్యత ఇవ్వాలి. లేనిపక్షంలో ఆర్థిక వ్యవస్థ కోలుకోవటం సమీప భవిష్యత్తులో సాధ్యం అయ్యే సూచనలు కనిపించటం లేదు.

కోతలే.. పెంచుడు లేదు

(మొదటిపేజీ తరువాయి)

శాఖల ముఖ్య కార్యదర్శులతోనూ సోమేశ్ భేటీ అయ్యారు. ఈ సమావేశాలు ఒక వారంపాటు కొనసాగే అవకాశాలున్నాయి. అనంతరం అన్ని డిపార్టుమెంట్ల నుంచి వచ్చిన ప్రతిపాదనలన్నింటినీ పరిశీలించి, క్రోడీకరించనున్నారు.

అంచనాలు తలకిందులు...

గతంతో పోలిస్తే శాఖలు తమ ప్రతిపాదనలను తక్కువగా (నిధులను తక్కువగా కోరటం) సమర్పించాలంటూ ప్రభుత్వం ఆదేశించటం వెనుక ఆర్థిక పరిస్థితే ప్రధాన కారణంగా కనిపిస్తున్నది. 2019-20 ఆర్థిక సంవత్సరంలో సర్కారు వేసుకున్న అంచనాలు.. తలకిందులయ్యాయి. దీంతో ఖజానా పరిస్థితి ఆందోళకరంగా మారింది. వస్తు సేవల పన్ను (జీఎస్టీ) రూపంలో రూ.31,186 కోట్లు వస్తాయని ప్రభుత్వం అంచనా వేసుకోగా.. గత నవంబరు నాటికి రూ.18,218 కోట్లు మాత్రమే సమకూరాయి. అమ్మకపు పన్ను ద్వారా రూ.21,972 కోట్లు వస్తాయని భావించగా.. రూ.12,367 కోట్లే వచ్చాయి. కేంద్ర పన్నుల నుంచి రాష్ట్ర వాటాగా రూ.14,348 కోట్లు దక్కుతాయని టీఆర్ఎస్ సర్కార్ లెక్కలేసుకోగా.. అందుకు భిన్నంగా రూ.7,427 కోట్లనే మోడీ ప్రభుత్వం విదిల్చింది. పన్నేతర ఆదాయం రూపంలో రూ.15,875 కోట్లు సమకూరుతాయని అంచనా వేసుకుంది. కానీ సదరు లెక్కలు తారుమారై రూ.2,736 కోట్లే ఖజానాకు సమకూరాయి. వాస్తవ పరిస్థితులు ఇలా ఉన్నాయి కాబట్టే.. ప్రతిపాదనలను తగ్గించి రూపొందించాలంటూ సర్కారు శాఖలను ఆదేశించింది. అయితే గత ఆరేండ్ల నుంచి ఈ సమస్య అన్ని శాఖలకు ఉన్నప్పటికీ పెద్దగా పట్టించుకోని టీఆర్ఎస్ ప్రభుత్వం.. ఈసారి దీనిపై ప్రధానంగా దృష్టి సారించటం గమనార్హం.

ఓటు చైతన్యం

కాలితో ఓటు వేస్తున్న ఆసిఫాబాద్-కుమురంభీం జిల్లా కాగజ్‌నగర్ పట్టణం సీతాపతిరోడ్డుకు చెందిన వికలాంగులు షేక్ జాకీర్‌పాషాను పలువురు అభినందిస్తున్నారు. ఓటు వృథా కాకుండా ప్రతి ఎన్నికల్లోనూ పాల్గొని ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తున్నాడు.

- నవతెలంగాణ-కాగజ్‌నగర్

ఆ మూడు నెలల్లోనే అధికం

(మొదటిపేజీ తరువాయి)

అమ్ముడయ్యాయి. ఇందులో 12,173 బాండ్లను (రూ. 6,108 కోట్లు) పలు రాజకీయ పార్టీలు ఇప్పటికే తిరిగి తీసుకొన్నాయి. కాగా, వీటిలో సాధా రణ ఎన్నికలు జరిగిన మూడు నెలల కాలంలోనే 8,498 బాండ్లను కార్పొ రేట్లు, ప్రయివేటు వ్యక్తులు కొనుగోలు చేయడం గమనార్హం. గతేడాది మార్చిలో రూ.1,364.69 కోట్లు (22.34 శాతం) విలువ చేసే బాండ్లు అమ్ముడవగా.. ఏప్రిల్‌లో రూ. 2,251 కోట్లు (36.86 శాతం), మే లో రూ.819 కోట్లు (13.41 శాతం) బాండ్లు అమ్ముడయ్యాయి. మరోవైపు దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో అత్యధికంగా బాండ్లు అమ్ముడుపోయాయి. ముంబయిలో రూ.1,879.96 కోట్లు (30.67 శాతం), కోల్‌కతాలో రూ. 1,440.33 కోట్లు (23.5 శాతం), న్యూఢిల్లీలో రూ.918.58 కోట్ల (15 శాతం) బాండ్లను పలువురు కొనుగోలుచేశారు. మొత్తంగా అమ్ముడైన బాండ్ల లో 5,624 (45.68 శాతం) ఒక కోటి రూపాయల విలువ కలిగినవి కాగా, 4,877 బాండ్లు (39.61 శాతం) రూ.10 లక్షల విలువ చేసేవని నివేదికలో పేర్కొన్నారు.

పోస్టులు 8వేలు.. అభ్యర్థులు 12లక్షలు

(మొదటిపేజీ తరువాయి)

కనీసం 45రోజుల సమయం పడుతుంది. దీంతో పరీక్షలను ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తుండగా, దీనిపై అభ్యర్థులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. పరీక్షలను ఒకే రోజున ఆన్‌లైన్‌లోనే నిర్వహించాలని కోరుతున్నారు. దీనిపై రాష్ట్ర హోంమంత్రి సతేజ్ పాటిల్ మాట్లాడుతూ.. ఆన్‌లైన్‌లో 45రోజుల పాటు పరీక్షలు నిర్వహించాల్సి వస్తే, 90సెట్ల ప్రశ్నా పత్రాలు తయారుచేయాల్సి ఉంటుందని తెలిపారు. కానీ, అభ్యర్థులు ఒకే

సెన్సెక్స్ ▼ 208	నిఫ్టీ ▼ 62	డాలరుకు రూపాయి విలువ	బంగారం (10.గ్రా)	వెండి (కేజీ)
41,115	12,106	70.95	రూ. 39,870	రూ. 46,140

కోడి గుడ్లు (వందకి)

హైదరాబాద్	392	విజయవాడ	380
ఒక్కగుడ్డుకు	4.70	చెన్నై	382
వరంగల్	381	ముంబయి	385

క్యాపిటలిజంతోనే ప్రజలకు కష్టాలు!

- ధనికులు మరింత సంపన్నులవుతున్నారు..
- వారి ప్రయోజనాలకే ఆయా ప్రభుత్వాల కృషి
- పేదల బతుకులు మాత్రం మారడం లేదు
- ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ప్రజాభిప్రాయమిది!
- భవిష్యత్తుపై ఆందోళనలో 15 దేశాల జనాభా: ప్రముఖ కన్సెల్టెన్సీ సంస్థ ఎడిల్‌మెన్ సర్వే వెల్లడి

నవతెలంగాణ, వాణిజ్య విభాగం: ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారు వ్యవస్థపై ప్రజల్లో అసంతృప్తి అంతకంతకు పెరుగుతూ వస్తోంది. పెట్టుబడిదారు (క్యాపిటలిజం) విధానం వల్ల ప్రపంచ వ్యాప్తంగా సంపన్నులు రోజురోజుకు మరింత కుబేరులుగా మారుతుంటే.. మరోవైపు సామాన్యులు, దిగువ మధ్య తరుగతి ప్రజలు బతుకుబండిని లాగేంచేందుకే నానాయాతన పడుతున్నారని తాజాగా వెలువడిన నివేదిక ఒకటి తెలిపింది. ప్రముఖ ఆర్థిక కన్సెల్టెన్సీ సంస్థ ఎడిల్‌మెన్ నిర్వహించిన ఒక సర్వేలో అత్యధిక మంది ప్రజలు పెట్టుబడిదారు విధానాల పట్ల తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రముఖంగా నిలుస్తున్న 26 ప్రధాన ఆర్థిక వ్యవస్థలలోని (దేశాల్లోని) వివిధ వర్గాల ప్రజల అభిప్రాయాలను క్రోడికరిస్తూ ఎడిల్‌మెన్ నిర్వహించిన సర్వేలో పలు ఆశ్చర్యకరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి ఉన్న పెట్టుబడిదారు వ్యవస్థ వల్ల ప్రజలకు మేలు కంటే కీడు ఎక్కువగా జరిగిందన్న వాదనకు దాదాపు 56 శాతం ప్రజలు ఏకీభవించారు. దీనికి తోడు పెట్టుబడిదారు విధానం వల్ల ధనికులు మరింత సంపన్నులుగా ఎదుగుతున్నారని.. ఇదే సమయంలో సామాన్యులు బతుకుదెరువుకు అవసరమైన చెల్లింపులు జరిపేందుకు కూడా ఎన్నో ఇబ్బందులు పడుతున్నట్టు ఎడిల్‌మెన్ సర్వేలో పాల్గొన్న దాదాపు 78 శాతం మంది ప్రజలు అభిప్రాయపడ్డారు. తమతమ దేశాల్లో వ్యవస్థలు సరిగ్గా పని చేయని కారణంగానే అత్యధిక ప్రజలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్టుగా సర్వేలో పాల్గొన్న దాదాపు 48 శాతం మంది ప్రజలు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వాలు సమాజంలోని కొందరి ప్రయోజనాల కాపాడేందుకే ఎక్కువ ప్రాధ్యాతనిస్తూ పని చేస్తున్నాయన్న భావనను ఎక్కువ మంది ప్రజలు వెలువరించారు. 57 శాతం మంది ప్రజలు ఇదే తరహా అభిప్రాయం వ్యక్తం చేసినట్టుగా సర్వే వెల్లడించింది.

మేలు కంటే ఎక్కువగా కీడు



భవిష్యత్తుపై భరోసా సన్నగిల్లుతోంది..

ఎడిల్‌మెన్ నిర్వహించిన ఈ సర్వేలో పాల్గొన్న 15 దేశాల్లోని ప్రజలు భవిష్యతుపై తీవ్ర అనిశ్చిత పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఈ దేశాలలోని ప్రజలు ఎక్కువ మంది రానున్న అయిదేండ్ల కాలంలో తమకు మెరుగైన ఆర్థిక జీవనం సొంతమవుతుందన్న విషయంలో తీవ్ర అనిశ్చితిలో ఉన్నారు. రానున్న అయిదేండ్ల కాలంలో తమ పరిస్థితి ఎలా ఉంటుందో తెలియదంటున్న వారు సర్వే బృందం వద్ద వాపోయిన పరిస్థితులు కనిపించాయి. ఇలా తీవ్ర అనిశ్చితిలో ఉన్న దేశ ప్రజల్లో అత్యధికులు అభివృద్ధి చెందిన దేశాలైన జపాన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీలలో కనిపించడం విశేషం. మరోవైపు అమెరికాలో కూడా దాదాపు 57 శాతం మంది ప్రజలు ఇదే భావనలో ఉన్నట్టుగా సర్వే తేల్చింది. కేవలం 43శాతం మంది ప్రజలు రానున్ను అయిదేండ్ల కాలంలో తమకు మెరుగైన ఆర్థిక పరిస్థితి చేరువకాగదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసినట్టుగా సర్వే తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే ఇది 7 శాతం తక్కువ అని సర్వే నివేదిక తెలిపింది. మరోవైపు బ్రిటన్‌లో కూడా ఇదే తరహా పరిస్థితి కనిపిస్తోంది. 27 శాతం మంది ప్రజలు రానున్న రోజుల్లో తమకు గతంలో కంటే అధిక మొత్తంలో సొమ్ము చేతికందగలదన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. గతేడాదితో పోలిస్తే ఇది 2 శాతం మేర తక్కువ కావడం విశేషం.

అభివృద్ధి చేందుతున్న దేశాల్లోనే మేలు..

తమ ఆర్థిక భవిష్యత్తుపై అభివృద్ధి చెందిన దేశాలకంటే కూడా అభివృద్ధి చెందుతున్న దేశాలలోని ప్రజలు ఎక్కువ ఆశాభావంతో ఉన్నట్టుగా సర్వే తేల్చింది. ఎక్కువ ఆశాభావంతో ఉన్న దేశాల జాబితాలో కెన్యా ముందంజలో ఉంది. ఇక్కడ నివసిస్తున్న 90 శాతం మంది ప్రజలు రానున్న అయిదేండ్ల కాలంలో తమకు మెరుగ్గా నగదు అందుబాటులోకి రాగలదని విశ్వసిస్తున్నామని నివేదిక తెలిపింది. ఇదే విషయమై ఇండోనేషియాలోని ప్రజలు దాదాపు 80 శాతం, భారతీయులు 77శాతం, చైనీయులు 69 శాతం మేర ఆశాభావంతో ఉన్నట్టుగా సర్వేలో తేలింది. దక్షిణాఫ్రికా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మార్కెట్స్‌కు చెందిన ప్రజలు మాత్రం గతంలో కంటే మెరుగ్గా ఉండగలదన్న విశ్వాసం వ్యక్తం చేసినట్టుగా సర్వే తెలిపింది.

సమాజానికి మేలు జరుగుతుందని ఆశ!

క్యాపిటలిజం వ్యవస్థలోని చాలా మంది ఉద్యోగులు తమ సంస్థల వల్ల సమాజానికి ఎప్పటికైనా మేలు జరుగుతుందన్న ఆలోచనతో పని చేస్తున్నారని సర్వే తెలిపింది. దాదాపు 92 శాతం మంది ఉద్యోగులు ఇదే తరహా అభిప్రాయంతో జీవనం వెల్లదీస్తున్నారు. ఆర్థిక అంతరాల తోలగింపు, బిన్నత్వం, భవిష్యత్తులో రానున్న ఉద్యోగాల నిమిత్తం తమకు యాజమాన్య శిక్షణను ఇప్పించగలదన్న భావనతో వారు ఆయా సంస్థల్లో పని చేస్తున్నారని నివేదిక తెలిపింది. ప్రపంచంలో పెచ్చుమీరుతున్న ప్రీలాన్స్ ఎకానమీ విధానం కారణంగా తమ శాశ్వత ఉద్యోగాలకు ఎసరు వచ్చే ప్రమాదం పొంచి ఉందని సర్వేలో పాల్గొన్న 61 శాతం మంది ఉద్యోగులు అభిప్రాయపడ్డారు. మరోవైపు మాంద్యం కారణంగా ఉపాధికి గండిపడొచ్చన్న భావన దాదాపు 60 శాతం ప్రజల్లో వ్యక్తమైందని సర్వే తెలిపింది. మరోవైపు సరైన శిక్షణ లేమి కారణంగా కోలువులకు కోత పడొచ్చన్న భావ 55 శాతం ప్రజల్లో కనిపించింది. దీనికి తోడు ఆటోమెషన్ కారణంగా కొలువులు పోవచ్చన్న భయాన్ని సర్వేలో పాల్గొన్న 53 శాతం మంది ప్రజలు వ్యక్తీకరించారు.

తెలంగాణలో రూ.500 కోట్ల పెట్టుబడులు

నవతెలంగాణ, వాణిజ్య విభాగం: తెలంగాణ రాష్ట్రంలో ఔషధ తయారీని మరింతగా విస్తరించాలని పిరమల్ గ్రూపు నిర్ణయించింది. ఇందుకు గాను రానున్న మూడేండ్ల కాలంలో దాదాపు రూ.500 కోట్ల మేర ఇక్కడ కొత్తగా పెట్టుబడులను పెట్టాలని సంస్థ భావిస్తోంది. దావోస్‌లో జరుగుతున్న "వరల్డ్ ఎకనమిక్ సమిట్" (డబ్ల్యుఏఎస్) వేదికపై పిరమల్ గ్రూపు చైర్మెన్ అజయ్ పిరమల్‌తో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి కె. తారకరామారావు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం పిరమల్ గ్రూపు విస్తరణకు సంబంధించి ఒక ప్రకటనను విడుదల చేసింది. దావోస్‌లోని తెలంగాణ పెవీలియన్‌లో పలు అంశాలపై చర్చలు జరిపిన తరువాత పిరమల్ గ్రూపు తెలంగాణలో దాదాపు రూ.500 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు తన సమ్మతిని తెలిపిందని సర్కారు ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ తాజా పెట్టుబడులతో సంస్థ తన తయారీ బ్లాక్‌ల ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడంతో పాటు, గిడ్డంగుల విస్తరణ, ప్లాంట్‌ల ఆధునీకరణ వంటి కార్యకలాపాలను చేపట్టనుంది. ప్రస్తుతం పిరమల్ ఫార్మా సంస్థ మూడు బహుళ ఉత్పత్తి బ్లాక్‌లను కలిగి ఉంది. వీటి మొత్తం రియాక్టర్ సామర్థ్యం 1000 కిలో లీటర్లుగా ఉంది. తన విస్తరణ ప్రణాళికలో భాగంగా పిరమల్ గ్రూపు హైదరాబాద్ చుట్టపక్కల ఉన్న సంస్థల కొనుగోలుపై కూడా దృష్టి సారించనుందని కంపెనీ వర్గాలు తెలిపాయి. ఫార్మాస్యూటికల్ ఇంగ్రీడియెంట్ మ్యానుఫ్యాక్చరింగ్ సామర్థ్యాన్ని పెంచుకొనే క్రమంలో భాగంగా ఈ కొనుగోల్లు ఉంటాయని సంస్థ తెలిపింది. పిరమల్ ఇతర రాష్ట్రాలలో కలిగి ఉన్న తయారీ యూనిట్లను కూడా హైదరాబాద్‌కు తరలించే యోచనలో ఉన్నట్టుగా తెలుస్తోంది. తెలంగాణ సర్కారు కల్పిస్తున్న సరళతరమైన వ్యాపార విధానానికి ఆకర్షితమవుతూ పిరమల్ ఈ దిశగా చర్యలు తీసుకోనుందని ప్రభుత్వ తన ప్రకటనలో తెలిపింది. డబ్ల్యుఏఎస్ సమావేశంలో భాగంగా మంత్రి కేటీఆర్ గూగుల్ సీఈవో పిచాయ్‌తోనూ సమావేశమయ్యారు.

ఆధునిక పరిజ్ఞానంతో జలవనరుల నిర్వహణ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి

జలవనరుల అభివృద్ధి, నిర్వహణ కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవాలని బాబా ఆటమిక్ రీసెర్చ్ సెంటర్ (ముంబయి) సీనియర్ శాస్త్రవేత్త ఎస్‌కే సిన్హా తెలిపారు. అణు ధార్మిక శక్తితో పనిచేసే 'ఐసోటోప్' ల ద్వారా ఉపరితల, భూగర్భ నీటి వినియోగానికి సంబంధించిన సమస్యలను గుర్తించి నివారణా చర్యలను సూచించే అవకాశం ఉంటుందన్నారు. బుధవారం స్థానిక జలసౌధలో జరిగిన ఇంజినీర్ల సదస్సులో ఆయన మాట్లాడారు. నీరు భూమి మీద దొరికే విలువైన వనరుగా భావించి ఈ నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడం, నీటి వనరులను నిర్వహించుకోవడం ఒక ప్రధానమైన అంశమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా సంభవిస్తున్న వాతావరణ మార్పుల కారణంగా అనేక దేశాలు నీటి కొరతని ఎదుర్కుంటున్నాయని, మన దేశం లో కూడా అనేక ప్రాంతాలు, నగరాల్లో ఈ సమస్య తీవ్రతరమవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో ఈ సంక్షోభం మరింత తీవ్రంగా ఉండబోతున్నదని, అందుకే ఉపరితల జలాలని, భూగర్భ జలాలని మరింత సమర్థవంతంగా వినియోగించుకునే అవసరం ఉందని అన్నారు. పారిశ్రామికీకరణ కారణంగా భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని అన్నారు. ఇటువంటి అనేక సమస్యలను గుర్తించి నివారణా చర్యలు సూచించడానికి బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ దేశ వ్యాప్తంగా ఐసోటోప్ టెక్నాలజీని వినియోగిస్తున్నదని తెలిపారు. గతంలో తెలంగాణ లోని నల్లగొండ జిల్లాలో కూడా ధన్ ఫౌండేషన్ అభ్యర్థన మేరకు పూడిక మట్టి తీసిన చెరువుల్లో, తీయని చెరువుల్లో భూగర్భ జలాల రీచార్జ్ తీవ్రతని తులనాత్మకంగా అధ్యయనం చేశామని తెలిపారు. పూడిక మట్టి తీసిన చెరువుల కింద భూగర్భ జలాల మట్టం బాగా పెరిగినట్టు తేలిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోరితే తాము ఉచితంగానే పరిశోధనలు నిర్వహించి నివారణా చర్యలు సూచిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎస్‌కే జోషి ఈ సదస్సుకు హాజరయ్యారు. సమావేశంలో ఈఎన్‌సీలు మురళీధరరావు, నాగేందర్‌రావు, హరిరామ్, అనిల్ కుమార్, ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు, భూగర్భ జల శాఖ డైరెక్టర్ పండిత్ మాధురే ఇతర అధికారులు పాల్గొన్నారు.

రాజ్యాంగ లౌకిక స్ఫూర్తిని కాపాడుదాం : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారత రాజ్యాంగ లౌకిక స్ఫూర్తిని కాపాడుదామని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, ప్రధాన కార్యదర్శి ఎం సాయిబాబు పిలుపు నిచ్చారు. రాజ్యాంగ స్ఫూర్తిని, ప్రజాస్వామ్య హక్కులను, ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా మతోన్మాద బీజేపీ ప్రభుత్వం మతపరమైన వివక్ష చూపడం రాజ్యాంగ విరుద్ధమని బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 123వ జయంతి సందర్భంగా నేతాజీ విగ్రహాల వద్ద ఎన్నార్సీకి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టాలని పేర్కొన్నారు.

ప్రొఫెసర్ కాశీంను విడుదల చేయాలి

- హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి వందమంది ప్రముఖుల లేఖ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కాశీంను విడుదల చేయాలని వందమంది ప్రముఖులు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాసారు. 'పౌరసమాజంలో భిన్నభావాలు కలిగి ఉండటం ప్రజాస్వామ్య చిహ్నం. కానీ దేశంలో, రాష్ట్రంలో పాలకుల భావాలను వ్యతిరేకిస్తే నేరంగా పరిగణించడం ఆందోళన కలిగిస్తున్నది' అని ఆ లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ కాశీం అహర్నిశలు శ్రమించారని, కవిగా, రచయితగా, విమర్శకుడిగా, పత్రికా సంపాదకుడిగా, ప్రొఫెసర్‌గా తన ప్రస్తానాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. రోజూ క్లాస్‌రూంలో పాఠాలు చెప్తున్న ప్రొఫెసర్ కాశీం పరారీలో ఉన్నాడని పేర్కొంటూ, 2016 నాటి కేసులో ఇప్పుడు అరెస్టు చేయడం రాజకీయకుట్రగానే భావిస్తున్నామని ఆ లేఖలో తెలిపారు. లేఖలో సంతకాలు చేసినవారిలో పొత్తూరి వెంకటేశ్వరరావు, ఏబీకే ప్రసాద్, కె శ్రీనివాస్, ఎస్ వీరయ్య, దిలీప్‌రెడ్డి, దేవిప్రియ, నిఖిలేశ్వర్, ఓల్గా, భూపతి వెంకటేశ్వర్లు, జయదేవ్ తిరుమలరావు, ప్రొఫెసర్ జి హరగోపాల్, కాత్యాయని విద్మహే, చుక్క రామయ్య, అంపశయ్య నవీన్, ఖాదర్ మొహినుద్దీన్, కత్తి మహేశ్, పల్లె రవికుమార్, చెరుకు సుధాకర్ తదితరులు ఉన్నారు.

ఎంపసీకి అనుమతి ఇవ్వొద్దు హైకోర్టులో రిట్ దాఖలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ ఓల్డ్‌సిటీలో ఈ నెల 25వ తేదీ అర్ధరాత్రి సీఏఏ, ఎన్‌ఆర్‌సీలకు వ్యతిఏకంగా ప్రదర్శన నిర్వహించేందుకు యునైటెడ్ ముస్లిం యాక్షన్ కమిటీ, మజ్లిస్ పార్టీకి అనుమతి ఇవ్వరాదంటూ హైకోర్టులో రిట్ పడింది. ఆ రెండూ చేయబోయే నిరసన ప్రదర్శనలకు అనుమతి ఇవ్వరాదని, ఇందుకు నగర పోలీస్ కమిషనర్‌కు ఆదేశాలివ్వాలని హైదరాబాద్ నగరానికి చెందిన ఉమమహేంద్ర రిట్ దాఖలు చేశారు. హైదరాబాద్‌లో లాఅండ్‌ఆర్డర్ అదుపులో ఉందని, ఇప్పుడు పాతబస్తీలో ప్రదర్శనకు అనుమతి ఇస్తే శాంతిభద్రతలకు విఘాతం ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. ఇటీవల ధర్నా చౌక్ వద్ద ప్రదర్శన, మరోసారి హైదరాబాద్‌లో ర్యాలీ నిర్వహించారని, మళ్లీ ఇప్పుడు ప్రదర్శన చేసే ప్రయత్నాలను అడ్డుకోవాలని కోరారు. పాతబస్తీలో నిరసనకు అనుమతి ఇస్తే పరిస్థితులు అదుపులో ఉంటాయని గ్యారెంటీ ఏమీ లేదన్నారు. ఇందులో ప్రతివాదులుగా హోం శాఖముఖ్య కార్యదర్శి, డీజీపీ, నగర పోలీస్ కమిషనర్లను చేశారు.

నెలాఖరున బ్యాంకు ఉద్యోగుల సమ్మె

ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యుఎఫ్‌బీయూ) ప్రకటించింది. దీనికి కొనసాగింపుగా మార్చి 11 నుంచి 13వ తేదీ వరకు కూడా మరోసారి సమ్మెచేయనున్నట్లు యుఎఫ్‌బీయూ తెలిపింది. అప్పటికీ కూడా తమ సమస్యలకు పరిష్కారం లభించకపోతే ఏప్రిల్ 1 నుంచి తాము నిరవధిక సమ్మెకు వెళ్తామని యూఎఫ్‌బీయూ పశ్చిమ బెంగాల్ కన్వీనర్ సిద్ధార్థ ఖాన్ తెలిపారు. కనీసం 15 శాతం పెంపుతో యుఎఫ్‌బీయూ వేతన సవరణను కోరుతోంది. 12.25 శాతం వేతనాల పెంపు, స్పెషల్ అలవెన్స్‌ను బేసిక్ పేలో కలపడం, వారానికి ఐదు రోజుల పని దినాలపై ఐబీఏ ఇచ్చిన ఆఫర్‌పై రాజీకుదరలేదు.

న్యూఢిల్లీ : దీర్ఘకాలికంగా పెండింగ్‌లో వేతన సవరణ డిమాండ్‌కు పరిష్కారం కోరుతూ బ్యాంకు ఉద్యోగ సంఘాల వారు మరోసారి దేశ వ్యాప్త సమ్మెకు సన్నద్ధమవుతున్నారు. ఈ నెల 31, ఫిబ్రవరి ఒకటో తేదీన సమ్మె చేయాలని బ్యాంకు యూనియన్లు బుధవారం నిర్ణయించాయి. భారతీయ బ్యాంకుల సంఘం (ఐబీఏ)తో వేతన సవరణపై జరిగిన చర్చలు విఫలం కావటంతో సమ్మెకు ఇక వెళతున్నామని తొమ్మిది కార్మిక సంఘాలకు ప్రాతినిధ్య వహిస్తున్న యునైటెడ్

గృహ అమ్మకాల్లో 9శాతం క్షీణత

న్యూఢిల్లీ : ఆర్థిక మందగమనం దెబ్బతో గతేడాది అక్టోబర్ నుంచి డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో భారత్‌లో గృహ అమ్మకాలు 9 శాతం పడిపోయాయని ఓ రిపోర్టులో వెల్లడయ్యింది. 2018 ఇదే కాలంతో పోల్చితే దేశంలో నెలకొన్న ఆర్థిక మందగమనం వల్ల క్రితం త్రైమాసికంలో ఎంపిక చేసిన తొమ్మిది నగరాల్లో గృహ అమ్మకాలు 60,453 యూనిట్లకు తగ్గాయని వెల్లడించింది. ఇదే సమయంలో కొత్త ప్రాజెక్టులు 10 శాతం తగ్గాయని హౌజింగ్ బ్రోకరేజీ సంస్థ ప్రాప్‌ఈక్విటీ పేర్కొంది. ముంబయి, థానే, బెంగళూరు, కోల్‌కత్తా, చెన్నయ్, నోయిడా, గుర్‌గావ్, పూణె, హైదరాబాద్‌లో ఈ సర్వే చేపట్టినట్లు పేర్కొంది. హైదరాబాద్‌లో గృహ అమ్మకాలు 16 శాతం పతనమై 4,643 యూనిట్లకు పరిమితమయ్యాయి. ప్రస్తుత ఏడాది ముగింపు నాటికి మార్కెట్ రికవరీ కావొచ్చని అంచనా వేసింది.

అంతర్జాతీయం

సెనేట్‌లో ట్రంప్‌పై అభిశంసన

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై నమోదయిన అభిశంసన అభియోగాలపై అమెరికన్ కాంగ్రెస్ ఎగువసభ సెనేట్ మంగళవారం విచారణ ప్రారంభించింది. అభిశంసనకు అనుసరించాల్సిన విధి విధానాలకు సంబంధించిన తీర్మానంపై సెనేట్ చర్చ అనంతరం ఓటింగ్ జరుగనుంది. సెనేట్ సమావేశానికి అధ్యక్షత వహించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జాన్ రాబర్ట్స్ సమక్షంలో సెనేట్ మెజార్టీ పక్షనేత మిచ్ మెక్ కానెల్ ప్రతిపాదించిన తీర్మానం ముసాయిదాను సెనేట్ క్లర్క్ లాంఛనంగా చదివి వినిపించారు. అనంతరం విచారణ నియమ, నిబంధనలపై సభలోని ఇరుపక్షాలతో పాటు ప్రాసిక్యూటర్లు, ట్రంప్ న్యాయసలహా బృందం విస్తృతంగా చర్చించాయి. ట్రంప్ తరపు న్యాయసలహా బృందం సభ్యుడైన వైట్ హౌస్ న్యాయసలహాదారు పాట్ సిపోలోన్ మాట్లాడుతూ మెక్ కానెల్ ప్రతిపాదించిన తీర్మానం ముసాయిదాను సమర్థించారు. తాము ఈ తీర్మానాన్ని సమర్థిస్తున్నామని, ఈ విచారణకు ఇది అత్యంత అనువైన మార్గమని అన్నారు. అయితే చివరి నిముషంలో ఈ తీర్మానంలో మార్పులను ప్రతిపాదించిన మెక్ కానెల్ ట్రంప్ అభిశంసన విచారణపై అధికార, ప్రతిపక్ష సభ్యుల వాదనను వినే గడువును రెండు రోజుల నుంచి మూడు రోజులకు పెంచాలని ప్రతిపాదించారు. అయితే ఈ తీర్మానాన్ని

డెమొక్రాట్‌లు తీవ్రంగా వ్యతిరేకించారు. దీనిపై సిపోలోన్ మాట్లాడుతూ 'తొలి వాదనలు విన్న తర్వాత అధ్యక్షుడు ఎటువంటి తప్పూ చేయలేదన్న నిర్ధారణకు వస్తారు. అభిశంసన అభియోగాలు రాజ్యాంగ ప్రమాణాల ప్రకారం నమోదు కాలేదు' అని అన్నారు. అధికార దుర్వినియోగం, కాంగ్రెస్ విధులను అడ్డుకోవటం వంటి అభియోగాలతో ట్రంప్‌ను అభిశంసిస్తూ ప్రతినిధుల సభ గత నెలలో తీర్మానాన్ని ఆమోదించిన విషయం తెలిసిందే. ఈ అభిశంసన విచారణ కమిటీకి నేతృత్వం వహించిన ఇంటెలిజెన్స్ వ్యవహారాల సభా సంఘం ఛైర్మన్ ఆడమ్ స్కిఫ్ మెక్‌కానెల్ ప్రతిపాదనను ఖండించారు. ముందుగా విచారణ నిర్వాహకులు సాక్షుల వాంగ్మూలాన్ని నమోదు చేసేందుకు అనుమతించాలని, తర్వాత అధ్యక్షుడి వాదనను కూడా నమోదు చేసుకోవాలని సూచించారు. అధ్యక్షునికి తనపై నమోదైన అభియోగాలను ఖండించేందుకు అవకాశం కల్పించాలన్నారు. మరో విచారణకు ఇది భిన్నంగా ఉండాలని ఎందుకు కోరుకుంటున్నారు. అది అవసరం లేదు. మెక్‌కానెల్ ప్రతిపాదిస్తున్న తీర్మానం విచారణ దశ, దిశను మారుస్తుందని, అధ్యక్షుడు తాను జవాబుదారీ తనానికి, చట్టానికి అతీతంగా వ్యవహరించాలని భావిస్తున్నారని స్కిఫ్ వ్యాఖ్యానించారు.

మెక్ కానెల్ ప్రతిపాదించిన తీర్మానం ప్రకారం ప్రతినిధుల సభ నుండి అందిన అభియోగాలపై అదనపు సాక్ష్యాలను నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదని, సెనేట్ విచారణ సమయంలో హౌస్ ప్రాసిక్యూటర్లు ఆధారాలను నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలుస్తోంది. అందుకు బదులుగా అసలు అభిశంసన అభియోగాలను సాధారణ మెజార్టీతో తిరస్కరించాలని ఈ తీర్మానం ప్రతిపాదిస్తోంది.

బుర్కినాఫాసోలో ఉగ్రదాడులు

36 మంది పౌరులు మృతి

వాగడూగు: బుర్కినాఫాసో ఉగ్రదాడులతో ఉలిక్కిపడింది. ఈ దాడుల్లో 36 మంది మృతి చెందగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముంది. స్థానిక అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... నగ్రావోగో ప్రాంతంలోని ఓ మార్కెట్‌పై మిలిటెంట్లు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో 32 మంది మృతి చెందారు. మరికొందరు గాయపడ్డారు. ఈ దాడి జరిగిన అనంతరం పొరుగు గ్రామంలోకి చొరబడిన మిలిటెంట్లు మరో నలుగురిపై కాల్పులకు తెగబడ్డారు. ఈరెండు దాడుల్లో 36 మంది మృతి చెందారు. మిలిటెంట్ల ఏరివేత కోసం బుర్కినాఫాసో సర్కారు ప్రత్యేక చర్యలు చేపట్టింది. మిలిటెంట్లను లక్ష్యంగా చేసుకొని ప్రత్యేక ఆపరేషన్ నిర్వహిస్తోంది. ప్రభుత్వ చర్యలపై మిలిటెంట్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలాఉండగా, గతనెల బుర్కినాఫాసోలో జరిగిన దాడిలో 35మంది పౌరులు మృతిచెందిన విషయం తెలిసిందే. గత నాలుగు

ఏండ్లుగా ఇక్కడ ఐఎస్ అరాచకాలు సృష్టిస్తోంది. దీంతో రంగంలోకి దిగిన ఫ్రాన్స్ సైన్యం.. ఉగ్రవాద మూకలు స్వాధీనం చేసుకున్న అనేక ప్రాంతాల్ని తిరిగి సొంతం చేసుకునేందుకు అక్కడి ప్రభుత్వానికి సహకరిస్తోంది. ఈ క్రమంలో బుర్కినాఫాసో సైన్యానికి ఇటు ఫ్రాన్స్, అటు అమెరికా శిక్షణ ఇస్తున్నాయి.

కాశ్మీర్ పరిష్కారానికి సహకరిస్తా

- ట్రంప్ నోట కాశ్మీర్ మాట
- దావోస్ సదస్సులో ఇమ్రాన్‌తో మంతనాలు

దావోస్: పాకిస్థాన్ కొరుకున్నట్టయితే కాశ్మీర్ సమస్య పరిష్కారానికి సహకరిస్తానని మరోసారి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొన్న ఆయన పాకిస్థాన్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌తో సమావేశమయ్యారు. ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలతో పాటు కాశ్మీర్ అంశంపై కూడా చర్చ జరిగిందన్నారు. పాకిస్థాన్‌తో మనుపెన్నడూ లేనిస్థాయిలో సత్సంబంధాలు కొనసాగుతున్నాయని చెప్పుకొచ్చారు. భారత్-పాక్

మధ్య సంబంధాలను నిశితంగా గమనిస్తున్నామని తెలిపారు. కాశ్మీర్ అంశంలో మధ్యవర్తిత్వం వహించడానికి సిద్ధంగా ఉన్నానంటూ గతంలో పలుసార్లు ట్రంప్ చేసిన ప్రతిపాదనను భారత్ ఖండించిన విషయం తెలిసిందే. కాశ్మీర్ పూర్తిగా అంతర్గత వ్యవహారమని, దీనిపై మూడో వ్యక్తి జోక్యం అవసరం లేదని తేల్చి చెప్పింది. అయినా ట్రంప్ ఆ మాటలేవీ పట్టించుకోకుండా కాశ్మీర్ అంశంపై పదే పదే వ్యాఖ్యలు చేస్తున్నారు. వచ్చే నెల ట్రంప్ భారత పర్యటనకు వచ్చే అవకాశం ఉందని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

మరోవైపు పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ట్రంప్, ఇమ్రాన్ భేటీ ప్రాధాన్యం సంతరించుకొంది. కాశ్మీర్ విషయాన్ని ఇమ్రాన్ ఖాన్ 'అతిపెద్ద అంశం'గా అభివర్ణించారు. అంతర్జాతీయ వేదికలపై తమ వాదన చెల్లకపోవడంతో.. ఓ ద్వైపాక్షిక అంశంలోకి మూడో వ్యక్తి జోక్యాన్ని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఉగ్రవాదాన్ని వీడే వరకు కాశ్మీర్‌పై పాక్‌తో చర్చించేది లేదని భారత్ గతంలో స్పష్టం చేసింది.

భారత్ లో కరోనా వైరస్‌ను గుర్తించేందుకు థర్మల్ స్క్రీనింగ్...

న్యూఢిల్లీ: కరోనా వైరస్‌ను గుర్తించేందుకు భారత్‌లోని అన్ని విమానాశ్రయాల్లో థర్మల్ స్క్రీనింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేశారు. ప్రమాదకరమైన కరోనా వైరస్ చైనాలో వేగంగా ప్రబలుతున్న

సమానత్వం మాటేమిటి?

తిప్పినేని రామదాసప్పు

మరోసారి దేశవ్యాప్తంగా రిపబ్లిక్ డే వేడుకలకు కార్యక్రమాలు పూర్తి చేశారు. ప్రతియేటా ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, జనవరి 26న గణతంత్ర వేడుకలు జరుపుకోవడం ఏడు దశాబ్దాలుగా ఆనవాయితీగా మారింది. ప్రజల కొరకు, ప్రజలచేత, ప్రజలే ఎన్నుకున్న ప్రజాస్వామ్య ప్రభుత్వంలో అన్ని దేశాల రాజ్యాంగాలకన్నా మన రాజ్యాంగం మహత్తరమైనదని పాలకులు ఎంతగానో గొప్పలు చెప్పుకుంటున్నారు. ఈవిధంగా 71వ రిపబ్లిక్ డే వేదిక మీద దేశ రాజధానిలో ప్రధానమంత్రి, రాష్ట్రాలలో ముఖ్యమంత్రులు జాతీయ జెండాను ఎగురవేసి ఇదీ.... మన ఘనకీర్తి అని గొప్పలు చెప్పడానికి సంసిద్ధులయ్యారు. అయితే.... ఈ డెబ్భై ఏండ్ల స్వతంత్ర భారతంలో మనం అనుకున్న లక్ష్యాన్ని సాధించామా? అని ప్రశ్నించుకోవలసి ఉంది. 130 కోట్ల జనాభాలో కేవలం ఒక శాతం మంది చేతుల్లో డెబ్భై శాతం సంపద కేంద్రీకృతమై ఉంది. 30 కోట్ల మంది ప్రజలకు నేటికీ సరైన కూడు, నేద తీరడానికి గూడు, ఒంటినిండా కప్పుకోవడానికి గుడ్డ లేని దుస్థితి కొనసాగుతూనే ఉంది. ఈ కోణంలో మనది వర్ధిల్లుతున్న దరిద్ర భారతం అని పేర్కొనవచ్చు. గ్లోబల్ వెల్త్ రిపోర్ట్ -2019 ప్రకారం భారత్‌లో సంపద అసమానతలు 83.2 శాతం ఉన్నాయని వెల్లడి కావడంతో నేటి రిపబ్లిక్ డే వేడుకలను చూసి నవ్వాలా... ఏడవాలా అన్న పరిస్థితి ఏర్పడింది. భారతదేశంలో బలమైన మావన వనరుల సంపద ఉంది. సహజవనరులు పుష్కళంగా ఉన్నాయి. సహజ వనరులను సద్వినియోగం చేసుకుని మానవ వనరులకు పని కల్పించడంలో పాలకులు ఏయేటికాయేడు విఫలమవుతూనే ఉన్నారు. పేరుకు ప్రజాస్వామ్యమే అయినప్పటికీ ఇందులో ధనస్వామ్యానిదే అడుగడుగునా పై చేయిగా మారింది. ఏడాది కిందట జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఒక్కొక్క అభ్యర్థి సరాసరిన యాభై కోట్లనుంచి వంద కోట్లు ఖర్చు పెట్టాడని అప్పట్లో మీడియా కోడై కూసింది. నేటి భారత పార్లమెంట్ సభ్యులలో ఎనభై శాతం మంది ఆగర్భ శ్రీమంతులు, కోటీశ్వరులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు ఉన్నారు. ఇందులో నేరచరితుల సంఖ్య కూడా గణనీయంగానే ఉంది. ఇప్పటి వరకు 103 రాజ్యాంగ సవరణలు జరిగినప్పటికీ అనేక సవరణలు పాలకుల స్వప్రయోజనాలతో ముడిపడినవే. పేదరిక నిర్మూలన కోసం కొన్ని వర్గాలకు రిజర్వేషన్లు కల్పించారు. అయితే.... ఈ రిజర్వేషన్ల ద్వారా ఆయా కులాల, వర్గాలలో వంశపారంపర్యంగా కొన్ని ధనిక కుటుంబాలు మాత్రమే బాగుపడుతున్నాయే తప్ప నిరుపేదలకు ఆ ఫలాలు అందడం లేదు. కొంతమంది అల్పసంఖ్యాక వర్గాలను సంతృప్తి పరచడానికి మెజార్టీ వర్గీయుల హక్కులను కాలరాస్తుండడం కూడా ఆనవాయితీగా మారింది. ప్రపంచంలో ఏ దేశంలోనూ లేని విధంగా భారతదేశంలో కులాలు, వర్గాలు, ప్రాంతాలు, మతాలు అనుక్షణం విద్వేషాలకు గురిచేస్తుండడం చాలా బాధాకరం. మొత్తం దేశాన్ని అభివృద్ధి చెందిన ప్రాంతం, అభివృద్ధి చెందని ప్రాంతం, వెనుకబడిన ప్రాంతంగా విభజించి మొత్తం కులాలను పక్కనబెట్టి పేదలు, ధనికులు అని రెండు వర్గాలుగా... మాత్రమే తీసుకొచ్చే విధంగా మన పాలకులు ఆలోచించడం లేదు. నేటి చట్టాలు కొంతమందికి చుట్టాలుగా మారాయి. ఈ పరిస్థితుల్లో అభివృద్ధి చెందిన, సామాజిక, కుల రహిత, మత రహిత వ్యవస్థతో కూడిన భారతదేశం ఆవిర్భవించడమనేది దాదాపు కలగానే మారిపోయింది.

సెల్ : 99898 18212

ప్రతిజ్ఞ రచయిత పైడిమర్రి వెంకటసుబ్బారావు

సంపతి రమేష్

భిన్నత్వంలో ఏకత్వం సూత్రాన్ని అనుసరిస్తున్న అఖండ భారతదేశంలో 'భారతదేశం నా మాతృభూమి' అనే ప్రతిజ్ఞ ద్వారా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ప్రతి ఒక్కరి గుండెల్లో దేశభక్తిని, జాతీయ సమైక్యతనూ, సమగ్రతనూ చాటిన తెలుగు తేజం పైడిమర్రి వెంకట సుబ్బారావు. భారత స్వతంత్ర్య సంగ్రామంలో వందేమాతరం అనే పాట ఎలా భారతీయుల్లో దేశభక్తిని, స్వతంత్ర్య కాంక్షను పెంచిందో స్వతంత్ర్యానంతరం పైడిమర్రి భారత జాతీయ ప్రతిజ్ఞ భారతీయుల ఐక్యతను, దేశభక్తిని, జాతీయతను భవిష్యత్ తరాలకు చాటేలా ఉంది. 10 జూన్ 1916లో నల్లగొండ జిల్లా అన్నెపర్తి గ్రామంలో జన్మించిన పైడిమర్రి మంచి రచయిత, బహుభాషావేత్త. ఆనాటి హైదరాబాద్ రాష్ట్రంలో ట్రెజరీ విభాగంలో ఉద్యోగం చేశాడు. పుస్తక పఠనం, పుస్తక సేకరణ, కవితా వ్యాసంగం, వేద అధ్యయనం చేసేవారు. పలు భాషల్లో ప్రావీణ్యం ఉన్న పైడిమర్రి వెట్టిచాకిరీ, భూస్వామ్య వ్యవస్థపై పలు రచనలు చేశారు. ఆయన తన 18వ ఏటనే 'కాలభైరవుడు' పేరున చిన్న నవల రాశారు. 1945లోనే 'ఉషస్సు కథలు' సంపుటిని రచించి తొలితరం కథా రచయితగా నిలిచారు. దేవదత్తుడు, తులసీదాస్, త్యాగరాజు మొదలైన పద్యకావ్యాలు, బ్రహ్మచర్యం, గృహస్థ జీవితం, స్త్రీ ధర్మం, ఫిరదౌసి, శ్రీమతి అనే నాటకాలు రాశాడు. అనేక అనువాద రచనలు చేశారు. 1945-46లో నల్లగొండలో జరిగిన ఆంధ్ర సారస్వత పరిషత్తు సభలో ప్రముఖ పాత్ర వహించారు.'భారతదేశం నా మాతృభూమి, భారతీయులందరూ నా సహోదరులు, నేను నా దేశమును ప్రేమించుచున్నాను" అంటూ సాగే ప్రతిజ్ఞ నేడు దేశవ్యాప్తంగా ప్రతి పాఠశాలలోని పసిహృదయాలలో గుండెల నిండా దేశభక్తిని పాదుకొల్పుతున్నది. ఈ ప్రతిజ్ఞ 1962లో పైడిమర్రి కలం నుండి పురుడు పోసుకున్నది. ఆ రచనను చదివి ఉప్పొంగిన సాహితీవేత్త తెన్నేటి విశ్వనాథం, నాటి విద్యా శాఖ మంత్రి పీవీజీ రాజు దృష్టికి తీసుకెళ్లి ప్రతిజ్ఞ ఔన్నత్యాన్ని వివరిస్తూ రాతప్రతిని అందజేశారు. ఆ తరువాత బెంగళూరు వేదికగా జరిగిన కేంద్ర విద్యా సలహా మండలి సమావేశంలో జాతీయ ప్రతిజ్ఞగా ఆమోదించారు. 26జనవరి 1965న ఆమోదించిన నాటి నుంచి ప్రతి పాఠశాలలో ఈ ప్రతిజ్ఞ చేయించడం అధికారికంగా మొదలై నేటికీ 55 సంవత్సరాలు పూర్తి కావస్తున్నది. భారతదేశ జాతీయ సమైక్యతను తెలియజేసే ప్రతి జ్ఞ రచయిత పేరు తగిన ప్రాచుర్యంలో లేకపోవడం పెద్ద చారిత్రక తప్పిదంగా నేటి తరం రచయితలు, మేధావులు పరిగణించారు. దీన్ని మొదటగా గుర్తించిన ఎలికట్టి శంకర్రావు 2011లో ఒక మహనీయుడి మూలాలను ప్రపంచానికి తెలియజేయాలని కొంతమంది తెలంగాణ సాహితీ మిత్రులతో కలిసి 'ప్రతిజ్ఞ పదశిల్పి పైడిమర్రి' అనే పేరుతో ఒక ప్రత్యేక సంచికను ప్రచురించారు. పైడిమర్రి పేరును పాఠ్యపుస్తకాలలో ముద్రింపచేయాలని 'ఉత్తరాంధ్ర రక్షణ', 'తెన్నేటి ఫౌండేషన్' ప్రయత్నించాయి. ఈ పరంపర కొన సాగుతున్న తరుణంలో జన విజ్ఞాన వేదిక అనే ప్రజాసైన్స్ ఉద్యమ సంస్థ ప్రతిజ్ఞ అంశాన్ని తమ భుజస్కంధాలపై వేసుకుని క్షేత్రస్థాయిలోకి విస్తృతంగా తీసుకెళ్లింది. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వివిధ జిల్లాల లో ప్రతిజ్ఞ ప్రాముఖ్యతపై అవగాహన సదస్సులు నిర్వహించబడ్డాయి. పైడిమర్రి జీవిత చరిత్రతో కూడిన కరపత్రాలు ముద్రించి పంపిణీ చేశారు. ఎట్టకేలకు జనవిజ్ఞాన వేదిక, పలు అభ్యుదయవాదుల కృషి ఫలించి తెలుగు రాష్ట్రాల్లో నూతనంగా ముద్రించిన పాఠ్యపుస్తకాలలో ప్రతిజ్ఞ ఎగవన పైడిమర్రి పేరు చేర్చారు. పైడిమర్రి వెంకట సుబ్బారావు జీవిత చరిత్రను 'భారతదేశం నా మాతృ భూమి' పేరుతో ఆంగ్ల లో 'దీ పార్గాటెన్ పేట్రియాట్' పేరుతో రాసి పైడిమర్రి గొప్పదనాన్ని పాఠకులకు తెలియజేశారు.

సెల్ : 9959556367

చాలా విషయాలకు ముఖ్యంగా సంక్లిష్ట విషయాలకు అనేక కారణాలు ఉంటాయి. అయితే అంతర్గత కారణాలు, మౌలిక కారణాలే నిర్ణయాత్మకమైనవిగా ఉంటాయి. కార్యాకారణ సంబంధం అర్థం చేసుకోవడం వలన వినాశకరమైన, హానికరమైన పరిణామాలను, వాటి ప్రభావాలను పరిమితం చేయడమో, వాటిని నిలువరించడమో సాధ్యమవుతుంది. ప్రపంచంలో ఎన్నో కార్యాలు జరుగుతూ ఉంటాయి. అంటే ఫలితాలు చూస్తూ ఉంటాం. వాటి వాటి కారణాలు వెంటనే తెలియవు. ఉదాహరణకు ఎయిడ్స్, క్యాన్సర్ వ్యాధికి స్పష్టమైన కారణాలు తెలియవు. అంతమాత్రాన కారణం లేదని కాదు. ఆలస్యంగానైనా కారణం తెలుసుకుని వ్యాధిని నిర్మూలించడం జరుగుతుంది. వందేండ్ల క్రితం కారణం తెలుసుకుని ఎన్నో వ్యాధులకు ఈ రోజు చికిత్స చేయగలుగుతున్నాము. అందుకని ఒక్కో అప్పుడు కార్యాలకు కారణం అర్థం కాదు. కారణాలను తెలుసుకోవడం వలన చెడును, నష్టాన్ని నిర్మూలించడమే కాదు. అనుకూల కారణాలు తెలుసుకుని లాభపడతున్నాము కూడా. ఉదాహరణకు పంట దిగుబడి పెరగడానికి ఏ ఏ అనుకూల కారణాలు దోహదపడతాయో తెలుసుకుని మెరుగుపరచుకుంటున్నాము.

కవితా కాంతి

చెట్టూ పుట్టా మట్టీ మనిషిది

కర్మకారణ సంబంధం

పిడికిల్లెత్తే జనాలతోటే

సమతా చరితలకనుబంధం

-స్మార్తి,
9490098694

కార్యం-కారణం

కె.ఆనందాచారి

"నిప్పు లేకుండా పొగరాదు". 'పూర్వం లేని బూరి' "వీరణం లేని పెండ్లి ఉండవు" అన్నవి సామెతలు. అలాగే 'కారణం లేకుండా కార్యం పుట్టదు' అనేది కూడా అంతే. కారణం లేకుండా ఏ కార్యమూ ఉండదని అర్థం. చిన్నతనంలో ఏడు చేపల కథను పరిశీలించండి. వేటకు పోయిన రాజు ఏడు చేపలు తెచ్చి ఎండబెడితే, ఒక చేప ఎండలేదు. చేపా చేపా ఎందుకు ఎండలేదు? గడ్డిమోపు అడ్డం వచ్చింది. గడ్డిమోపా ఎందుకు అడ్డం వచ్చావు? ఆవు మేయలేదు. ఆవూ! ఆవూ ఎందుకు మేయలేదు? గొల్లవాడు మేపలేదు. ఇలా ఒక కార్యానికి, స్థితికి, కారణం వెతుకుతూ వెళ్తూ వెళ్తూ " నా పుట్టలో వేలు పెడితే నే కుట్టనా!" అని చీమ సమాధానం చెబుతుంది. అంటే అసలు కారణాన్ని చెబుతుంది. ఇవన్నీ జరగడానికి కారణం అదన్నమాట. ఈ కథంతా మనకు తెలియకుండానే కార్య -కారణ సంబంధాన్ని మనకు అవగతం చేయిస్తుంది. మరి ఇప్పుడు మనం కారణం, కార్యం గురించిన అభివర్ణాన్ని కొంత తెలుసుకుందాం.

ఈ ప్రపంచంలో ఏ సంఘటనైనా సరే, పరిణామమైనా సరే ఒకటి లేదా కొన్ని కారణాల వల్లనే సంభవిస్తాయి. కారణం, కార్యం అనే సంబంధం సార్వజనీనమైన విషయం. ఏదైనా ఒక విషయాన్ని, పరిస్థితిని, ఘటనను సృష్టించే దానిని కారణం అంటాము. కారణం పని చేయడం వలన కలిగిన ఫలితాన్ని కార్యం అంటాము. ఉదాహరణకు వానలు కురిసి, బావులు చెరువులు, వాగులు నిండాయి. ఇక్కడ వానలు కురవడం కారణం, చెరువులు, బావులు వాగులు నిండటం కారణం యొక్క ఫలితం. అయితే వాన కురవడం వలన చెరువులు నిండాయి. అయితే ఇక్కడ వాన కురవడం అనే కారణం, కార్యంగా కూడా ఉంటుంది. అంటే వాటి స్థానాలు మారతాయి. ఎలా అంటే మేఘాలు చల్లబడ్డ కారణం, వానలు కురిసాయి. ఇక్కడ మేఘాలు చల్లబడటం కారణం. వానలు కురవడం కార్యం. సముద్రాలు, నదుల నీరు వేడిమితో ఆవిరిగా మారడమనే కారణంగా మేఘాలు ఏర్పడ్డాయి. ఇక్కడ ఆవిరిగా మారడం కారణం మేఘం కార్యం. ఇలా కార్యాకారణ సంబంధాలు గొలుసు కట్టుగా సార్వత్రిక సంబంధంలో ఉంటాయి. కార్యం ఒక సందర్భంలో కారణంగా నిలుస్తుంది. కారణం మరో సందర్భంలో కార్యంగా నిలుస్తుంది. కారణం, కార్యం అనేవి ఒక విడి సందర్భానికి అన్వయించినప్పుడు మాత్రమే వర్తించే భావనలు.

చాలా విషయాలకు ముఖ్యంగా సంక్లిష్ట విషయాలకు అనేక కారణాలు ఉంటాయి. అయితే అంతర్గత కారణాలు, మౌలిక కారణాలే నిర్ణయాత్మకమైనవిగా ఉంటాయి. కార్యాకారణ సంబంధం అర్థం చేసుకోవడం వలన వినాశకరమైన, హానికరమైన పరిణామాలను, వాటి ప్రభావాలను పరిమితం చేయడమో, వాటిని నిలువరించడమో సాధ్యమవుతుంది. ప్రపంచంలో ఎన్నో కార్యాలు జరుగుతూ ఉంటాయి. అంటే ఫలితాలు చూస్తూ ఉంటాం. వాటి వాటి కారణాలు వెంటనే తెలియవు. ఉదాహరణకు ఎయిడ్స్, క్యాన్సర్ వ్యాధికి స్పష్టమైన కారణాలు తెలియవు. అంతమాత్రాన కారణం లేదని కాదు. ఆలస్యంగానైనా కారణం తెలుసుకుని వ్యాధిని నిర్మూలించడం జరుగుతుంది. వందేండ్ల క్రితం కారణం తెలుసుకుని ఎన్నో వ్యాధులకు ఈ రోజు చికిత్స చేయగలుగుతున్నాము. అందుకని ఒక్కో అప్పుడు కార్యాలకు కారణం అర్థం కాదు. కారణాలను తెలుసుకోవడం వలన చెడును, నష్టాన్ని నిర్మూలించడమే కాదు. అనుకూల కారణాలు తెలుసుకుని లాభపడతున్నాము కూడా. ఉదాహరణకు పంట దిగుబడి పెరగడానికి ఏ ఏ అనుకూల కారణాలు దోహదపడతాయో తెలుసుకుని మెరుగుపరచుకుంటున్నాము.

కార్యాకారణ సంబంధానికి అతీతమైన విషయమేదీ ఉండదు. ఈ సంబంధం వస్తుగతమైనది. కొన్ని నిర్దిష్ట పరిస్థితులలో నిర్దిష్ట కారణం, నిర్దిష్ట కార్యానికి దారితీస్తుంది. ఇనుము వేడి చేస్తే సాగుతుంది. అంతేకాని అది బంగారంలా మారదు. రాయిని వేడి చేసినా సాగదు. హేతుబద్ధంగానే ఇవి జరుగుతున్నాయి. కారణాన్ని అనుసరించి కార్యం జరగడమనేది కార్యాకారణ సంబంధంలోని ప్రముఖ లక్షణం. కారణమెప్పుడూ కాలంలో ముందుగా జరుగుతుంది. కారణం తర్వాతనే కార్యం జరుగుతుంది. ఒకటి ఉంటే ఇంకోటి ఉంటుంది.

ప్రతి దానికీ దానికి సబంధించిన కొన్ని కారణాలుంటాయని దీనివల్ల తెలుస్తుంది. ఈ సూత్రాన్ని అన్నింటికీ అన్వయించి చూడవచ్చు. అప్పుడప్పుడు ఒక్కో మనిషి ప్రవర్తనకి కారణం తెలియదు. పిచ్చి అనుకుంటాము. పిచ్చికి కూడా కారణం ఉంటుంది. There is a method in the madness అని హేమ్లెట్ చెబుతాడు. ఆడవాళ్లకి కొందరికి అప్పుడప్పుడు దేవత పూనుతుంది. కుటుంబ సభ్యుల చెడు ప్రవర్తనలను, మనుషుల ప్రవర్తలపై వ్యాఖ్యానిస్తుంది. దీన్ని హిస్టీరియా అంటున్నాం. మహిళలపై ఉన్న అనేక ఒత్తిళ్లు, అణచివేతలు, హింస ఇందుకు కారణం. అంటే కారణం తెలియనప్పుడు ఏదో ఒక కారణాన్ని మనిషి చెప్పుకుని సమాధానపడతాడు. నమ్మకాలు, మూఢనమ్మకాలు ఇలా ఏర్పడ్డవే. హిస్టీరియాను 'దేవుడొచ్చింది' అని అంటున్నాము. కారణాన్ని సరిగ్గా గుర్తించనప్పుడు విశ్వాసం, మూఢ విశ్వాసం ఏర్పడుతుంది. సమాజంలో ఉత్పత్తి క్రమంలో అంటే ఆర్థిక విషయాలలో కూడా అనేక విశ్వాసాలు, అసలైన కారణాలను మరుగుపరిచే పద్ధతులు కూడా మనం చూస్తుంటాం. వస్తు ఉత్పత్తిలో లాభం అనేది పెట్టుబడి వల్ల వస్తుందని చాలామంది చెబుతారు. కానీ లాభం అనేది శ్రామికుడి శ్రమ వల్ల ఏర్పడేది మాత్రమే అని అసలు కారణాన్ని వివరించాడు మార్క్స్. అంటే లాభాలు పెరిగి కొందరు ధనవంతులు కావడానికి చాలా మంది పేదలుగా ఉండటమనే కార్యానికి అసలు కారణాన్ని తెలుసుకోవడం ముఖ్యమైన విషయం. కానీ నేటి పాలకులు, మన వెనుకబాటుతనానికి ప్రాంతాలను, కులాలను, మతాలను కారణాలుగా చూపి మనుషుల మధ్య ముఖ్యంగా కలిసిమెలిసి ఐక్యంగా ఉండాల్సిన వారి మధ్య విబేధాలు సృష్టిస్తున్నారు. కాబట్టి కార్యాకారణ విషయాన్ని అర్థం చేసుకోవడం అనేది చాలా ముఖ్యమైన విషయం. అయితే ఈ కార్యాకారణ సంబంధం ఒక చిన్న భాగాన్ని మాత్రమే అందివ్వగలుగుతుంది. మొత్తం సార్వత్రిక సంబంధాలను వ్యక్తం చేయదు.

సామాజిక అంశాలనూ ఈ కార్యాకారణ సంబంధంలో పరిశీలించవచ్చు. ఉదాహరణకు మొన్న దిశ సంఘటనలో దిశపై అంతటి పాశవిక దాడి చేసిన నలుగురు యువకులు ఎందుకలా రాక్షసుల్లా ప్రవర్తించారు? కారణమేంటి? అని ఆలోచిస్తే వాళ్ల మనస్తత్వం అలాంటిదని, వాళ్లను చంపేస్తే పరిష్కారం అవుతుందని, ఏదో కారణం చెప్పుకుని సమాధానపడుతున్నాము. కానీ ఈ వ్యవస్థలోని ప్రతి అంశమూ యువతలో నేర ప్రవృత్తిని, విచ్చలవిడితనాన్ని పెంచుతోందని, దీని కారణం దోపిడీ వ్యవస్థలో ఉందనేది వాస్తవమైన విషయం. స్త్రీలను సరుకుగా మార్చే ధోరణి, సినిమాలు, మీడియా, పోర్న్‌సైట్స్, నిరుద్యోగం, అవిద్య, పేదరికం, మత్తు వ్యాపారం, హింసా చర్యలు మహిళా వివక్షత, ఒత్తిడి ఎన్నో కారణాలు ఒక చర్యను పురికొల్పుతాయి. ఆ రకమైన మానసికతకు వ్యవస్థ తీరు ప్రధాన కారణంగా ఉంటుంది. అన్ని సంబంధాలలోంచి పరిశీలిస్తే కానీ మనకు ఇవి అర్థం కాదు.

అయితే అసలు ఈ కార్యాకారణ సంబంధాన్ని ఎలా తెలుసుకోవడం అర్థం చేసుకోవడం జరిగింది అనేది కూడా పరిశీలించాలి. చరిత్రలోకి వెళ్తే ప్రపంచాన్ని గూర్చి తెలుసుకునే దారిలో, మానవుడు తన మనుగడ కోసం చేసే పోరాటంలో, సాంఘిక ఆచరణ మార్గంలో కార్యాకారణం పరిశీలించడం మొదలైంది. ఈ ప్రపంచగమన నియమాలు కార్యాకారణ అభివర్గం ద్వారానే మన ఆలోచనకు అందుతాయి. ఫలానా దానికి ఫలానాది కారణం అని తెలిసినప్పుడు ఆ జ్ఞానం మన ఆచరణకి ఆలంభనగా ఉంటుంది. అనేక కార్యాలకు కారణాన్ని మనిషి తెలుసుకోవడం ద్వారానే ప్రగతిని, పురోగతిని సాధించాడు. నాగరికతను సాధించాడు. శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని పొంది సౌకర్యాలను పొందగలుగుతున్నాడు. కార్యాకారణ సంబంధం గురించిన కచ్చితమైన అవగాహన రావడానికి ఆచరణ గీటురాయి. ఆచరణ ఫలితాలలోంచే కారణాన్ని తెలుసుకోవడం జరుగుతుంది. ఈ లోపుగా అనేక కారణాలను ఊహిస్తూ ఉంటాము.

ఫలానా కారణం వల్ల ఫలానా కార్యం విధిగా రావడంతోపాటు కారక సంబంధంలో కాలక్రమం కచ్చితంగా ఉంటుంది. కార్యానికి ముందే కారణం ఉండి తీరాలి. అయితే ముందుగా కనిపించేదంతా ఆ తర్వాత వచ్చే దానికి కారణం కాదు. కార్యత్వ సంబంధం లేకుండా కొన్ని ఘటనలు జరుగవచ్చు. శీతాకాలం వచ్చింది. తరువాత వసంతం వస్తుంది. వసంతం రావడానికి శీతాకాలం కారణం కాదు. 'పొద్దుటే వీడి మొఖం చూశాను ఏం జరుగుతుందో ఏమో' అని వాపోతారు కొందరు. పొద్దుటే చూసిన దాన్ని బట్టి ఘటనలు జరుగవు. కారణ సంబంధంలో కూడా మిగిలిన విషయాలలో లాగానే భౌతికవాదులకు భావవాదులకు తీవ్రమైన విభేదం ఉంటుంది. మన కోరికలకు సంబంధం లేకుండా, సంకల్పాలకు ప్రమేయం లేకుండా కార్యాకారణ సంబంధం ఉందని భౌతికవాదులంటారు. కార్యాకారణ సంబంధం కూడా దేవుని సృష్టి అని మహత్తులు, మహిమలు ఉంటాయని అంటారు. శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదనేది వీరి వాదన. ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి కార్యాకారణ సంబంధాన్ని సరిగ్గా గ్రహించడం అవసరమని గతితార్కిక భౌతికవాదం చెబుతుంది.

అటు ప్రకృతిలోనూ ఇటు సామాజిక విషయాలలోనూ కార్యాకారణ సంబంధం వస్తుగతమైనదే. అయితే ప్రకృతిలో కార్యాకారణ సంబంధాలు ప్రాకృతిక నియమాలకనుగుణంగా పని చేస్తాయి. వాటికి ఒక లక్ష్యం ఉండదు. అవి అలా జరుగుతూ ఉంటాయి. కాగా సామాజిక విషయాలలో చైతన్యయుతమైన, నిర్దిష్ట లక్ష్యంతో కూడిన కార్యాచరణ కార్యాకారణ సంబంధాన్ని ప్రభావితం చేస్తుంటుంది. ఆకలి కావడం అనేది శారీరక ధర్మం. కానీ ఆహారాన్ని సమకూర్చుకొని కడుపునింపుకోవడం అనే మనిషి చైతన్యయుతంగా చేసేపని. మనిషి చైతన్యయుత కార్యాల ద్వారా కొన్నింటిని పొందగలుగుతాడు. అయితే మానవుని చైతన్యయుతమైన లక్ష్య సహితమైన కృషి యొక్క ప్రభావం కార్యకారణ సంబంధపు వస్తుగత నియమబద్ధ స్వభావాన్ని నిరాకరించజాలదని గమనంలో ఉంచుకోవాలి. ప్రకృతిని మనకనుకూలంగా ఉపయోగించుకోవడానికి ఎప్పుడూ ప్రయత్నం జరుగుతూనే ఉంటుంది. కానీ ప్రకృతి నియమాన్ని మార్చడం కుదరదు. అయితే కార్యకారణ సంబంధం తెలియడం ద్వారానే మనం ప్రకృతిని, సమాజాన్ని అర్థం చేసుకోవడం, మనకనుకూలంగా మలచుకోవడం చేయగలుగుతాము.

సెల్ : 9948787660

నాయకత్వం- నైతిక విలువలు..!

అట్లూరి వెంకటరమణ

'మార్గాన్ని దాటేవాడు సమర్థుడు.. మార్గం చూపేవాడు నాయకుడు' అంటారు పెద్దలు. సృష్టి పుట్టినప్పటి నుండి నాయకత్వం కోసం ఏదో మార్గంలో పోరాటం జరుగుతూనే ఉంది. సహజ నాయకత్వ లక్షణాలతో ప్రజల మధ్య పుట్టి, ప్రజలలో మమేకమై వారిచే నాయకులుగా ఎన్నుకోబడ్డవాడు నిజమైన నాయకుడిగా పిలవబడతాడు. కానీ వ్యాపార వారసత్వంలా, రాజకీయ వారసత్వం ఈ రోజు దేశ రాజకీయాలలో పరిపాటిగా మారింది. వందల సంవత్సరాల క్రితం ప్రారంభమైన పార్టీలు మొదలు నిన్న మొన్న పుట్టిన ప్రాంతీయ పార్టీల వరకు 'వారసత్వాన్ని' ఆలంబనగా చేసుకుని నడుస్తున్నాయి. దీనిలో సమర్థతకు, ప్రజా సంక్షేమాభిలాషణలకు తావు ఉండటం లేదు. ఇది దేశానికి అత్యంత విషాదాన్ని మిగులుస్తోంది. మహాత్మాగాంధీ చెప్పినట్టు.. నీ చేతల వల్ల ఎలాంటి ఫలితాలు వస్తాయో నీకు తెలియదు కాని, నువ్వేమీ చేయకపోతే ఎలాంటి ఫలితాలు రావు. ప్రజా సంక్షేమం కోసం చేసే ఏ పనైనా సత్ఫలితాన్ని ఇస్తుంది. దానినుండే నాయకత్వానికి పరిపూర్ణత వస్తుంది.

నాయకత్వం అంటే దారి పొడవునా నడవటం కాదు.. బాట వెయ్యటం.. తోవ చూపటం. అభివృద్ధి వైపుగా ప్రాంతాన్ని, రాష్ట్రాన్ని, దేశాన్ని నడిపించగలిగే దూరదృష్టి, నిబద్ధత, నిజాయితీ, నైతిక విలువలు ఉన్నవాడే నాయకుడిగా పిలవబడతాడు. కీర్తింపబడతాడు. కాని, 30 సంవత్సరాలుగా దేశ రాజకీయ వ్యవస్థ కులం, మతం, ప్రాంతం, వర్గం ముఖ్యంగా ధనం మీద ఆధారపడి నడుస్తోంది. బహిరంగంగా మద్యం, ధనం పంపిణీ చేస్తూ ఎన్నికల భారతాన్ని అపహాస్యం చేస్తున్న తీరు గర్హనీయం. రోజురోజుకీ నాయకులకు ప్రజలకు మధ్య దూరం పెరుగుతోంది. ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించిన నాయకులు గెలుపు అనంతరం అదే ప్రజలకు కనీసం దర్శన భాగ్యం ఇవ్వకపోవడం, సమస్య పట్ల ఏ మాత్రం స్పందించకపోవడంతో అసలు ఎవరికి తమ కష్టాలు, బాధలు చెప్పుకోవాలో తెలియక ఎందుకు ఓట్లు వేసామా అనే బాధను వ్యక్తం చేస్తున్న స్థితి. ఎన్నికలంటే వెగటు కలిగే పరిస్థితి వచ్చింది. అదేవిధంగా డబ్బుకు ప్రజలు 'ఓటు' అమ్ముకునే స్థితి, నాయకులు కొనుగోలు చేసే పరిస్థితి దాపురించింది. 1947 నుండి ప్రారంభమైన భారతదేశ రాజకీయ ప్రస్థానం నిచ్చెన, మెట్ల్ల నిజాయితీ గల నాయక గణం నిస్వార్థ సేవాతత్పరత నుండి ఈరోజు ఏ స్థితికి వచ్చిందో సుస్పష్టం. మహాత్మా గాంధీ, పుచ్చలపల్లి సుందరయ్య వంటి దిగంతుల చేతనను చూసిన దేశం సమకాలిన రాజకీయాలలో అరుదైన నాయకుల కోసం తపించవలసి వస్తుంది. ఇదిలా కొనసాగితే ఎవరు ఎక్కువ డబ్బులు ఇస్తే వారికే ఓటు వేయాలేమో అన్న భావనకు యువత వచ్చేస్తుంది. ఇది ఆత్మహత్యా సదృశ్యం.

నాయకులారా! ప్రజలారా! ఓటరులారా! త్వరితగతిన ఈ స్థితికి చరమగీతం పాడండి. 'ప్రజల కొరకు, ప్రజల చేత, ప్రజల యొక్క' అనే రాజ్యాంగ స్ఫూర్తి మీలో నింపుకోండి. నువ్వు బాధ్యత తీసుకోకుండా గెలవలేవు. బాధ్యత తీసుకుంటే ఓడిపోవు అని అబ్దుల్ కలాం చెప్పిన మాటలు గుర్తు చేసుకోవాలి. నాయకత్వమంటే బాధ్యత. తనను గెలిపించిన వారిపట్ల కృతజ్ఞత. గెలవటానికి కావలసింది నాయకుని పట్ల ప్రజలకుండే అభిమానం, నమ్మకం తమకు సేవ చేయగలడనే విశ్వాసం. ఇవి మాత్రమే ఒక నాయకున్ని గుర్తించే అంశాలు. కాని, దురదృష్టవశాత్తూ ప్రజలకు ఏ మాత్రం సంబంధం లేని రాజకీయ వ్యవస్థ దేశంలో వేళ్లూనుకుంటుందేమో అన్న భావన కలుగుతోంది. ఆర్థిక, రాజకీయ అండదండలు లేకుండా సామాన్యులెవరూ రాజకీయ రంగంలో అడుగుపెట్టే పరిస్థితి లేదంటే అతిశయోక్తి లేదు. రాష్ట్రంలో ముగిసిన పురపాలక ఎన్నికలు కూడా పై పరిస్థితులకు అతీతమైనవి కావు. కులాల రిజర్వేషన్లతో మొదలై వివిధ దశలలో ఎన్నికల తీరు ఆందోళన కలిగిస్తోంది. పని మొదలు పెడితే ఆపద్దు.. మధ్యలో వదలిపెట్టవద్దు.. ఫలితం గురించి ఆలోచించకుండా పని పూర్తి చేయడమే మనిషి పని అని చాణుక్యుడు చెప్పారు. అసలు సేవకుడిగా ఉండాల్సిన వ్యక్తి ప్రజాసేవ అనే అసలు పని వదలిపెట్టి స్వార్థం అనే ఫలితం కోసం మాత్రమే రాజకీయ నాయకులు ప్రభుత్వ పాలనలోకి అడుగుపెట్టడం వల్ల సంక్షేమం అనేది మృగ్యమవుతోంది. దీనిని మార్చాల్సింది ప్రజల చైతన్యమే.

సెల్ : 9550776152

ఉపాధ్యాయ సంఘాల ఐక్యతే ముఖ్యం

వీరగోని పెంటయ్య

ఏ సమాజానికైనా దాని శీఘ్ర పురోభివృద్ధి కోసం విద్య ప్రధాన భూమిక పోషిస్తుంది. ఐరిష్ కవి ఆలివర్ గోల్డ్‌స్మిత్ రాసిన ద విలేజ్ స

రమణా.. బాక్సాఫీసు లోడెత్తాలిరా

అనిల్ రావిపూడి, దిల్‌రాజు, అనిల్ సుంకర

మహేష్‌బాబు, రష్మిక మందన్నా జంటగా విజయ శాంతి కీలక పాత్రధారిణిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో దిల్‌రాజు సమర్పణలో అనిల్ సుంకర నిర్మించిన చిత్రం 'సరిలేరు నీకెవ్వరు'. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ చిత్రం విజయవంతంగా ప్రదర్శితమవుతున్న నేపథ్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడుతూ, 'ఈ సంక్రాంతికి తెలుగు సినిమా కళకళలాడుతుంది. బాక్సాఫీసు దద్దరిల్లిపోతుంది. ఈ చిత్రాన్ని ఇంత పెద్ద హిట్ చేసి, మహేష్‌బాబు కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిపిన ఆయన అభిమానులకు, ప్రేక్షకులకు ధన్యవాదాలు. శుక్రవారం నుంచి ఒకటిన్నర నిమిషాల కామెడీ సన్నివేశాన్ని యాడ్ చేస్తున్నాం. రిపీటెడ్‌గా చూడాలనుకునే ఆడియెన్స్ కోసం ఇంకాస్త నవ్వులను బోనస్‌గా అందించబోతున్నాం. 'రమణా లోడెత్తాలిరా..' డైలాగ్‌కి ఊహించినదానికంటే ఎక్కువగా స్పందన లభిస్తుంది. అందుకే మేం కూడా 'రమణా బాక్సాఫీసు లోడెత్తాలిరా..' అంటున్నాం' అని అన్నారు.

'నేను ఇండస్ట్రీలోకి వచ్చి 22ఏండ్లు అవుతుంది. ఇలాంటి సంక్రాంతిని ఎప్పుడూ చూడలేదు. కేవలం ఐదు నెలల్లో సినిమాని పూర్తి చేసి అటు మహేష్, ఇటు అనిల్ రావిపూడి సరిలేరు మాకెవ్వరు అనిపించారు. ఆడియెన్స్ కూడా బాక్సాఫీసు కా బాప్ అనేలా కలెక్షన్లని అందించి, డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిబిటర్లు నిజమైన సంక్రాంతి ఇదే అనుకునేలా చేశారు. అనిల్ ఐదు సినిమాలు చేసి, ఐదుగురు హీరోలకు కెరీర్ బెస్ట్ చిత్రాలను అందించాడు. మా బ్యానర్‌కి కూడా అత్యధిక కలెక్షన్లని రాబట్టిన చిత్రాలను అందించారు. ఈ సినిమా మున్ముందు ఇంకా ఎంత కలెక్ట్ చేస్తుందనేది ఇప్పుడే చెప్పలేం. సంక్రాంతికి రావాలనే సంకల్పంతో పెద్ద స్టార్ అయి ఉండి కూడా వేగంగా షూటింగ్ కంప్లీట్ చేసిన మహేష్‌కి, ఈ సంక్రాంతికి ఇంతటి రెవిన్యూని ఇచ్చిన ఆడియెన్స్‌కి థ్యాంక్స్' అని దిల్‌రాజు తెలిపారు.

మరో నిర్మాత అనిల్ సుంకర మాట్లాడుతూ, 'సంక్రాంతి పండుగ ముగిసినా సంక్రాంతి సినిమాలకు పండుగ ఇంకా కొనసాగుతూనే ఉంది. మా చిత్రం మహేష్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచినందుకు చాలా సంతోషంగా ఉంది. ఇది దర్శకుడు అనిల్ రావిపూడికి బిగ్గెస్ట్ ఎచీవ్‌మెంట్. ఆయన కష్టానికి దక్కిన ప్రతిఫలమిది. సినిమాకి దిల్‌రాజు సహకారం మరువలేనిది. మేం అనుకున్న దానికంటే ఎక్కువ కలెక్షన్లు వస్తున్నాయి. తెలుగు చిత్ర పరిశ్రమలోనే ఇది బెస్ట్ సంక్రాంతి అని డిస్ట్రిబ్యూటర్స్ అంటున్నారు. అలాంటి సంక్రాంతిలో మా సినిమా ఉండటం ఆనందంగా ఉంది' అని చెప్పారు.

నవచిత్రం

ప్రభాస్‌కి తల్లిగా భాగ్యశ్రీ..!

భాగ్యశ్రీ

భాగ్యశ్రీ ఈపేరు వినగానే.. సంచలన విజయం సాధించిన 'మైనే ప్యార్ కియా' సినిమా కచ్చితంగా గుర్తొస్తుంది. కుటుంబ విలువలు, సున్నితమైన భావోద్వేగాల సమాహారంగా తెరకెక్కిన 'మైనే ప్యార్ కియా' సినిమా అప్పట్లో బాలీవుడ్‌లో విశేష ప్రేక్షకాదరణ పొంది భారీ కలెక్షన్లు రాబట్టింది. ఇందులో భాగ్యశ్రీ నటన ప్రేక్షకుల మనసుపై చెరగని ముద్ర వేసింది. తెలుగులో 'ఓంకారం', 'రాణా' చిత్రాల్లో కథానాయికగా నటించిన భాగ్యశ్రీ చాలా కాలం తర్వాత తెలుగు ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. ప్రభాస్ ప్రస్తుతం రాధాకృష్ణ కుమార్ దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. పూజా హెగ్డే కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని గోపీ కృష్ణ మూవీస్, యూవీ క్రియేషన్స్ పతాకాలపై కృష్ణంరాజు, వంశీ, ప్రమోద్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన సెట్‌లో చిత్రీకరణ జరుగుతుంది. ఇందులో ప్రభాస్ పాల్గొంటున్నట్టు ఓ ఫొటోని చిత్ర బృందం ఇటీవల విడుదల చేసిన విషయం విదితమే. ఇందులో కృష్ణంరాజు కూడా కీలక పాత్రలో నటించబోతున్నారు. ఓ కొత్త తరహా లవ్ స్టోరీగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. దీనికి 'జాన్' అనే టైటిల్ వినిపిస్తుంది. ఇందులో ప్రభాస్‌కి తల్లిగా నటి భాగ్యశ్రీ నటించనున్నట్టు సమాచారం. ఈ పాత్ర కోసం ఆమెని చిత్ర బృందం సంప్రదించగా, నటించేందుకు సుముఖతని వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. ఇందులో ఆమె పాత్ర చాలా కీలకంగా ఉంటుందనే వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు కాజల్ కూడా గెస్ట్‌గా మెరవనుందట.

నారప్ప షూటింగ్ షురూ చేశాడు

వెంకటేష్

వెంకటేష్ హీరోగా శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో 'నారప్ప' అనే చిత్రం రూపొందుతుంది. సురేష్ ప్రొడక్షన్స్ ప్రై.లి. వి.క్రియేషన్స్ పతాకాలపై డి.సురేష్‌బాబు, కలైపులి ఎస్.థాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రం బుధవారం అనంతపురం జిల్లా ఉరవకొండలోని పాల్తూరి గ్రామంలో ప్రారంభమైంది. హీరో వెంకటేష్‌పై మొదటి సన్నివేశాన్ని చిత్రీకరించారు. ఈ సందర్భంగా చిత్ర బృందం చెబుతూ, "ఎఫ్2', 'వెంకీమామ' వంటి వరుస బ్లాక్‌బస్టర్ హిట్స్‌తో దూసుకెళ్తున్న వెంకటేష్ నటిస్తున్న 74వ చిత్రమిది. తమిళ్‌లో బ్లాక్‌బస్టర్ హిట్‌గా సంచలనం సృష్టించిన 'అసురన్' చిత్రానికి రీమేక్‌గా తెరకెక్కిస్తున్నాం. చిత్ర టైటిల్‌ని రివీల్ చేస్తూ విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. 'నారప్ప' గెటప్‌లో విక్టరీ వెంకటేష్ లుక్ చాలా ఇంటెన్స్‌గా ఉంది. మాస్ గెటప్‌లో పూర్తి వైవిధ్యంగా కనిపిస్తూ సర్‌ప్రైజ్ చేస్తున్నారు. రాయలసీమలోని అనంతపురం పరిసర ప్రాంతాల్లోని రియలిస్టిక్ లొకేషన్లలో కీలక సన్నివేశాలను మొదటి షెడ్యూల్‌లో చిత్రీకరించనున్నాం. పూర్తి వివరాలను త్వరలో వెల్లడించనున్నాం' అని పేర్కొంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: శ్యామ్.కె నాయుడు, సంగీతం: మణిశర్మ, ఎడిటర్: మార్తాండ్ కె. వెంకటేష్, ఆర్ట్: గాంధీ నడికుడికర్.

ఆ అనుభవమే పోరాడేలా చేసింది

దీపికా పదుకొనె

'డిప్రెషన్‌ని నేనూ అనుభవించాను. ఆ అనుభవమే మానసిక రుగ్మతలపై పోరాడేలా చేసింది. అంతేకాదు 'లైవ్ లవ్ లాఫ్' ఫౌండేషన్‌ని స్థాపించేలా చేసింది' అని బాలీవుడ్ నటి దీపికా పదుకొనె అన్నారు. తాజాగా ఆమె స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక(డబ్ల్యూ ఈఎఫ్) వార్షిక సదస్సులో ప్రతిష్టాత్మక క్రిస్టల్ అవార్డుని అందుకున్నారు. మానసిక రుగ్మతలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు దీపిక చేస్తున్న కృషికిగానూ ఈ అరుదైన పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా దీపికా మాట్లాడుతూ, 'మానసిక రుగ్మతలపై నేను పెంచుకున్న ప్రేమ, ద్వేషమే నాకు జీవితం గురించి చాలా నేర్పించాయి. ఈ సందర్భంగా దీని బారిన పడిన వారికి నేను చెప్పేది ఒక్కటే, మానసిక రుగ్మతల కోసం వరల్డ్ ఎకానమీలో ట్రిలియన్ డాలర్లని ఖర్చు చేస్తున్నట్టు తేలింది. కానీ మీరు ఎప్పుడూ ఒంటరి కాదు. డిప్రెషన్ సాధారణమైనదే అయినా చాలా తీవ్రమైనది కూడా. ఇతర రోగాల మాదిరిగానే ఇది కూడా ఒక జబ్బు మాత్రమే. దాన్ని మనకు మనమే నయం చేసుకోగలమని అర్థం చేసుకోవాలి. కుంగుబాటుని నేనూ అనుభవించాను. అది ఇప్పుడు 'లైవ్ లవ్ లాఫ్' ఫౌండేషన్ స్థాపించేలా, మానసిక రుగ్మతలపై పోరాడేలా చేసింది' అని తెలిపింది. దీపికా క్రిస్టల్ అవార్డు అందుకోవడంపై ఆమె భర్త, నటుడు రణ్‌వీర్ సింగ్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. 'అమేజింగ్. నువ్వు నన్ను చాలా గర్వపడేలా చేశావు బేబీ' అని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసి అభిమానులతో షేర్ చేసుకున్నారు.

సినిమాకి రీప్లేస్‌మెంట్ లేదు

వి.ఐ.ఆనంద్

'నా దృష్టిలో కాన్సెప్ట్ చిత్రాలు, కమర్షియల్ చిత్రాలు వేరు కాదు. అది తప్పుడు అభిప్రాయం. కాన్సెప్ట్‌ని, కమర్షియల్ అంశాలను మేళవించి ఓ కొత్త రకమైన సినిమా తీసేందుకు ప్రయత్నించాను. 'డిస్కోరాజా' కూడా అలాంటి చిత్రమే అవుతుంది' అని అంటున్నారు దర్శకులు వి.ఐ.ఆనంద్. రవితేజ, నభా నటేష్, పాయల్ రాజ్‌పుత్, తాన్యా హోప్ హీరోహీరోయిన్లుగా వి.ఐ.ఆనంద్ దర్శకత్వంలో రూపొందిన 'డిస్కోరాజా' చిత్రం రిపబ్లిక్ డేని పురస్కరించుకుని ఈ నెల 24న విడుదల కానుంది.

ఈ సందర్భంగా బుధవారం వి.ఐ.ఆనంద్ మీడియాతో మాట్లాడుతూ, 'సైన్స్ ఫిక్షన్ నా ఫేవరేట్ జోనర్. ఫాంటసీ అంశాలను, అలాంటి చిత్రాలను ఇష్టపడతాను. సైన్స్ ఫిక్షన్ డ్రామాగా ఈ చిత్రాన్ని రూపొందించా. పదేండ్ల క్రితం ఈ ఐడియా వచ్చింది. మన దేశంలోనే ఓ బయో కెమికల్ ల్యాబ్ వాళ్ళు దీనిపై పరిశోధన చేసినట్టు ఓ ఆర్టికల్ చదివాను. అయితే వారి పరిశోధన విజయవంతం కాలేదు. ఒకవేళ ఆ రీసెర్చ్ సక్సెస్ అయితే ఎలా ఉంటుందనే దానికి తెరరూపమే ఈ చిత్రం. కాన్సెప్ట్, కమర్షియల్ అంశాల్ని బ్యాలెన్స్ చేస్తూ తీసిన చిత్రమే ఇది. కథ పరంగా ఇది ప్రస్తుతం, ఫాంటసీ, రెట్రో అనే మూడు కాలాల్లో సాగుతుంది. ఇందులో రవితేజ డిస్కో మ్యూజిక్‌కి చెందిన గ్యాంగ్‌స్టర్‌గా కనిపిస్తారు. మూడు కాలాల్లో ఆయన ఎలా మారాడనేది ఆసక్తికరం. డిస్కోరాజా పాత్రలో అద్భుతంగా నటించారు. నిజం చెప్పాలంటే ఈ కథని రవితేజని దృష్టిలో పెట్టుకునే రాశాను. ఆయన మాత్రమే ఇలాంటి క్యారెక్టర్‌కి న్యాయం చేయగలరు. రవితేజలోని స్పీడ్, ఎనర్జీ, హ్యూమర్, కామెడీ, యాటిట్యూడ్, మాస్ ఎలిమెంట్స్ అన్నీ ఇందులో ఉంటాయి. కాకపోతే వాటిని డిఫరెంట్‌గా ప్రజెంట్ చేశాం. రవితేజ తన నటనతో పాత్రని, ఆయా సన్నివేశాలను ఎలివేట్ చేస్తారు. నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్తారు. ఇందులో రవితేజ నటన స్టయిలిష్‌గా ఉంటుంది. ఆయనలోని కొత్త యాంగిల్‌ని చూస్తాం. అంతేకాదు ఆయన టాప్ 5 పాత్రల్లో ఇది నిలుస్తుందని నమ్ముతున్నా. ఐస్‌లాండ్‌లో పలు కీలక అంశాలను తెరకెక్కించాం. అక్కడ చిత్రీకరణ చాలా రిస్కీతో కూడినదైనా సినిమాకి ముఖ్యం కావడంతో తెరకెక్కించాం. ప్రముఖ హాలీవుడ్ దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ రూపొందించిన 'ఇంటర్‌స్టెల్లార్' కూడా ఆయా లోకేషన్స్‌లోనే చిత్రీకరించారు. అందుకే మేం కూడా ఈ చిత్రాన్ని అక్కడే షూట్ చేశాం. ఆ ఎపిసోడ్ సినిమాకి హైలైట్ అవుతుంది. టైటిల్‌లో ఉన్న బట్టర్‌ఫ్లైకి సినిమాలో మంచి వివరణ ఉంటుంది. బాబీ సింహా చెన్నైకి చెందిన గ్యాంగ్‌స్టర్‌గా కనిపిస్తారు. ఆయన పాత్రలో చాలా ఇంటెన్సిటీ ఉంటుంది. 'జిగర్తాండా' తర్వాత అంతటి పాత్ర అవుతుంది. హీరోయిన్లలో పాయల్ రాజ్‌పుత్ రెట్రో వెర్షన్‌లో కనిపిస్తారు. ఆమె పాత్ర చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. అలాగే నభా నటేష్ ఢీల్‌కి చెందిన బ్యాంక్ ఎంప్లాయ్‌గా, తాన్యా సైంటిస్ట్‌గా కనిపిస్తారు. ముగ్గురు హీరోయిన్ల పాత్రలకు ప్రాధాన్యత ఉంటుంది. కచ్చితంగా సినిమా ఆడియెన్స్‌కి కొత్త అనుభూతినిస్తుంది. దీనికి సీక్వెల్ ప్లాన్ కూడా ఉంది. అయితే ఇది రిజల్ట్‌ని బట్టి ఉంటుంది. నా గత చిత్రం 'ఒక్క క్షణం' ఫెయిల్యూర్‌కి కారణమేంటో తెలియదు. క్రిటికల్‌గా నాకు మంచి పేరు వచ్చింది. నెక్స్ట్ గీతా ఆర్ట్స్‌లో ఓ చిత్రం చేయాల్సి ఉంది. అల్లు అర్జున్‌తో కూడా చర్చలు జరుగుతున్నాయి. బలమైన కంటెంట్ లేకపోతే సినిమాలు చేయలేను. ఇక వెబ్ సిరీస్ ఎంతగా విస్తరించినా, సినిమాని రీప్లేస్ చేసే మాధ్యమం మరేదీ లేదు' అని అన్నారు.

అక్షరాల రూ.120 కోట్లు..!

అక్షయ్ కుమార్

గతేడాది తన సినిమాలతో దాదాపు వెయ్యికోట్ల బిజినెస్ చేసి అందర్ని సర్‌ప్రైజ్ చేశాడు అక్షయ్ కుమార్. ఇప్పుడు రెమ్యూనరేషన్ విషయంలో కూడా అందరికీ షాక్ ఇస్తున్నాడు. తన తదుపరి సినిమాకి ఏకంగా రూ.120కోట్లు పారితోషికంగా తీసుకోబోతున్నాడట. ఆనంద్.ఎల్.రాయ్ దర్శకత్వంలో అక్షయ్ కుమార్ ఓ చిత్రంలో నటించేందుకు చర్చలు జరుగుతున్నాయి. ఇందులో తమిళ కథానాయకుడు ధనుష్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆయనకు జోడీగా సారా అలీ ఖాన్ నటించనుంది. విభిన్న కథాంశంతో రూపొందే ఈ చిత్రంలో హీరోగా నటించేందుకుగానూ అక్కీ రూ.120కోట్ల పారితోషికాన్ని డిమాండ్ చేశారట. తన సినిమాలు బాక్సాఫీసు వద్ద మినిమమ్ రూ.200కోట్లు వసూలు చేస్తున్నాయి. గతేడాది విడుదలైన ఆయన చిత్రాలు దాదాపు అన్ని రెండు వందల కోట్ల క్లబ్‌లోకి చేరాయి. దీనికితోడు శాటిలైట్, ఇతర ప్రీ రిలీజ్ బిజినెస్ కూడా బాగా జరుగుతున్న నేపథ్యంలో అక్షయ్ ఈ మొత్తాన్ని డిమాండ్ చేస్తున్నారట. ఇదిలా ఉంటే, అక్షయ్‌కి అడిగినంత ఇచ్చేందుకు మేకర్స్ కూడా సుముఖంగా ఉండటం విశేషం. ఇదే నిజమైతే భారత్‌లో అత్యధిక పారితోషికం అందుకుంటున్న హీరోగా అక్షయ్ సరికొత్త రికార్డు సృష్టిస్తారు. ప్రస్తుతం 'సూర్యవంశీ', 'లక్ష్మీ బాంబ్', 'బచ్చన్ పాండే', 'పృథ్వీరాజ్' చిత్రాల్లో అక్కీ నటిస్తున్నారు.

ఉప్పెనగా రాబోతున్నాడు..

వైష్ణవ్ తేజ

చిరంజీవి మేనల్లుడు, సాయితేజ్ తమ్ముడు పంజా వైష్ణవ్ తేజ్ హీరోగా పరిచయం అవుతున్న చిత్రానికి 'ఉప్పెన' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో సుకుమారు రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్ పతాకాలపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇందులో కృతి శెట్టి కథానాయికగా పరిచయం అవుతుండగా, విజయ్ సేతుపతి ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. ఈ సందర్భంగా చిత్ర చిత్ర బృందం చెబుతూ, 'భిన్నమైన కథాంశంతో రూపొందుతున్న ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. పూరీలో జరుగుతున్న తాజా షెడ్యూల్‌లో హీరోహీరోయిన్‌తోపాటు బ్రహ్మాజీ పాల్గొంటున్నారు. రాక్‌స్టార్ దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి శ్యామ్‌దత్ సైనుదీన్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. సాయిచంద్ మరో కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్ర ఫస్ట్‌లుక్‌ని నేడు(గురువారం) సాయంత్రం విడుదల చేయనున్నాం' అని తెలిపింది. ఈ చిత్రానికి ఎడిటర్: నవీన్ నూలి, ఆర్ట్: మౌనిక, రామకృష్ణ.

తొలిసారి పవన్‌కళ్యాణ్ సరసన..!

ప్రగ్యా జైశ్వాల్

'కంచె' చిత్రంతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న ప్రగ్యా జైశ్వాల్ చివరగా 'ఆచారి అమెరికా యాత్ర'లో మెరిసింది. ఆ తర్వాత ఆమెకు తెలుగులో అవకాశాలు రాలేదు. తెలుగు ప్రేక్షకులు ఆమెను పూర్తిగా మర్చిపోయిన నేపథ్యంలో ప్రగ్యాని ఓ భారీ బంపర్ ఆఫర్ వరించినట్టు సమాచారం. చాలా గ్యాప్ తర్వాత తెలుగులో నటించడం ఓ విశేషమైతే, ఏకంగా పవన్ కళ్యాణ్ సరసన నటించే లక్కీ ఆఫర్‌ని దక్కించుకోవడం మరో విశేషం. పవన్ కళ్యాణ్ రీఎంట్రీ ఇస్తూ 'పింక్' రీమేక్‌లో నటిస్తున్న విషయం విదితమే. ఈ చిత్ర షూటింగ్ ఇటీవలే ప్రారంభమైంది. వేణు శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్నారు. దీంతోపాటు క్రిష్ దర్శకత్వంలో పవన్ ఓ సినిమాకి సైన్ చేశారట. మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో పీరియాడికల్‌గా ఈ చిత్రం ఉండబోతుందట. ఇందులో పూజా హెగ్డే కథానాయికగా నటించబోతున్నట్టు గతంలో ఓ వార్త వినిపించింది. అయితే తాజాగా ప్రగ్యాని ఫైనల్ చేసినట్టు తెలుస్తోంది. ఈ వారంలోనే ఈ సినిమా కూడా ప్రారంభం కానుందట. ఇదే నిజమైతే ప్రగ్యా కెరీర్ బిగ్ టర్న్ తీసుకోబోతుందని వేరే చెప్పక్కర్లేదు.

బైలింగ్వల్ స్పోర్ట్స్ డ్రామా..

నిఖిల్ కుమార్

'జాగ్వార్' చిత్రంతో ఆకట్టుకున్న కన్నడ హీరో నిఖిల్ కుమార్ తాజాగా మరో బైలింగ్వల్ చిత్రంతో తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. విజయ్ కుమార్ కొండా దర్శకత్వంలో ఓ సినిమా చేయబోతున్నారు. బుధవారం నిఖిల్ కుమార్ పుట్టిన రోజుని పురస్కరించుకుని ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. ఆ విశేషాలను చిత్ర బృందం చెబుతూ, 'కన్నడ పరిశ్రమలో తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకున్న నిఖిల్ కుమార్ హీరోగా సౌత్‌లో అగ్ర మ్యూజిక్ కంపెనీగా రాణిస్తున్న లహరి మ్యూజిక్ నిర్మాణంలోకి అడుగుపెడుతూ ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. అందమైన ప్రేమకథ, యాక్షన్ అంశాల మేళవింపుగా స్పోర్ట్స్ డ్రామాగా ఈ చిత్రం రూపొందబోతుంది. భారీ బడ్జెట్‌తో నిర్మాత చంద్రు మనోహరన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్‌ని ప్రారంభించనున్నాం. కన్నడలో అగ్ర సంగీత దర్శకుడిగా రాణిస్తున్న అర్జున్‌జన్యా ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే సినిమాకి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడిస్తాం' అని తెలిపింది.

మహా శివరాత్రి కానుక

అర్చన

అన్నపూర్ణమ్మ, మాస్టర్ రవితేజ ప్రధాన పాత్రధారులుగా, బాలాదిత్య, అర్చన జంటగా, జమున కీలక పాత్రలో నటిస్తున్న చిత్రం 'అన్నపూర్ణమ్మగారి మనవడు'. నర్రా శివనాగేశ్వరరావు దర్శకత్వంలో ఎం.ఎన్.ఆర్ చౌదరి నిర్మించారు. విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా గురించి నిర్మాత ఎం.ఎన్.చౌదరి మాట్లాడుతూ, 'స్వచ్ఛమైన పల్లెటూరి ప్రేమలను తెలియజేస్తూ, ఉమ్మడి కుటుంబాలలో ఉన్న మానవ సంబంధాలను సమ్మిళితం చేసి ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. టైటిల్ పాత్రధారులుగా సీనియర్ నటి అన్నపూర్ణమ్మ, మాస్టర్ రవితేజ నటించారు. సెన్సార్ పూర్తి చేసుకుని క్లీన్ యు సర్టిఫికెట్ పొందిన ఈ చిత్రాన్ని మహా శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 21న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నాం. కొంతమంది మిత్రులు, శ్రేయోభిలాషుల సలహా మేరకు ఈ చిత్రాన్ని అమృత, ప్రణయ్‌లకు అంకితమిస్తున్నాం' అని అన్నారు.

డిఫరెంట్ యాక్షన్ థ్రిల్లర్

సలోని మిశ్రా

శికుమార్.బి దర్శకుడిగా పరిచయం అవుతూ రూపేష్ కుమార్ చౌదరి, సలోని మిశ్రా జంటగా రూపొందుతున్న చిత్రం '22'. మా ఆయి ప్రొడక్షన్స్ పతాకంపై సుశీలాదేవి నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలోని హీరోయిన్ సలోని గ్లింప్స్‌ని రిపబ్లిక్ డేని పురస్కరించుకుని బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా యూనిట్ చెబుతూ, 'ప్రముఖ దర్శకులు పూరీ జగన్నాధ్, వి.వి.వినాయక్, మారుతి వంటి దర్శకుల వద్ద దర్శకత్వ శాఖలో పనిచేసిన శివకుమార్ దర్శకుడిగా మారి ఈ డిఫరెంట్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇటీవల పూరీ జగన్నాధ్ విడుదల చేసిన హీరో ఫస్ట్‌లుక్ గ్లింప్స్‌కి మంచి స్పందన లభించింది. తాజాగా హీరోయిన్ గ్లింప్స్‌లో సలోని మిశ్రా పోలీస్ ఆఫీసర్‌గా స్టయిలిష్ లుక్‌లో ఆకట్టుకుంటోంది. దర్శకుడి శివకిది తొలి చిత్రమైనా చాలా స్టయిలిష్‌గా తెరకెక్కిస్తున్నారు. త్వరలోనే సినిమా విడుదలకు ప్లాన్ చేస్తున్నారు' అని చెప్పింది. విక్రమ్ జీత్ విర్క్, దేవిప్రసాద్, జయప్రకాష్, రవి వర్మ, శశిధర్ కోసూరి, ఫిదా శరణ్య, రాజశ్రీనాయర్, పూజా రామచంద్రన్, కృష్ణ చైతన్య, ఆఫ్ఘనిస్తాన్ రామరాజు, బేబీ సంస్మృతి, మాస్టర్ తరుణ్, మాస్టర్ దేవాన్ష్, బేబీ ఓజల్ ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ : బి.వి. రవికిరణ్, సంగీతం: సాయికార్తీక్, ఎడిటింగ్: శ్యామ్ వాడవల్లి.

epaper.navatelangana.com

టిఫిన్లు, ఇడ్లి, అట్టు వంటి వాటికి అల్లం చట్నీ, లేదా కొబ్బరి చట్నీ వంటివి సాధారణంగా అందరికి తెలిసినవే. కానీ ఫాస్ట్ ఫుడ్స్ అయిన పిజ్జాలు, బ్రెడ్ బర్గర్ల వంటి వాటికి టమాటా కెచప్, లేదా తియ్యటి చిల్లీ సాస్ వంటివి వాడుతారు. అయితే ఇవి కొనాలంటే బోలెడు డబ్బు ఖర్చుచేయాలి. అందుకే వీటిని మనం ఇంట్లోనే సులభంగా తయారుచేసుకోవచ్చు. దీనివల్ల డబ్బు ఆదాతో పాటు.. శుభ్రంగా తయారుచేసుకున్నామన్న తృప్తి మిగులుతుంది.

వావ్ సాస్!

టమాట సాస్

కావాల్సిన పదార్థాలు : టమాటాలు- 10, బటర్- రెండు చెంచాలు, ఆలివ్‌నూనె- రెండు చెంచాలు, ఉల్లిపాయ- ఒకటి, క్యాప్సికమ్- ఒకటి, క్యారెట్- ఒకటి, వెల్లుల్లి రేకులు- నాలుగు, బిర్యాని ఆకు- ఒకటి, కృష్ణతులసి ఆకులు- పావుకప్పు, ఉప్పు- తగినంత, సెలరీకాడలు- రెండు(సూపర్ మార్కెట్లో దొరుకుతాయి)

తయారీ విధానం

మరుగుతున్న నీటిలో టమాటాలని వేసి ఒక నిమిషం పాటు ఉంచి తర్వాత చల్లని నీటిలో వేసుకోవాలి. ఇలా చేస్తే టమాటాలపైన ఉండే స్కిన్ సులభంగా ఊడి వచ్చేస్తుంది. మధ్యలో గింజలు తీసేసి సన్న ముక్కలుగా చేసుకుని మిక్సీలో వేసి మెత్తని ప్యూరీల చేసుకోవాలి. ఇప్పుడు ఒక పాన్‌లో ఆయిల్, బటర్ వేసుకుని కరిగిన తర్వాత అందులో ఉల్లిపాయముక్కలు, క్యారెట్, క్యాప్సికమ్, వెల్లుల్లిరేకులు, తులసి ఆకులు చాలా సన్నగా తరిగి వేయాలి. ఎంత సన్నగా అంటే పాన్‌లో మగ్గుతున్నప్పుడు వాటి ఆకృతి తెలియకూడనంత సన్నగా తరిగి వేయాలి. మగ్గుతున్నప్పుడు ఉప్పు, సెలరీ కాడలు, బిర్యానీ ఆకులు వేసుకోవాలి. కనీసం గంటపాటు సన్నమంట మీద సాస్‌ని మగ్గనివ్వాలి. చివరిగా బిర్యానీ ఆకు, సెలరీ కాడలు తీసి పారేయాలి. చల్లార్చుకున్న సాస్‌ని డబ్బాల్లో నిల్వ చేసుకోవడమే. దించే ముందు కావాలనుకుంటే ఇటాలియన్ స్పైస్ పౌడర్స్ అని దొరుకుతాయి. అవి కూడా వేసుకోవచ్చు.

మిర్చితో..

కావాల్సిన పదార్థాలు : పచ్చిమిర్చి- 25 నుంచి 30, ఉల్లిపాయ- ఒకటి, వెల్లుల్లి- ఆరు నుంచి ఎనిమిది, పంచదార- చెంచా, ఉప్పు- తగినంత, వెనిగర్- నాలుగు చెంచాలు, నీళ్లు- ఒకటిన్నర కప్పు, నూనె- చెంచా.

తయారీ విధానం:

పచ్చిమిర్చిని తొడిమలు తీసి తడిలేకుండా తుడిచి పెట్టుకోవాలి. వీటిని చిన్నముక్కలుగా తరగాలి. ఒక పాన్‌లో నూనె వేసుకుని వేడెక్కాక అందులో సన్నగా తరిగిన మిర్చి, వెల్లుల్లి పలుకులు, ఉల్లిపాయ తరుగు వేసి వేయించుకోవాలి. ఒక నిమిషం తర్వాత దాంట్లో ఉప్పు, పంచదార, ఒకటిన్నర కప్పునీళ్లు వేసి పావుగంట పాటు ఉడికించుకోవాలి. చల్లార్చుకుని మిక్సీలో మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత నాలుగు చెంచాల వెనిగర్ వేసుకోవాలి. దీన్ని ఫ్రిజ్‌లో ఉంచితే చాలా రోజులు నిల్వ ఉంటుంది. దీనిని ఇండియనైజ్ చేసుకోవాలని అనుకుంటే పాన్‌లో వేయించేటప్పుడు జీలకర్ర, ఇంగువ కూడా వేసుకుంటారు. పకోడీ, కచోరీ, సమోసా, గోబీ మంచూరియా వంటివాటిల్లోకి ఈ చిల్లీ సాస్ బాగుంటుంది.

ఎండుమిర్చితో...

కావాల్సిన పదార్థాలు : ఎర్ర క్యాప్సికమ్- ఆరు (కొద్దిపాటి ఆయిల్‌లో వేయించి స్కిన్ తీసేసినవి), ఎండుమిర్చి- 100గ్రా, టమాటాలు- పై తోలు తీసి విత్తనాలు తీసేయాలి, వెల్లుల్లిపాయ రెబ్బలు- ఐదు, అల్లంముక్క- చిన్నది, పంచదార- 450గ్రా, వైట్‌వైన్ వెనిగర్- 350గ్రా, ఉప్పు- రెండు చెంచాలు, నల్లమిరియాల పొడి- చిటికెడు, బాల్సమిక్ వెనిగర్(ముదురు గోధుమరంగులో చిక్కగా ఉంటుంది)- చెంచా.

తయారీ విధానం:

క్యాప్సికమ్, అల్లం, వెల్లుల్లి, ఎండుమిర్చి, టమాటా అన్నింటిని మిక్సీలో రుబ్బుకోవాలి. పాన్‌లో పంచదార, వైట్‌వైన్ వెనిగర్, ఉప్పు, బల్సామిక్ వెనిగర్ వేసి వేడి చేసుకోవాలి. అవి మరుగుతున్నప్పుడు క్యాప్సికమ్ ముద్ద, మిరియాలపొడి వేసి కలిపేసుకోవాలి. సన్నటిమంటపై ఉడికించుకుంటే స్వీట్‌చిల్లీ సాస్ సిద్ధం.

ఆల్మండ్ సాస్...

శనగలతో...

కావాల్సిన పదార్థాలు : రాత్రంతా నానబెట్టిన కాబూలి శనగలు(పెద్ద శనగలు)- 150గ్రా, వెల్లుల్లిరెబ్బ- ఒకటి, పావుకప్పు- ఆలివ్‌నూనె, తాజా నిమ్మరసం- రెండు చెంచాలు, తెల్లనువ్వులను నూనె లేకుండా వేయించి రుబ్బుకున్న పేస్ట్- రెండు చెంచాలు, జీలకర్రపొడి- చెంచా, కల్లుప్పు- తగినంత, చిల్లీఫ్లేక్స్- పావుచెంచా

తయారీ విధానం:

ఉప్పువేసి శనగలని మెత్తగా ఉడకబెట్టుకోవాలి. చల్లారిన తర్వాత వాటిని వడకట్టి నువ్వుల పేస్ట్, ఉప్పు, జీలకర్రపొడి, వెల్లుల్లి, నిమ్మరసం వేసి మెత్తగా పేస్ట్‌లా రుబ్బుకోవాలి. ఇందులో తగినంత ఆలివ్‌ఆయిల్ వేసి కలుపుకోవాలి. నూనె వేడి చేసుకోవాల్సిన అవసరం లేదు. ఇందులో పుదీనా, కొత్తిమీర వేసుకుని రుబ్బుకుంటే గ్రీన్ హమ్మూస్ సిద్ధం. ఇందులో నీళ్లు చాలా తక్కువగా వేసుకోవాలి. రెండు చెంచాలకు మించి నీటిని వాడకూడదు. హమ్మూస్‌ని బ్రెడ్, చిప్స్ ఇలా కరకరలాడే ఏ స్నాక్స్‌తో అయినా కలిపి తినొచ్చు. ఆరోగ్యదాయకం కూడా!

అరటితో అందం

అన్ని కాలాల్లో లభించటమే గాక చౌకగానూ లభించే పండు అరటి. ఆకట్టుకొనే రంగు , కమ్మని రుచితో పాటు సులభంగా జీర్ణమయ్యే అరటి అన్ని వయసుల వారికీ ఇష్టమైన ఆహారం. ఆరోగ్యానికి ఎన్నో విధాలా పనికొచ్చే అరటి పండు అందానికి చేసే మేలు గురించి తెలుసుకొందాం.

- ఒక అరటి పండు గుజ్జుకి చెంచా తేనె కలిపి ఆ మిశ్రమాన్ని చర్మానికి రాసుకుంటే విటమిన్ ఏ లోపం నివారించబడి, పొడిబారిన చర్మం కాంతిని సంతరించుకుంటుంది.
- అరటి పండు గుజ్జును కళ్లకింద ఏర్పడిన నల్లని వలయాల మీద రాసి ఆరిన తర్వాత చల్లటి నీటితో కడిగితే నలుపు పోతుంది.
- పగిలిన మడమలకు రోజూ అరటి పండు గుజ్జు రాసి పావుగంట తర్వాత కడుగుతుంటే వారంలో మంచి మార్పు కనిపిస్తుంది.
- ఒక అరటి పండు గుజ్జు, అర కప్పు పెరుగు కలిపి జుట్టుకు పట్టించి అరగంట తర్వాత చల్లని నీటితో కడిగితే జుట్టు రాలడం, చుండ్రు సమస్యలు పరిష్కారం అవుతాయి.
- మొటిమలు ఉన్నవారు అరటి తొక్కతో 5 నిమిషాలు ముఖాన్ని మర్దన చేస్తే వారంలో మొటిమలు మాయమవుతాయి.
- అరటి తొక్క గుజ్జుకు గుడ్డుసొన కలిపి ఆ మిశ్రమాన్ని ముఖమంతా పట్టించి 10 నిమిషాల తర్వాత చన్నీటితో కడిగితే ముఖం మృదువుగా మారుతుంది. ❄

కలిపి తింటే కలదు లాభం

ఆహారపదార్థాల్లో కొన్నింటిని నేరుగా తినేకంటే వేరే వాటితో కలిపి తింటే మరిన్ని పోషకాలు సమకూరటమే గాక ఆరోగ్యానికీ మేలు చేకూరుతుంది. ఈ విషయంలో పోషకాహార నిపుణులు సూచిస్తున్న కొన్ని కీలక అంశాలు..

తృణధాన్యాలు, ఉల్లిపాయ: తృణధాన్యాలు(జొన్నలు, రాగులు, సజ్జలు, ఊదలు, కొర్రలు, అరికెలు, వరిగెలు..వంటివి), మొక్కజొన్న, ముడి బియ్యం, బార్లీ, గోధుమల్లో తగినంత మొత్తంలో ఐరన్, జింక్ ఉంటాయి. అయితే సల్ఫర్ ఉన్న పదార్థాలతో బాటు వీటిని తీసుకున్నప్పుడే ఈ ధాన్యాల్లోని ఐరన్, జింక్ వంటివి పూర్తిగా శరీరంలోకి శోషించబడతాయి. అందుకే వీటిని సల్ఫర్ అధికంగా ఉండే ఉల్లిపాయలతో కలిపి తీసుకోవాలి.

సాల్మన్ చేప, పసుపు: గొప్ప పోషకాలున్న సముద్రపు చేప..సాల్మన్. తక్కువ పిండిపదార్థాలు, ఎక్కువ ప్రొటీన్లతో బాటు గుండె ఆరోగ్యానికి కొండంత అండగా నిలిచే ఒమెగా-3 ఫ్యాటీ ఆమ్లాలనూ కలిగి ఉంటుంది. అయితే యాంటి-ఇన్‌ఫ్లమేటరీ, గాయాలను నయం చేసే పసుపుతో కలిపి దీన్ని తీసుకున్నప్పుడే ఈ రెండింటి గుణాలు పూర్తిగా శరీరానికి అందుతాయి. ఈ రెండింటినీ కలిపి వాడటం వల్ల నాడీవ్యవస్థ బలోపేతం, రక్తంలో మంచి కొలెస్ట్రాల్(హెచ్‌డిఎల్) పెరుగుదలతో బాటు చెడుకొలెస్ట్రాల్ తగ్గటం, క్యాన్సర్ బాధితుల్లో కణాల పెరుగుదల నెమ్మదించటం వంటి మార్పులు కలుగుతాయి.

చిక్కుళ్లు, కూరగాయలు: చిక్కుడు గింజల్లో బోలెడన్ని ప్రొటీన్స్, తగినంత ఐరన్ ఉంటాయి. ఈ చిక్కుడు గింజలను విటమిన్ సి ఉండే కూరగాయలు, పాలకూర, మొలకలు, బంగాళదుంపలతో కలిపి తీసుకోవాలి. అప్పుడు.. చిక్కుళ్లలోని ఐరన్ శోషణకు కూరగాయల్లోని విటమిన్-సి సహకరిస్తుంది. దీనివల్ల అధిక బరువు సమస్య దారికొస్తుంది.

టమోటా, ఆలివ్‌నూనె: విటమిన్-సి, లైకోపీన్ వంటి యాంటి ఆక్సిడెంట్స్ పుష్కలంగా లభించే టమాటను విరివిగా వాడేవారికి అకాల వృద్ధాప్య లక్షణాలు, క్యాన్సర్, ఆస్టియోపోరోసిస్, క్యాటరాక్ట్ వంటి సమస్యలు త్వరగా రావు. అయితే టమాటాలకు ఆలివ్ నూనె జోడిస్తే లైకోపీన్ మరింతగా శరీరంలోకి శోషించబడుతుంది. దీనివల్ల మంచి కొలెస్ట్రాల్ పెరిగి గుండె సమస్యలు రావు. మెరుగైన రక్తశుద్ధి జరుగుతుంది. పిత్తాశయంలోని రాళ్లు కరిగిపోతాయి. కాలేయపు పనితీరూ మెరుగుపడుతుంది. అధిక రక్తపోటు తగ్గుతుంది. ❄

రాత్రి షిఫ్టులతో ఆరోగ్య సమస్యలు

ఏళ్ల తరబడి రాత్రి షిఫ్టుల్లో పనిచేయడం ఆడవారి ఆరోగ్యానికి ముప్పేనంటున్నారు పరిశోధకులు. ఎక్కువకాలం రాత్రి పూట పని చెయ్యడం వల్ల టైప్ 2 డయాబెటిస్, అధిక బరువు వంటివి రావొచ్చని హెచ్చరిస్తున్నారు వారు. అలాగే పొగతాగడం వంటి వ్యసనాల బారిన పడే అవకాశమూ హెచ్చేనట. నిరంతరంగా నిశివేళల్లో ఉద్యోగాలు చెయ్యడం వల్ల మన శరీరంలో ఉండే జీవగడియారం పనితీరులో తీవ్రమైన మార్పులొచ్చేస్తాయట. దాంతో నిద్ర, శక్తి, శరీర ఉష్ణోగ్రత, హార్మోన్ల పనితీరు - అన్నిటిలోనూ మార్పులొచ్చి, ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుతాయని తాజా పరిశోధనలు చెబుతున్నాయి.

కడదాక నిలిచేలా...

పెళ్లంటే నూరేళ్లపంట అంటారు పెద్దలు. కానీ నేడు అది మారిపోతుంది. చిన్న చిన్న కారణాలతోనే కొద్దిరోజులకే విడాకుల బాట పడుతున్నారు. అయితే ఇరువురూ సర్దుకుపోతూ, ఒకరినొకరు అర్థం చేసుకుంటూ సాగితే ఆ సంసారం కడదాకా సంతోషంగా సాగిపోతుందని చెబుతున్నారు నిపుణులు. అందుకు వారు చెబుతున్న సలహాలు....

దాంపత్య భాగస్వామ్యం కాదు. ఇద్దరికీ సర్దుకుపోయే తత్వముంటేనే ఆ బంధం నిలుస్తుంది. నీ దారి నీదే, నా దారి నాదే -అనుకుంటే కుటుంబం తెగిన గాలిపటమవుతుంది.

అసంతృప్తి: పెళ్లయిన చాలా రోజుల తర్వాత అందచందాలపై విమర్శలు ప్రారంభిస్తే మనసు మలినమవుతుంది. కళ్లు తెరచుకుని చూస్తూ చేసుకున్న పెళ్లిలో కనబడని లోపాలు ఆ తరువాతి కాలంలో కనబడ్డాయంటే అది హాస్యాస్పదమే. ఇవన్నీ పెళ్లి విఫలమయేందుకు బాటలువేస్తుంటాయి. ఆలుమగల అనుబంధం కలకాలం నిలవాలంటే ఓర్పు, నేర్పు కలగలసిన సర్దుబాటుతనం, తరగని ప్రేమాభిమానం సమతూకమై నిలవాలి. అప్పుడిక సంసార రథం సాఫీగా సాగి, దాంపత్యం అనుబంధాలకు లోగిలవుతుంది. ❄

నమ్మకం: దాంపత్యం బలిష్ఠమైనది కావాలంటే నమ్మకమే గట్టి పునాది. ఈ పునాదిని అనుమానం పట్టి వూపిందా .. కాపురం కుప్పకూలటానికి సిద్ధమయినట్టే. భర్త డబ్బు విషయంలో లెక్క ప్రకారం చెప్పడం లేదనో, ఎవరికైనా ఇస్తున్నాడేమోనని భార్య తనకు తెలియకుండా భార్య ఏవేవో కొంటుందనో లేదా పుట్టింటివారికి అంతో ఇంతో చేరవేస్తుందని భర్తకు భ్రమ. ఈ అర్థంలేని అపనమ్మకాలు, అనుమానాలు దాంపత్యానికి అగాధమవుతాయి.

సంయమనంతో నిర్ణయాలు: కొన్నిసార్లు సంసారంలో అనుకున్నవన్నీ జరగకపోవచ్చు. అలా కోరుకున్నవి జరగనప్పుడు ఒక్కోసారి గొడవలు తలెత్తుతాయి. దంపతులు ఆ సమయంలో సంయమనం కోల్పోకుండా ప్రవర్తిస్తే సంసార రథానికి బ్రేకులు పడకుండా సాగిపోతుంది.

డబ్బు: ప్రతి విషయం డబ్బుతో మొదలై డబ్బులోనే ముగిస్తే ఆ డబ్బే దంపతుల నడుమ అడ్డుగోడై నిలబడుతుంది. అప్పుడిక కలలుగన్న రంగుల స్వప్నాలన్నీ కరిగిపోయినట్లు అనిపిస్తుంది. దానికి కారణం- నువ్వంటే నువ్వని వాదనలు లేదా ఇరువురు ఒకరి తల్లిదండ్రులను మరొకరు విమర్శించుకోవడం. ఒకరి ఆచార వ్యవహారాలు మరొకరికి నచ్చకపోవడం. కట్నం చాలలేదని అబ్బాయి, అత్తింటివారు ఆస్తిపరులు కాదని, భర్తది అనుకున్నంత పెద్ద ఉద్యోగం కాదని అమ్మాయి దెప్పిపొడుస్తుంటే వారి మనసులు దూరమవుతాయి.

ఇతరుల జోక్యం: ఇదొక విచిత్రమైన విషయం. భార్యాభర్తలిరువురూ తమ సమస్యను తాము చర్చించుకుని పరిష్కరించుకోక వారి కుటుంబాలు లేదా బంధువుల జోక్యాన్ని ఆశిస్తే వారు నచ్చచెప్పడానికి ప్రయత్నిస్తారు. కానీ, వారి సర్దుబాటు ఇరువురిలో ఏ ఒకరికి సమ్మతం కానపుడు సమస్య చినికి చినికి గాలివానై

అందులో.. సంసార బంధం కొట్టుకుపోతుంది.

అభిప్రాయ భేదాలు: ఇవి అనుబంధాన్ని కుదిపే వడగళ్లలాంటివి. పెళ్లి అనే ముడి పడినంత మాత్రాన ఇద్దరిది ఏకాభిప్రాయమే అని నిర్ణయించలేం. ఆలోచనా విధానంలో తేడాలుంటాయి. అభిప్రాయాలలో వైవిధ్యం తప్పదు. నాదే ఒప్పు, నీది తప్పు- అని భీష్మించుకుంటే మాత్రం గొడవలు తప్పవు.

అనురాగ లోపం: భర్తకు భార్యపై, భార్యకు భర్తపై అనురాగం పల్లవించాలి. మనసులోని అభిమానాన్ని మాటలతో ప్రకటించి ఒకరి ఇష్టాలను మరొకరు తెలుసుకుని మనగలగాలి. చిన్న చిన్న బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడం మంచిదే. అంతకుమించి ప్రేమపూర్వక సంభాషణలు ఉన్నచోట అనురాగం మొలకలేసి దాంపత్యం కలకాలం నిలుస్తుంది.

అవగాహన: ఒకరిమాట ఇంకొకరు వినేందుకు శ్రద్ధ చూపకపోతే మనసులు అర్థం కావు. అర్థం కాకపోవడానికి కారణం ఏదీ వినపడనట్లు ప్రవర్తించడం. వినిపించుకోకపోవడం నిర్లక్ష్యధోరణిని ప్రస్ఫుటిస్తుంది. ఎప్పుడూ ఉండేవే అని తాత్సారం చేస్తే మాట్లాడేవారి అభిమానం, దెబ్బతినే అవకాశం ఉంటుంది. నిజంగా వినవలసిన, ప్రాముఖ్యత ఉన్న విషయాన్ని వినకపోతే చాలా కోల్పోవలసి వస్తుంది.

అహం: నువ్వా.. నేనా.. అని తారతమ్యాలు లెక్కిస్తే అది

మెరిసిపోండిలా...

తెల్లగా కనిపించాలని వైటనింగ్ లోషన్లు, క్రీమ్‌లు పూసి పూసి విసుగెత్తిపోయారా? అయితే ఇకనుంచి వాటన్నింటినీ పక్కకి నెట్టేయండి. ఎందుకంటే ఇంట్లోనే పాటించే కొన్ని చిట్కాలున్నాయి కాబట్టి. అవేంటంటే...

- ఒక స్పూన్ పంచదారలో నిమ్మరసం కలిపి ముఖంతో పాటు శరీరమంతటా పంచదార కరిగే వరకు రుద్దాలి.
- క్యాబేజి/జీలకర్రలని నీళ్లలో ఉడికించాలి. ఈ నీళ్లతో ముఖాన్ని శుభ్రం చేసుకుంటే మెరిసే చర్మం మీ సొంతం.
- గుడ్డు తెల్లసొన, తేనె కలిపి ముఖానికి ప్యాక్ వేసుకుని 20 నిమిషాలు ఉంచుకోవాలి. ఇది చర్మానికి యవ్వనకాంతినిస్తుంది.
- పొద్దుతిరుగుడుపువ్వు గింజల్ని పచ్చి పాలలో ఒక రాత్రంతా నానపెట్టి రుబ్బాలి. ఇందులో చిటికెడు కుంకుమపువ్వు, పసుపు కలిపి రాసుకోవాలి.
- ఆలు లేదా టొమాటో రసాలను ప్రతిరోజూ రాసుకుంటే చర్మం కాంతివంతంగా ఉంటుంది.
- మీగడలో బ్రెడ్ ముక్కలు కలిపి రాసుకున్నా చర్మం మృదువుగా తయారవుతుంది. ❄

ఇట్లా చేద్దాం

క్యాండిల్ ఎక్కువ సమయం వెలగాలంటే... ఒక గ్లాసులో కొవ్వొత్తిని అంటించి గ్లాసు సగం వరకు నీటిని పోసి ఉంచాలి. ఇలా చేయడం వల్ల క్యాండిల్ ఎక్కువ సేపు వెలుగుతుంది. కరిగిన మైనం నీటిలోనే పడుతుంది కాబట్టి సులభంగా తొలగించవచ్చు.

epaper.navatelangana.com

బలీయమైన ఆకాంక్ష

● వరల్డ్‌కప్ వేటపై రవిశాస్త్రి

న్యూఢిల్లీ : వరల్డ్‌కప్ సాధించటం కోహ్లిసేనకు బలీయమైన కోరిక అని భారత జట్టు చీఫ్ కోచ్ రవిశాస్త్రి వెల్లడించాడు. విరాట్ కోహ్లి కెప్టెన్సీ పగ్గాలు అందుకున్న తర్వాత భారత్ ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్స్‌కు చేరింది, 2019 వరల్డ్‌కప్ సెమీఫైనల్స్‌కు చేరుకుంది. కానీ రెండు సందర్భాల్లోనూ ట్రైటిల్ విజయానికి దూరంగానే ఉండిపోయింది. 2020 టీ20 వరల్డ్‌కప్ కోసం జట్టు సన్నద్ధతపై రవిశాస్త్రి పలు విషయాలు వెల్లడించాడు. ' వరల్డ్‌కప్ విజయం ఆ జట్టు బలీయమైన కోరిక. ఇటీవల జట్టు ప్రణాళికల నుంచి టాస్ నుంచి తొలగించాం. పరిస్థితులు, ప్రాంతం, ప్రత్యర్థితో సంబంధం లేకుండా పోటీపడటం కోహ్లిసేన ధ్యేయం. ఈ జట్టుకు వరల్డ్‌కప్ విజయం అతిపెద్ద లక్ష్యం. ఆ కోరికను త్వరలోనే తీర్చుకుంటాం. న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాలతో వన్డే సిరీస్‌లను సైతం టీ20 వరల్డ్‌కప్ సన్నద్ధతకు ఉపయోగించుకుంటాం' అని రవిశాస్త్రి పేర్కొన్నాడు. ఐదు టీ20, మూడు వన్డేలు, రెండు టెస్టుల కోసం టీమ్ ఇండియా ఇప్పటికే న్యూజిలాండ్‌కు చేరుకుంది. ఆక్లాండ్‌లో శుక్రవారం తొలి టీ20 భారత్, కివీస్ సవాల్ ఆరంభం కానుంది. కోహ్లిసేన ఆక్లాండ్‌లో ఇప్పటికే తొలి ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొంది. వన్డే జట్టులో గాయపడిన శిఖర్ ధావన్ స్థానంలో యువ పృథ్వీ షా ఎంపికైన సంగతి తెలిసిందే.

చెమట పట్టకుండా..

ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో స్టార్స్ జోరు కొనసాగుతోంది. వరుసగా మూడో రోజు మెల్‌బోర్న్‌లు ఎటువంటి సంచలనాలు నమోదు కాలేదు. టైటిల్ ఫేవరెట్లు రోజర్ ఫెదరర్, నొవాక్ జకోవిచ్, సెరెనా విలియమ్స్ అలవోక విజయాలు నమోదు చేశారు. ఫెదరర్, జకోవిచ్ టీ షర్ట్‌కు చెమట పట్టకుండా సులువైన విజయాలు అందుకున్నారు. భారత టెన్నిస్ స్టార్ సానియా మీర్జా ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో మిక్స్‌డ్ డబుల్స్ పోటీ నుంచి నిష్క్రమించింది.

● మూడో రౌండ్లో ఫెదరర్, సెరెనా, జకోవిచ్
● మిక్స్‌డ్ డబుల్స్‌కు సానియా మీర్జా దూరం
● ఆస్ట్రేలియన్ ఓపెన్ 2020

మెల్‌బోర్న్ (ఆస్ట్రేలియా)

రికార్డు గ్రాండ్‌స్లామ్ విజయం దిశగా అమెరికా దిగ్గజం సెరెనా విలియమ్స్ మరో అడుగు ముందుకేసింది. కెరీర్ 24వ గ్రాండ్‌స్లామ్ వేటలో మెల్‌బోర్న్‌లో సెరెనా విలియమ్స్ దూసుకెళ్తోంది. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ రెండో రౌండ్ మ్యాచ్‌లో సెరెనా విలియమ్స్ సులువుగా గెలుపొందింది. వరల్డ్ నం.70, స్లోవేకియా ప్లేయర్ తమర జిదన్సెక్‌పై సెరెనా విలియమ్స్ 6-2, 6-3తో విజయం సాధించింది. వరుస సెట్లలో దూకుడైన ఆటతీరుతో సెరెనా మూడో రౌండ్లో ప్రవేశించింది. పురుషుల సింగిల్స్‌లో స్విస్ యోధుడు రోజర్ ఫెదరర్, సెర్బియా వీరుడు నొవాక్ జకోవిచ్‌లు సైతం ముందంజ వేశారు. 6-1, 6-4, 6-1తో రోజర్ ఫెదరర్ రెండో రౌండ్లో క్రోయేషియా ఆటగాడిపై విజయం సాధించాడు. రెండో సీడ్ నొవాక్ జకోవిచ్ 6-1, 6-4, 6-2తో జపాన్ ఆటగాడు టట్సుమా ఇటోపై వరుస సెట్లలో పైచేయి సాధించాడు.

సులువుగా ముందుకు : పురుషుల సింగిల్స్‌లో రోజర్ ఫెదరర్ వరుసగా రెండో మ్యాచ్‌లో అలవోక విజయం సాధించాడు. క్రోయేషియా ఆటగాడు ఫిలిప్ క్రజినోవిక్‌పై వరుస సెట్లలో విజయం సాధించాడు. రెండో రౌండ్ మ్యాచ్‌లో 14 ఏస్‌లతో మెరిసిన ఫెదరర్, ఏడు బ్రేక్ పాయింట్లు పొందాడు. మ్యాచ్‌లో ఫెదరర్ 89 పాయింట్లు సాధించగా, ఫిలిప్ 56 పాయింట్లు నెగ్గాడు. దిగ్గజంతో పోరులో క్రోయేషియా ప్లేయర్ కేవలం ఆరు గేముల్లో మాత్రమే మెరిశాడు. అలవోకగా 18 గేమ్‌లు గెల్చుకున్న ఫెదరర్ మూడో రౌండ్లోకి ప్రవేశించాడు. ఫెదరర్ 11 సర్వ్‌లు నిలుపుకుని, ప్రత్యర్థిపై తిరుగులేని ఆధిపత్యం చూపించాడు. రెండో సీడ్, డిఫెండింగ్ చాంపియన్ నొవాక్ జకోవిచ్ 6-1, 6-4, 6-2తో రెండో రౌండ్లో సులువైన విజయం నమోదు చేశాడు. టట్సుమా ఇటో (జపాన్) జకోవిచ్‌కు ఎక్కా పోటీ ఇవ్వలేకపోయాడు. 16 ఏస్‌లు సంధించిన జకోవిచ్ ఏకంగా ఐదు బ్రేక్ పాయింట్లు సాధించాడు. మ్యాచ్‌లో ఐదు డబుల్ ఫాల్ట్‌కు పాల్పడినా, ఇటో పోటీ ఇవ్వలేకపోయాడు. 13 సర్వ్‌లు నిలుపుకున్న జకోవిచ్ హార్డ్‌కోర్ట్‌లో తనెంత కఠినమైన ఆటగాడో మళ్లీ నిరూపించాడు. జకోవిచ్ 88 పాయింట్లు సాధించగా, ఇటో 53 పాయింట్లతోనే సరిపెట్టుకున్నాడు. గ్రీస్ యువ సంచలనం స్టెఫానోస్ సిట్సిపాస్ రాకెట్ పట్టకుండానే మూడో రౌండ్లోకి ప్రవేశించాడు. జర్మనీ ఆటగాడు ఫిలిప్ పోటీ నుంచి తప్పుకోవటంతో సిట్సిపాస్ నేరుగా ముందుకెళ్లాడు. మిలోస్ రావోనిక్ 6-3, 6-4, 6-2తో క్రిస్టిన్ గారిన్‌పై గెలుపొందాడు. 32వ సీడ్ గారిన్ నుంచి రావోనిక్‌కు ఎటువంటి పోటీ ఎదురుకాలేదు. మారిన్ సిలిచ్ 6-2, 6-7(6-8), 3-6, 6-1, 7-6 (10-3) రెండో రౌండ్లో అతికష్టంమీద గెలుపొందాడు. బెనోట్ పైరె దాదాపు గెలిచినంత పని చేశాడు. నిర్ణయాత్మక ఐదో సెట్ ట్రైబ్రేకర్‌లో వెనుకంజ వేసిన పైరె ఆస్ట్రేలియన్ ఓపెన్ నుంచి నిష్క్రమించాడు. జపాన్ సింహనాదం కియ్ నిషికోరి సైతం సులువుగా నెగ్గాడు. రెండో రౌండ్ మ్యాచ్‌లో 6-4, 6-3, 6-4తో డాన్ ఎవాన్స్‌పై ఘన విజయం నమోదు చేశాడు. నిషికోరి రెండో రౌండ్లో 61 పాయింట్లు సొంతం చేసుకున్నాడు. 14 సర్వ్‌లు నిలుపుకున్న నిషికోరి టోర్నీలో ముందంజ వేశాడు. అమెరికా ఆటగాడు శామ్ ఖ్రే 7-6(7-2), 4-6, 6-4, 6-4తో బెరాంకిస్‌పై విజయం సాధించాడు. ఆస్ట్రేలియా ఆటగాడు జాన్ మిల్‌మ్యాన్ 6-4, 7-5, 6-3తో హుబర్ట్ హుర్కాజ్‌పై వరుస సెట్లలో పైచేయి సాధించాడు. జాన్ మిల్‌మ్యాన్ మూడో రౌండ్ పోరులో దిగ్గజ ప్లేయర్ రోజర్ ఫెదరర్‌తో తలపడనున్నాడు.

మహిళల సింగిల్స్ ట్రైటిల్ ఫేవరెట్ సెరెనా విలియమ్స్ 6-2, 6-3తో తమరపై గెలుపొందింది. ఎప్పట్లాగే బలమైన సర్వ్‌లతో హడలెత్తించిన సెరెనా విలియమ్స్ నాలుగు బ్రేక్ పాయింట్లు గెల్చుకుంది. 8 సర్వ్‌లు నిలుపుకున్న సెరెనా విలియమ్స్, వరుసగా నాలుగు గేమ్‌లు సైతం గెల్చుకుని తొలి సెట్‌లోనే సత్తా చాటింది. మరో అమెరికా సీనియర్ ప్లేయర్ మడిసన్ కీస్ 7-6(7-3), 6-2తో రష్యా ప్లేయర్ రస్‌పై గెలుపొందింది. అమెరికా యువ సంచలనం, 15 ఏండ్ల మెరుపు కోకో గాఫ్ 4-6, 6-3, 7-5తో మూడో రౌండ్లోకి ప్రవేశించింది. చెక్ రిపబ్లిక్ భామ పెట్రా క్విటోవా 7-5, 7-5తో స్పెయిన్ అమ్మాయి గిబర్ట్‌ను వరుస సెట్లలో ఓడించింది. డిఫెండింగ్ చాంపియన్, మూడో సీడ్ నవోమి ఒసాక (జపాన్) 6-2, 6-4తో చైనా అమ్మాయి జాంగ్‌ను ఓడించి మూడో రౌండ్‌కు చేరుకుంది.

భారత స్టార్ ప్లేయర్ సానియా మీర్జా ఆస్ట్రేలియన్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ పోటీ నుంచి తప్పుకుంది. హోబర్ట్ ఇంటర్నేషనల్ టోర్నీ విజయంతో ఘనంగా రీ ఎంట్రీ ఇచ్చిన సానియా మీర్జా.. కుడి కాలి కండరాల ఒత్తిడితో మిక్స్‌డ్ డబుల్స్ నుంచి తప్పుకుంది. 33 ఏండ్ల సానియా మీర్జా మిక్స్‌డ్ డబుల్స్‌లో రోహన్ బోపన్నతో కలిసి బరిలోకి దిగాల్సి ఉంది. అయినా, మహిళల డబుల్స్‌లో నదియా కొచనోక్ (ఉక్రెయిన్)తో కలిసి బరిలోకి దిగుతోంది.

ఢిల్లీలో ఘనంగా గణతంత్ర ఏర్పాట్లు

నేడు తెలంగాణ శకట ప్రదర్శన

- నాలుగో స్థానంలో రాష్ట్ర శకటానికి చోటు
- రాష్ట్ర ఆదివాసీ నృత్యహేళకు ప్రత్యేక పురస్కారం

నవ తెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో ఘనంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. వేడుకలకు త్రివిధ సైనిక దళాలు, పారామిలటరీ బలగాలు రిహార్సల్స్ చేస్తూ అన్నివిధాలుగా సన్నద్ధమవుతున్నాయి. ఈ వేడుకల్లో తొలిసారి తెలంగాణ, ఏపీ, శకటాలు రాజ్‌పథ్‌పై ప్రదర్శించబోతున్నాయి. 22 శకటాల ప్రదర్శనలో చత్తీస్‌గడ్, తమిళనాడు, రాజస్థాన్ తర్వాత నాలుగో స్థానంలో తెలంగాణ శకటానికి చోటు దక్కింది. శకటంలో కాకతీయ కళా కౌశలం తెలిపే విధంగా వెయ్యి స్థంబాల గుడి, మేడారం జాతర ప్రతిబింబం, బతుకమ్మ సంబరాలు ఉట్టిపడేలా ఉన్నతాధికారులు శకటాన్ని రూపకల్పన చేశారు. ఈ మేరకు బుధవారం శకటాలను రాష్ట్రీయ రంగస్థల్‌లో పరీక్షించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.

తెలంగాణ రాష్ట్ర సంప్రదాయం, పండుగలను చాటేలా రాష్ట్ర శకటాన్ని అధికారులు రూపుదిద్దారు. భారీ బతుకమ్మను ముందు భాగంలో ఏర్పాటు చేసినట్టు ఐఅండ్‌పీఆర్ అధికారులు వెల్లడించారు. శకటం మధ్యభాగంలో సమ్మక్క, సారక్కల గద్దెలను ప్రతిబింబించేలా భారీ రూపం దర్శనమిస్తుందని చెప్పారు. వెనక భాగంలో కాకతీయుల వాస్తు కళను చాటేలా వెయ్యి స్థంబాల గుడి కనిపిస్తూ ఉంటుందని అధికారులు వివరించారు.

ఆదివాసీ నృత్యహేళకు ప్రత్యేక అవార్డు

అన్ని రాష్ట్రాల శకటాల ప్రదర్శనకు ఎంపికలో భాగంగా రాష్ట్రీయ రంగస్థల్ లో నిర్వహించిన సాంస్కృతిక పోటీల్లో తెలంగాణ ప్రత్యేకంగా నిలిచింది. తెలంగాణ ఆదివాసీ నృత్య హేళకు ప్రత్యేక అవార్డు దక్కింది. డాక్టర్ లింగాల శ్రీనివాస్ కొరియోగ్రాఫిలో ఆదిలాబాద్ గోండి, పర్ధాన్, తోటి, ఖమ్మం కొమ్ము కోయ, బంజార కళాకారులు ఈ నృత్యాన్ని ప్రదర్శించినట్టు అధికారులు తెలిపారు. కాలీకోం, ధూటా, డప్పు వంటి దాదాపు పది గిరిజన వాయిద్యాలను ఈ నృత్యంలో కళాకారులు వినియోగించారు.

సరిలేదు నీరాకేది!

పోషకాల నెలవు, ఔషధాల గని

- తాటిబెల్లంతో స్వీట్లు
- ఉత్పత్తి పెరిగితే పరిశ్రమల అభివృద్ధి
- యువత, మహిళలకు ఉపాధి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ఏ పల్లెకు వెళ్లినా.. మర్యాద చేసేది కల్లుతోనే. ఒకప్పుడు పేరు పలకడానికే ఇబ్బందిపడేవాళ్లు. పరిస్థితుల్లో మార్పు వచ్చింది. ఆ బిడియం పోయింది. అందులోని ఔషధ గుణాలు తెలిసొచ్చాయి. కల్లును మించిన సహజసిద్ధ పానీయం నీరా. పోషకాలు అందించడంలోనే కాదు... ఎన్నో రకాల జబ్బులను నయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. సేకరణలో మెళకువలు నేర్చి, శీతల పానీయంగా వృద్ధి చేయగలిగితే... కార్మికులకు భరోసా, యువతకు ఉపాధి కలిగే అవకాశాలు అధికం. అలాంటి నీరా ఉత్పత్తిని పెంచడానికి, పరిశ్రమగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం తగినంత ప్రోత్సాహమివ్వాలని కల్లుగీత కార్మికసంఘాలు కోరుతున్నాయి.

అసలు నీరా అంటే..

కల్లు అయితే.. సాయంత్రం చెట్టుకు లొట్టి కట్టి, ఉదయమే గీస్తారు. నీరా అలా కాదు. చెట్టుకు కట్టే ముంతను శుభ్రం చేస్తారు. ఎండ సోకకముందే చెట్టునుంచి తీస్తారు. ఉదయం ఐదులోపే సేకరించిన నీరాను ఫ్రిజ్‌లో ఉంచితే రంగు, రుచి కోల్పోకుండా రెండు రోజులు నిల్వ ఉంటుంది. కొబ్బరి నీళ్లకంటే శ్రేష్ఠమైన పానీయం. నీరాలో మత్తు ఉండదు. పెద్దలనుంచి పిల్లల వరకు ప్రతి ఒక్కరూ తాగగలిగే డ్రింక్. నీరాను మరగబెట్టి తాటి సిరప్‌ను, దానినుంచి బెల్లాన్ని తయారు చేస్తారు. బెల్లాన్ని అన్ని రకాల స్వీట్ల తయారీలో ఉపయోగించొచ్చు. ఈ సిరప్, బెల్లంలోనూ ఎన్నో ఔషధ గుణాలున్నాయని, ముఖ్యంగా ఆయుర్వేద వైద్యంలో దీని ప్రాముఖ్యత ఉందని పలువురు ఆయుర్వేద వైద్యులు అభిప్రాయపడ్డారు.

నీరాలో పోషకాలు:

ప్రతి 100 మిల్లిలీటర్ల నీరాలో ప్రొటీన్, పిండిపదార్థం, లవణాలు, ఐరన్, మెగ్నీషియం, జింక్, కాల్షియం, సోడియం, పొటాషియం ఉంటాయి. మలబద్ధకం, గ్యాస్ సమస్యలు దూరంచేస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇందులోని మినరల్స్ రక్తకణాలను వృద్ధి చేస్తాయి. కంటిచూపు మెరుగుపడుతుంది. కాలేయ, గుండె సంబంధిత వ్యాధులను దరిచేరనివ్వదని పలువురు చెబుతున్నారు. కిడ్నీలో రాళ్లను రాకుండా నివారిస్తుంది. క్యాన్సర్ కారకాలను దూరం చేస్తుంది. జీర్ణాశయ పనితీరును మెరుగుపరుస్తుంది. దగ్గు, జలుబు, శ్వాస సంబంధిత సమస్యలను తొలగిస్తుంది.

అధ్యయన కమిటీ వేసిన సర్కారు...

వీటిని గుర్తించిన వివిధ రాష్ట్రాలు, నీరాను, దాని ఉత్పత్తుల కోసం ఇండస్ట్రీనే సృష్టించాయి. కేరళలోని కాసరగడ్, పుణేలోని నేషనల్ కెమికల్ ల్యాబొరేటరీ, ఆంధ్రప్రదేశ్‌లోని పందిరిమామిడిలో ఉన్న డా. వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయ పరిశోధనా కేంద్రం.. నీరాను నిల్వ చేసే సాంకేతిక పరిజ్ఞానాన్ని కనుగొన్నాయి. తెలంగాణ ప్రభుత్వం సైతం ఈ ఆలోచన చేసింది. నీరా సేకరణ, అమ్మకాలకోసం జీవోను తెచ్చింది. హైదరాబాద్‌లోని నెక్లెస్‌రోడ్‌లో స్టాల్ పెట్టే యోచనలో ఉంది.

పరిశ్రమకోసం శ్రమ పెరగాలి...

రాష్ట్రంలో 8వేల గ్రామాల్లో 2.17లక్షల మంది కల్లుగీత కార్మికులున్నారు. ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తి మీద ఆధారపడి జీవిస్తున్నాయి. కారణాలేమైనా వృత్తి వదిలి వలసలు వెళ్తున్న వారి సంఖ్య నానాటికి పెరిగిపోతున్నది. ఈ వలసలను ఆపాలంటే, వారికి ఉపాధి కల్పించాలంటే ఒక స్టాల్ సరిపోదు. ఇతర రాష్ట్రాల్లోలాగే పరిశ్రమను నెలకొల్పాలని కల్లుగీత కార్మిక సంఘాల నేతలు తెలిపారు. నీరా నిల్వకాలం పెంచి, ఎనర్జీ డ్రింక్‌గా విక్రయించాలి. అలాగే తాటి బెల్లం సిరప్, బెల్లం తయారీకి ఆధునిక యంత్రాలను ఏర్పాటు చేయాలి. తాటాకులు, ఈతాకుల నుంచి బుట్టలు, విసనకర్రలు, పిల్లల కోసం బొమ్మలు, రకరకాల అలంకరణ వస్తువులను తయారు చేసే కుటీర పరిశ్రమలు ఏర్పడతాయి. ఈ రెండు పరిశ్రమలవల్ల యువత, మహిళలకు పెద్ద ఎత్తున ఉపాధి దొరుకుతుంది. అందుకే అధ్యయన, అమలు వేగం పెంచాలని, ఆయా రంగాల్లో యువతకు రాష్ట్ర, క్షేత్రస్థాయిల్లో శిక్షణ ఇవ్వాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం డిమాండ్ చేస్తోంది.

ప్రభుత్వం భరోసా ఇవ్వాలి..

ప్రభుత్వ నివేదికలతోనే సరిపుచ్చకుండా నీరా ఉత్పత్తికి సహకరించాలి. మన రాష్ట్రంలో చాలా సొసైటీలు ఉన్నాయి. అవి నీరా ఉత్పత్తికో, తాటిబెల్లం తయారీకో ఒక పరిశ్రమ నెలకొల్పాలంటే లక్షల్లో ఖర్చవుతుంది. అంత భరించే శక్తి కల్లుగీత కార్మికులకు లేదు. ప్రభుత్వం రుణాలివ్వాలి. ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి. కార్పొరేట్ సంస్థల కూల్‌డ్రింక్స్ పోటీని తట్టుకోవాలంటే... ప్రభుత్వం నీరా గురించి విస్తృతమైన ప్రచారం చేయాలి.

- ఎం.వి.రమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కల్లుగీత కార్మిక సంఘం

ఉపాధి పెరుగుతుంది

రత్నవరంలో 15 మందిమి నీరా తీస్తున్నం. రోజుకు 200 నుంచి 300 లీటర్లు వస్తుంది. నీరాను ఉడికించి తాటిబెల్లం పాకం తీస్తున్నాం. కోయంబత్తూర్, మద్రాసు, కేరళలో సిరప్ తయారీకి ప్రత్యామ్నాయ పరికరాలున్నాయి. అవన్నీ అందుబాటులోకి వస్తే బాగుంటుంది. నీరా, సంబంధిత ఉత్పత్తుల విక్రయాలు పెరిగితే ఉపాధి పెరుగుతుంది.

- బెల్లంకొండ వెంకటేశ్వర్లు, కేజీకేఎస్, నీరా విభాగం రాష్ట్ర కన్వీనర్

అవగాహన పెరగాలి..

నీరాను సాఫ్ట్ డ్రింక్‌గా ప్రమోట్ చేయాలని ప్రభుత్వం కూడా ప్రయత్నాలు చేస్తున్నది. ఎమర్జాల్డ్ వాళ్లతో కలిసి, తాటిబెల్లంపాకంతో అరిశెలు, పల్లీపట్టీలు, డ్రైఫ్రూట్ లడ్డూ వంటివి తయారు చేసినం. నీరా సాఫ్ట్ డ్రింక్‌గా అభివృద్ధి కావాలన్నా, స్వీట్ల ఇండస్ట్రీ ఏర్పడాలన్నా... ఇంకా ఆదరణ పెరగాలి.

- మద్దెల రమేష్‌బాబుగౌడ్, అధ్యక్షులు, తెలంగాణ నీరా, పల్మిర ప్రొడ్యూసర్స్ డెవలప్‌మెంట్ సొసైటీ.

మార్కెట్‌లోకి కొత్త ఉల్లిపంట..

ఎగుమతులపై నిషేధం ఎత్తివేసే యోచనలో కేంద్రం

న్యూఢిల్లీ: దేశీయ మార్కెట్‌లోకి కొత్త ఉల్లి పంట చేరుకుంటున్నది. మొన్నటి దాకా నెలకొన్న ఉల్లికొరతతో దేశవ్యాప్తంగా భారీగా ధరలు పెరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉల్లికొరత పెరగకుండా, ప్రభుత్వం వీటి ఎగుమతులపై నిషేధం విధించింది. వ్యాపారుల నిల్వలపై పరిమితులు విధించింది. ఇప్పుడు, కొత్త పంట రాకతో ఉల్లిధరలు అదుపులోనే ఉంటాయని భావిస్తున్న ప్రభుత్వం.. ఉల్లిఎగుమతులపై విధించిన నిషేధాన్ని త్వరలోనే ఎత్తివేయనున్నట్టు అధికారికవర్గాలు తెలుపుతున్నాయి. దీనిపై, వాణిజ్య మంత్రిత్వ శాఖ.. వ్యవసాయ, వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వశాఖలతో సంప్రదింపులు ప్రారంభించింది. కాగా, గతనెలలో కిలో ఉల్లిధర రూ.160కి ఎగబాకిన విషయం తెలిసిందే.

ఫిబ్రవరి 8న టీసీఏ ప్రేరణ

పోస్టర్ ఆవిష్కరించిన పాపిరెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ కామర్స్ అసోసియేషన్ (టీసీఏ) ఆధ్వర్యంలో వచ్చేనెల 8న హైదరాబాద్‌లోని బద్రుకా కాలేజీలో ప్రేరణ కార్యక్రమం జరగనుంది. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఉన్నత విద్యామండలి చైర్మెన్ తుమ్మల పాపిరెడ్డి బుధవారం ఆవిష్కరించారు. బిజినెస్ క్విజ్, కామర్స్ క్వెస్ట, జస్ట్ ఏ మినిట్, వ్యాసరచన, వక్తృత్వం వంటి అంశాలపై కామర్స్ విద్యార్థులతో ప్రేరణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ సంవత్సరం మూడు దశల్లో ప్రేరణ కార్యక్రమాలు జరుగుతాయి. తొలిదశలో కాలేజీలు స్థాయిలో, రెండో

దశలో విశ్వవిద్యాలయాల స్థాయిలో కార్యక్రమాలుంటాయి. వాటిలో ప్రథమ స్థానంలో వచ్చిన విద్యార్థులకు చివరి దశలో బద్రుకా కాలేజీలో కార్యక్రమాలు జరుగుతాయి. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్ వి వెంకటరమణ, టీసీఏ అధ్యక్షులు హెచ్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి డి చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : S.Veeraiah.Tel Tel/2014/59462.

epaper.navatelangana.com